ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 324, పేజీలు : 12 వెల : 8.00

ఇక ఆధార్‌కు పాస్ట్‌పోర్ట్ తరహా వెరిఫికేషన్
ప్రధాని మోడీ అయోధ్య పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు
9లో



శనివారం విజయవాడలో సాధారణ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు

## తక్కువ పోలింగ్ ప్రాంతాలపై ఇసి ప్రత్యేక పరిశీలన

**ఓటర్ల జాబితా స్వచ్ఛత, అధిక పోలింగ్ శాతం.. రెండూ ముఖ్యమే**

**సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్‌ల నేతృత్వంలోని బృందం సూచనలు**

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో ఓటర్ల పూర్తిస్థాయి భాగస్వామ్యం ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు మూలమని. ఓటర్ల జాబితా 100 శాతం స్వచ్ఛత ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడం కూడా అంతేముఖ్యమని కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) ప్రతినిధుల బృంద సారధి, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ≫2

# సాగులో మరిన్ని సంస్కరణలు



**వ్యవసాయ రంగంలో రాష్ట్రం శక్తిమంతం కావాలి**

**నాణ్యమైన పంట ఉత్పత్తి దిశగా చర్యలు**

**50 శాతం రాయితీపై కిసాన్ డ్రోన్‌లు : సిఎం జగన్**

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. తదనుగుణమైన చర్యలను కీలకంగా క్రమం తప్పకుండా అమలు చేయాలని సిఎం జగన్ ఆదేశం. అందుకు అనుగుణంగా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికార యంత్రాంగం రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా పటిష్టమైన ప్రణాళికను అమలు చేయాలని సిఎం జగన్‌ఆదేశించారు. ఈ క్రమంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం అధీకృతంగా కార్యచరణ చేపట్టింది.ఇప్పటికే రాష్ట్ర ఆదాయ వనరుల్లో అగ్రగణ్యంగా ఏపీ ఉంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు,ఇ-క్రాపింగ్,బహుళార్థక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి, మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది. 50శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలక సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు..ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బందిలేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యాచరణలో జాప్యం ఉండకూడదన్నారు.
ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది.అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు. గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు ≫2

# చంద్రబాబుతో 'పికె' వ్యూహం!

**టిడిపి అధినేత నివాసంలో విస్తృత చర్చలు జరిపిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్**

**గతంలో వైఎస్సార్సీకి సేవలందించిన పికె**

**రాబిన్‌శర్మ సర్వేలపై విస్తృతంగా చర్చలు**

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. గత ఎన్నికల్లో అధికార వైఎస్సార్సీ ఎన్నికల ప్రచార వ్యూహకర్తగా వ్యవహరించిన ప్రశాంత్ కిశోర్ శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు.ఈ ఎన్నికల్లో ఆయన టిడిపి తరపున పనిచేసే అవకాశాలున్నట్లు కీలక సమాచారం.ఈ భేటీపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. అయితే యువగళం పాదయాత్ర ముగిసిన వెంటనే ఎన్నికల సన్నద్ధతలో భాగంగా లోకేష్ హైదారాబాద్‌లో ప్రశాంత్ కిశోర్‌ను కలిసారు.ప్రశాంత్ కిశోర్ బీహర్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక రాజకీయపార్టీకి అధినేతగా ఉన్నారు.గత ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ మార్గదర్శనంలో సిఎం,వైఎస్సార్సీ అధినేత జగన్ నడిచి విజయాన్ని సాధించారనే ప్రచారం కీలకంగా ఉంది.అయితే ఎన్నికల అనంతరం రమారమీ



రెండేళ్లు సిఎం జగన్‌తో ఉన్న ప్రశాంత్ కిశోర్(పీకే) తరువాత క్రమంలో దూరమయ్యారు.ఓటర్లును ఆకర్షించేందుకు కుల,వర్గ తత్వాలకు సంబంధించి పికె ఇచ్చిన సలహాలను సిఎం జగన్ తీవ్రంగా వ్యతిరేకించారంటారు. పికె ఆలోచన సరళితో ముందుకు నడిస్తే ఏపీలో ముందుకు నడవలేమని సిఎం జగన్ అప్పట్లో సన్నిహితులతో వ్యాఖ్యానించినట్లు సమాచారం. రెండేళ్లుగా ఆయన ప్రశాంత్ కిశోర్‌ను దూరంగా ఉంచారు.ప్రశాంత్ కిశోర్ ఎపిలో జగన్ పాలనపై పలు జాతీయ చానెల్స్‌లో పలు పర్యాయాలు ప్రతికూల విమర్శలు చేసారు. ఈ క్రమంలో ఆయన చంద్రబాబుతో విజయవాడలోని ఆయన ఇంట భేటీ కావడం సంచలన అశంగా పరిణమించింది.ఈ భేటీలో చంద్రబాబు ప్రస్తుత సలహాదారుగా,వ్యూహకర్తగా ఉన్న రాబిన్‌శర్మ కూడా పాల్గొన్నారు. రాబిన్‌శర్మ జట్టు ఇప్పటి వరకు చేసిన సర్వేల నివేదికలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. టిడిపితో జనసేన పొత్తు, సోషల్ మీడియాను బలోపేతం చేయడం తదితరంశాలపై ప్రశాంత్ కవిశోర్‌తో చంద్రబాబు చర్చిస్తున్నారంటున్నారు. ఇటీవల తెలంగాణా ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ మార్గదర్శనంలో కెసిఆర్ కొంత వరకు నడిచి దెబ్బతిన్నారనే విమర్శలున్న నేపథ్యంలో చంద్రబాబు ఆయనతో జతకడతారా?అనే అంశంపై విశ్లేషకులు అనుమానంవ్యక్తం చేస్తున్నారు.

## ఐఆర్ఆర్ కేసు చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు వాయిదా

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇన్నర్‌రింగ్ రోడ్డు వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,ఆయన హయంలో మంత్రిగా పని చేసిన నారాయణలను నిందితులుగా పేర్కొంటూ ఎపి సిఐడి కేసు నమోదు చేసింది.ఈ వ్యవహారాల్లో లబ్ధి చేకూర్చినందుకుగాను స్థిరాస్తితో సహా వివిధ వ్యాపారులు చేసే లింగమనేని రమేష్ ఆయనకు ఇల్లు ఇచ్చారని అభియోగం, ప్రస్తుతం చంద్రబాబు విజయవాడ సమీపంలోని ఉండవల్లి కట్టపై ఉంటున్న నివాసగృహం ఐఆర్‌ఆర్‌లో ప్రయోజనం కలిగించినందుకు రమేష్ చంద్రబాబుకు ఇచ్చారని సిఐడి ఆరోపిస్తుంది.
అదే విధంగా నారాయణ ఈ వ్యవహారంలో తన బినామీలైన బంధువులకు ప్రయోజనం చేకూర్చుకున్నారని సిఐడి ఆరోపణ.ఇందుకు సంబంధించిన సిఐడి జ్యూడిషియల్ అనుమతి తీసుకున్న తరువాత చంద్రబాబు,ఆయన కుమారుడు మాజీ మంత్రి నారా లోకేష్,మరో మాజీ మంత్రి నారాయణ. ఆయన బంధువులపైన సిఐడి కేసు నమోదు చేసింది.ఈ కేసులో ముందస్తు బెయిల్‌ను కోరుతూ ఎపి హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంలో చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదులు హైకోర్టులో వాద ప్రతివాదనలు చేసారు. దీంతో ఇరువర్గాలను లిఖిత ≫2


శనివారం గుంటూరులో నంది నాటకోత్సవాల ప్రారంభసభలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

# సజీవంగా నాటకరంగం

**నంది నాటకోత్సవాల ప్రారంభసభలో మంత్రి చెల్లుబోయిన**

**ఈ రంగానికి సిఎం మరింత ప్రోత్సాహం: విజయ్‌కుమార్ రెడ్డి**

**గుంటూరులో ఘనంగా నంది నాటకోత్సవాలు**

**అమరావతి, డిసెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజహితాన్ని కాంక్షించే నాటకరంగాన్ని సజీవంగా ఉంచేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని సమాచార శాఖ, సినిమాటోగ్రఫీ, బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ తెలిపారు.. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నంది నాటకోత్సవాలు 2022 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర చలనచిత్ర టివి, మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి, ఎపి స్టేట్ ఫిల్మ్ టివి థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ, సమాచార పౌరసంబంధాల శాఖ టి.విజయ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ విప్ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా జెసి జి.,రాజకుమారి, నగర పాలక సంస్థ మేయర్ కావటి శివ నాగమనోహం నాయుడుతో కలిసి పాల్గొన్నారు.
తొలుత స్వాతంత్ర్య సమరయోధుడు, కళాకారుడు దివంగత బలిజేపల్లి లక్ష్మీకాంతం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈసందర్భంగా మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ,కళలు వినోదంతపాటు సమాజంలో సంస్కరణలకు దోహదపడుతున్నాయన్నారు. కళాకారులు ఆర్జితం కంటే ఆశయం, సమాజ హితం కోసం ప్రదర్శనలు చేస్తుంటారని తెలిపారు కళాకారుల జీవన ప్రమాణాలు, వారి ఆశయాలు, తపనపట్ల చిత్తశుద్ధితో వారిని ప్రోత్సహించాలని సిఎం జగన్ నంది నాటకోత్సవాలను ఘనంగా నిర్వ ≫11

## సెంచురీ పరిశ్రమ ప్రగతికి మైలురాయి - సిఎం జగన్

**బద్వేలు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** బద్వేలు నియోజకవర్గంలో ఏర్పాటు అయిన సెంచురి పరిశ్రమ జిల్లా పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గోపవరం మండల పరిధిలోని ఇండస్ట్రియల్ పార్కులో నూతనంగా నిర్మించిన సెంచురి పానెల్ లిమిటెడ్ పరిశ్రమ ఉత్పత్తి యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం లాంజ్ రూములో ముఖ్యమంత్రి, సెంచురిప్లై కంపెనీకి సంబంధించిన వీడియోను తిలకించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో గోపవరం మండలంలో ఏర్పాటైన ఇండ స్ట్రియల్ పార్కులో అన్ని మౌలిక సదుపాయాలతో సహా ఎకరా 15 లక్షల రాయితీ ధరతో ఎపిఐఐసి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి వంద ఎకరాల విస్తీర్ణంలో సెంచురీ పానెల్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటు అయ్యిందన్నారు. 956కోట్లతో రూపుదిద్దుకున్న ఈపరిశ్రమలో మీడియం డెన్సిటి ఫైబర్ బోర్డు ఇప్రైజర్ ల్యామినేట్స్ ఉత్పత్తిని ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగింది. చెక్క పలకలు, అలంకరణకు సంబంధించిన వుడ్ షీట్స్ తయారీలో దేశంలోనే ప్రసిద్ధిగాంచిన సెంచురీ పానెల్ లిమిటెడ్ సంస్థ అని 2266 మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ ప్రాంతంలో ఏర్పాటు అయ్యిందన్నారు. అంతేకాకుండా స్వలాభాలకోసం కాకుండా నియోజకవర్గ పరిసర ప్రాంతాల రైతులకు లబ్ధి చేకూర్చేలా కంపెనీకి అవసరమైన ముడి ≫2

## చిదంబరం నేతృత్వంలో ఎఐసిసి మేనిఫెస్టో కమిటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** కాంగ్రెస్ పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం 16 మందిసభ్యులతోకూడిన మేనిఫెస్టో కమిటీని నియమించింది. సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి రాజ్యసభ సభ్యుడు పి.చిదంబరం ఈ కమిటీకి చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కమిటీలో కీలకంగాపనిచేస్తారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంనుంచే సార్వత్రిక ఎన్నికలకు పార్టీ నగారా మోగించింది. క్షేత్రస్థాయినుంచి కేడర్‌ను అప్రమత్తం చేసింది. దీనికి ≫2


ప్రమాదానికి కారణమైన ఓల్వో బస్సు

## చీకట్లోనే తెల్లారిన అన్నదాతల బతుకులు

**కల్లూరు సమీపాన జాతీయ రహదారిపై ట్రాక్టర్‌ను ఢీ కొన్న బస్సు**

**ఘటనా స్థలంలో నలుగురు రైతుల మృతి**

**చెల్లా చెదురుగా బియ్యం, మృతదేహాలు**

11లో

# వైకుంఠ ఏకాదశి.. ఆలయాలు కిటకిట

**● ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు బారులు ● తిరుమల, భద్రాచలం, యాదాద్రి, అన్నవరం తదితర పుణ్యక్షేత్రాలకు వెల్లువెత్తిన భక్తులు**

**● తెల్లవారుజామునుంచే అధిక సంఖ్యలో రాక ● తిరుమలలో 10 రోజులు కొనసాగనున్న ఉత్తరద్వార దర్శనం**


శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో పోటెత్తిన భక్తులు

**ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్, డిసెంబరు 23:** ముక్కోటి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనానికి తెల్లవారు జామున నాలుగు గంటల నుంచే భక్తులు బారులు తీరారు. అన్ని ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరుమల, సింహాచలం, అన్నవరం, శ్రీశైలం వంటి ముఖ్య పుణ్యక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి రోజున ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని సందర్శిస్తే సమస్త పుణ్యపరంపంరలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. తిరుమలలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ముందుగానే టోకెన్లు జారీ చేశారు తెల్లవారు జామున ఒంటి గంటన్నర నుంచే భక్తులకు వైకుంఠద్వారం ద్వారా దర్శనం కల్పించారు సుమారు నాలుగు వేల మందికి విఐపి బ్రేక్ దర్శనాలు ≫2


శనివారం భద్రాచలంలో ఉత్తరద్వార దర్శనానికి పెద్దసంఖ్యలో వెళుతున్న భక్తులు




వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో శనివారం పుష్పాలంకృతమైన ధ్వజస్తంభం, విద్యుద్దీపాలంకరణలో ఆలయ ప్రాంగణం

# వైకుంఠ ఏకాదశి.. ఆలయాలు కిటకిట

కల్పించారు క్యూలైన్లలో భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించారు. ఈ ఉత్తర ద్వార దర్శనం పది రోజుల పాటు కొనసాగనుందని టిటిడి అధికారులు వెల్లడించారు. శ్రీశైల మహాక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. తెల్లవారు జామున శ్రీ స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను శోభాయమానంగా ముస్తాబుచేసి స్వామి వారికి ఉత్తర ద్వార దర్శనం ముఖంగా కొలువు దీర్చారు. ఉత్సవ మూర్తులను రావణ వాహనంపై కొలువు దీర్చి గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి 5 గంటల తరువాత ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకునే వెసులుబాటు కల్పించారు. అయితే అర్ధరాత్రి నుంచే భక్తులు బారులు తీరి కనిపించారు. శేషపాన్పుపై పవళించిన శ్రీ మహా విష్ణువు, ఆయన పాదాల చెంత మహాలక్ష్మి అమ్మవారు అలంకరణలో స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకునే అవకాశం కల్పించారు తెలంగాణలోని రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామున ఐదు గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వారా దర్శనానికి భక్తులు బారులు తీరారు. హన్మకొండ లోని శ్రీదేవీ భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం, వరంగల్‌లోని శ్రీ బాలాజీ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. యాదాద్రిలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారు జామునుంచే భక్తుల తాకిడి పెరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు అన్ని ప్రాంతాల్లో స్థానికంగా ఉన్న వైష్ణవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఆలయ కమిటీలు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామున మొదలైన ఉత్తర ద్వార దర్శనం సందడి రాత్రి పది గంటల వరకు కొనసాగింది. ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

# సాగులో మరిన్ని సంస్కరణలు

నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు,మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేశారు. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు. రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిది గంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీల భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్ రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్ల అమరిక తదితరాంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మెగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక,ఒప్పందం తదితరఏర్పాట్లు మరుగ్గా ముందుకు సాగాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు,మోటార్ల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రాన చేత రైతులకు అదనంగా ఒక్క రూపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు. ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కాములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడ దన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాల యాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నా రు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరాచేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల,డివిజన్,జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# ఎఐసిసి మేనిఫెస్టో కమిటీ

తోడు వరుసవెంబడి కాంగ్రెస్ కమిటీలనునియమిస్తూ వస్తోంది. ప్రస్తుత మేనిఫెస్టో కమిటీకి ఛైర్మన్‌గా చిదంబరం, ఛత్తీస్‌గఢ్ మాజీ డిప్యూటీ సిఎం టిఎస్ సింగ్‌దేవ్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా కమిటీలో సభ్యులుగా ఉన్నారు. సీనియర్‌నాయకులు కేంద్రమాజీ మంత్రులు ఆనంద్‌శర్మ, జైరామ్ రమేష్‌తోపాటు సీనియర్ నాయకుడు డా.శశిథరూర్, గైకాంగం, గౌరవ్‌గగోయ్, ప్రవీణ్ చక్రవర్తి, ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి, కె.రాజు, ఓంకార్‌సింగ్ మర్కామ్, రంజీత్ రంజన్, జిగ్నేష్‌మెవానీ, గురుదీప్ సప్పల్‌లను సభ్యులుగా నియమిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రకటన విడుదలచేసారు. కాగా ప్యానెల్‌లో ఏకైక ముఖ్యమంత్రిగా సిద్దరామయ్య మాత్రమే ఉన్నారు. అంతకుముందు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఆనంద్‌వర్మ, చిదంబరం, జైరామ్‌రమేష్‌లు ఉన్నారు. ప్రజలనుంచి అభిప్రాయ సేకరణ జరిపి మేనిఫెస్టోను రూపొందించాలని పార్టీపరంగా నిర్ణయించారు. వీరిలో కొందరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మరికొందరు రాజ్యసభ, లోక్‌సభ సభ్యులుగా కూడా ఉన్నారు.

# తీర్పు వాయిదా

పూర్వక వాదనలు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. వీటిని పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి. చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేశారు. ఇదే సందర్భంలో ఏసిబి కోర్టుతో పాటు హైకోర్టులోను నారాలోకేష్ అరెస్ట్ అనుమతి కోరుతూ సిఐడి పిటిషను దాఖలు చేసింది. సిఐడి దాఖలు చేసిన లిఖిత పూర్వక వాదనల్లో టిడిప నేత లోకేష్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.వాటి వారు లిఖిత పూర్వకంగా చంద్రబాబు తరపు న్యాయ వాదులు హైకోర్టులో దాఖలు చేశారు.



సెంచరి ప్లై పరిశ్రమను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి

## ప్రగతికి మైలురాయి

సరుకును రైతులనుంచి నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు. భవిష్యత్ అవసరాల కొరతను తీర్చేందుకు గాను ఈ కంపెనీ ద్వారా 8 సంవత్స రాలలో 80 ఎకరాల భూమిలో చెట్లను పెంచేం దుకు స్థానిక రైతులను ప్రోత్సహిస్తున్నారన్నారు. పరిశ్రమకు నీటి అవసరాలకు గానుప్రభుత్వం బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచి 07 టీఎంసీ నీటినికూడా కేటాయించడ మైందన్నారు . రిజర్వా యర్ నుంచి ప్లాంటు సైట్ కొరకు రూ.45కోట్లతో వాటర్ పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. నిరం తరం విద్యుత్ సరఫరా కోసం ఏపీఐఐసీ ద్వారా 19.11 కోట్లు వెచ్చించి 132 కేవి. విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రారం భోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, అడా ఛైర్మన్ సింగసాని గురు మోహన్, ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి, సెంచరి ప్లైవుడ్ ఛైర్మన్ సజ్జన్ బజంకా , మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్, ఎగ్జిక్యూటి డైరెక్టర్ కేశన్ బజంకా తదితరులు ఉన్నారు.

# ఇసి ప్రత్యేక పరిశీలన

ధర్మేంద్ర శర్మ అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) - 2024 సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై నోవాటెల్‌లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్ స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్‌తో పాటు ఏపి చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ వెంకటేశ్వరరావు స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ తదితరులుహాజర య్యారు. సమావేశంలో ఇసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా, అదే విధంగా ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించి ప్రోత్సహించడం ప్రధానమని పేర్కొన్నారు. నియోజకదర్గాలు బూత్ స్థాయిలో గతంలో నమోదైన పోలింగ్ శాతాలను పరిశీలించి. తక్కువగా ఉన్నచోట అందుకు కారణాలను అధ్యయనం చేసి పోలింగ్‌శాతం పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భారతఎన్నికల సంఘం మార్గదర్శకాలనకు అనుగుణంగా సిస్టమాటిక్ ఓటర్స్ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా, విజయవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా పూర్తి చేసేందుకు సమగ్ర, పటిష్ట ఎన్నికల నిర్వహణ ప్రణాళిక (ఈఎంపీ) అవసరమని. స్వచ్ఛమైన ఓటర్ల జాబితాతో పాటు సమర్థ సుశిక్షితులైన మానవవనరులు, మెటీరియల్ తదితరాలపై దృష్టిసారించాలన్నారు. ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వేదికలు ఓటర్ల జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయని. ఈఎస్ఎంఎస్,సువిధ, ఈఎన్‌కోర్, సీ విజిల్, ఈటీపిబీఎంఎస్, వోటర్ టర్నవుట్, కౌంటింగ్ ఓట్స్ యాప్‌లపై అధికారులు, సిబ్బందికి తప్పని సరిగా అవగాహన ఉండాలన్నారు. జిల్లాస్థాయిలోనూ సమర్ధవంత మానవ వనరులతో ఐటీ టీమ్స్ ఏర్పాటుచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించేం దుకు ఐటీ వేదికలు దోహదం చేస్తాయన్నారు. ఎన్ని కల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రివెంటీవ్ చర్యలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ఓటు హక్కుపై స్ఫూర్తిదా యకమైన ప్రముఖులతో అవగాహన కార్యక్రమాలు, విశ్వసనీయత పెంపొందిసూనత క్షేత్రస్థాయి తని ఖీల ఆధారంగా ఓటుకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం మద్యం డబ్బు తదితరాల అక్రమ రవాణాలను అడ్డుకునేందుకు సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాల మధ్య సమన్వయం ఎన్నికల సమయంలో నమోదైన కేసుల విచారణ,రాజకీయ తటస్థత కలిగిన ఎన్‌జీవోలు, పౌర సంస్థల భాగస్వామ్యం, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ తదితర శాఖల మధ్య సమన్వయం తదితరాలపై ఇసిఐ అధికారులు పలు సూచనలు చేశారు. ఎన్ఫోర్స్‌మెంట్ పై ఇసిఐ అధికారులు పలు సూచనలు చేశారు. ఎన్ఫోర్స్మెంట్ పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో కళాశాలలు, పారిశ్రామిక కమ్యూనిటీల్లో అవగాహన కల్పించడం ద్వారా పోలింగ్ శాతాన్ని పెంచొచ్చన్నారు. ఓటరు టర్నౌవుట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌ల అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. జనజాగృతికి వీలుకల్పించే ప్రచార సామగ్రిని పిక్టోర్ ఫార్మాట్‌లో కూడా అందించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తాయని ఇసిఐ అధికారులు సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లాల కలెక్టర్లు ఎస్ఎస్ఆర్-2024 సాధారణ ఎన్నికల సన్నద్ధతకార్యకలాపాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా. ఎస్పీలు శాంతిభద్రతల అంశాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలు, ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ ప్రక్రియ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వారి ఫిర్యాదుల పరిష్కారం, ఇంటింటి సర్వే, అనామలీస్, ఫొటో, డెమోగ్రాఫిక్ సిమిలారిటీల పరిష్కారం, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, డిస్పాచ్, రిసీట్, ట్రైనింగ్ సెంటర్లు, ఎన్నికల సిబ్బంది శిక్షణ తదితరాలను కలెక్టర్లు వివరించారు. అదే విధంగా జిల్లా ఎస్పీలు.శాంతిభద్రతల పరిరక్షణ గత ఎన్నికల నిర్వహణ సమయంలో ఉల్లంఘనలకు సంబంధించిన నమోదైన కేసుల విచారణ, అక్రమ మద్యం డబ్బు తరలింపులను అడ్డుకునేందుకు తీసుకుంటున్న చర్యలు, చెక్‌పోస్టుల మ్యాపింగ్, సమస్యాత్మక, తదితరాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎస్ఎస్ఆర్-2023 కింద ఈ ఏడాది జనవరి 5న తుది జాబితా ప్రచు రించిన తర్వాత నుంచి దాదాపు 90 లక్షల దరఖాస్తులు వచ్చాయని. వీటిలో 89 లక్షల దరఖాస్తుల పరిష్కారం పూర్తయిందన్నారు. మిగిలిన దరఖా స్తుల పరిష్కారం ఈ నెల 26లోగా పూర్తికాను న్నట్లు తెలిపారు. ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు జరుగుతున్నాయని. వారి సూచనలను పరిగణన లోకి తీసుకుంటూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా అధికార యంత్రాంగం ఎస్ఎస్ఆర్-2024 ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి ప్రతి దశలోనూ సమస్యను సరైన విధంగా గుర్తించడం. విశ్లేషించడం, పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సమీక్షా సమావేశంలో ఇసిఐ ప్రతినిధుల బృందం మార్గదర్శకాలు భవిష్యత్తు కార్యాచరణలో పురోగతికి దోహదం చేస్తాయని సీఈవో ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. సమావేశంలో 26 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో పాటు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా పి సంపత్‌కుమార్, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి ఉ.8.01,త్రయోదశి తె.5.55,
కృత్తిక రా.9.19, వ.ఉ.9.19-10.55,
దు.సా.4.11-4.55
శుభసమయం ఉ.6.00-6.50, మూల కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** లోహపు వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**వృషభం :** వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తారు. అప్పు చేసి కొన్ని ముఖ్యమైన పెట్టుబడులు పెడతారు.

**మిథునం :** ఇ-మెయిల్స్ వంటివి సకాలంలో చూసుకోవడం వలనలాభపడతారు. ధనలాభం.

**కర్కాటకం :** చేతిపని వారికి, కళా సాంస్కృతిక రంగాల వారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి.

**సింహం :** ఇష్టం లేకపోయినా కొన్ని పనులను చేయవలసి వస్తుంది. ఋణ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** విలువైన సమాచారాన్ని సకాలంలో తెలుసుకుని లాభపడతారు. వాహన యోగం.

**తుల :** దూరప్రాంతాల నుండి రావలసిన ధనం చేతికందివస్తుంది. క్రీడాకారులకు అనుకూలం.

**వృశ్చికం :** అత్యంత ఆశ్చర్యకరంగా ఎక్కువగా శ్రమించకుండానే మంచి ఫలితాలను సాధిస్తారు.

**ధనుస్సు :** భూ,వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం.

**మకరం :** కార్యాలయంలో ఉన్నతాధికారుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు.

**కుంభం :** మిమ్మల్ని అభిమానించే వారికి నేడు సహాయ పడతారు. స్వల్ప ధనలాభ సూచన.

**మీనం :** ఆర్థికంగా చెప్పుకోదగిన ఇబ్బందులేవీ ఏర్పడవు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:23/12/23

| DAY - SINGAM SERIES Dr No:218 | DAY - KUIL SERIES Dr No:218 |
|---|---|
| 1st Prize Rs.100000/- 257330 | 1st Prize Rs.100000/- 839286 |
| 2nd Prize Rs.7000/- 30580 | 2nd Prize Rs.7000/- 20532 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02109 14724 20409 29733 38827 | 28304 31732 33604 40475 42373 |
| 40417 50892 73148 73633 86532 | 46933 52953 55645 56998 63089 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1798 3638 4222 4390 5487 5634 6333 | 2490 2662 3139 3309 4025 4583 6870 |
| 7269 7511 9452 | 8819 9316 9389 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1530 1559 4232 4920 6274 6451 6719 | 1122 1566 2189 4133 6376 6390 7060 |
| 7238 7891 9179 | 7182 8626 8826 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1007 2159 4061 5935 7313 9475 | 0087 1951 3208 4546 5842 7513 8509 |
| 0119 1012 2360 4410 6100 7579 9499 | 0186 2008 3262 4570 5883 7514 8764 |
| 0219 1028 2439 4411 6202 7651 9537 | 0240 2166 3392 4594 6014 7536 8780 |
| 0228 1253 2453 4523 6215 7742 9555 | 0263 2206 3507 4867 6172 7610 9303 |
| 0314 1285 2465 4660 6385 7817 9584 | 0354 2242 3544 4882 6428 7744 9342 |
| 0333 1339 2550 4775 6555 7858 9675 | 0417 2411 3555 4931 6517 7805 9420 |
| 0370 1372 2844 4777 6564 7972 9692 | 0446 2432 3780 4979 6577 7910 9462 |
| 0402 1396 3039 5042 6576 8030 9758 | 0510 2454 3860 5188 6683 7916 9599 |
| 0540 1423 3167 5113 6683 8036 9914 | 0522 2456 4051 5222 6868 7963 9835 |
| 0669 1465 3417 5313 6738 8180 9948 | 0797 2476 4178 5270 6937 8013 9929 |
| 0739 1499 3568 5600 6792 8218 | 0948 2493 4280 5419 7054 8025 |
| 0780 1880 3702 5747 6936 8398 | 1059 2778 4304 5649 7215 8092 |
| 0784 1891 3833 5754 6987 8471 | 1378 2805 4363 5680 7219 8097 |
| 0926 1971 3938 5872 7290 8885 | 1909 2822 4464 5692 7310 8423 |
| 0935 2065 4031 5892 7302 9379 | 1943 3134 4526 5729 7351 8494 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:23/12/23

| DAY - ROSA SERIES Dr No:218 | DAY - DEAR SERIES Dr No:218 |
|---|---|
| 1st Prize Rs.100000/- 441820 | 1st Prize Rs.100000/- 174481 |
| 2nd Prize Rs.7000/- 06253 | 2nd Prize Rs.7000/- 17520 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11965 15801 35865 43125 57155 | 08097 11781 11873 22272 34696 |
| 63179 70630 71228 76324 86263 | 60164 62364 70102 75656 83585 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0071 0801 0849 1836 4881 5139 5376 | 0704 2128 2314 5797 6051 7532 8204 |
| 7121 8034 8146 | 8244 8307 9198 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0555 0637 0745 1453 2190 3189 4041 | 0063 0330 0555 0599 1684 3114 7131 |
| 5034 5143 8570 | 7165 7768 8898 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0062 1644 3126 4487 5831 7503 9526 | 0285 2099 3660 4694 6307 7506 9262 |
| 0130 1649 3290 4489 5975 7639 9586 | 0366 2232 3908 5083 6540 7696 9341 |
| 0379 1668 3486 4596 6005 7740 9588 | 0503 2308 4015 5105 6646 7892 9425 |
| 0387 1678 3704 4684 6054 7795 9625 | 0525 2365 4058 5288 6664 7900 9703 |
| 0656 1851 3830 4793 6292 7983 9736 | 0657 2435 4092 5381 6704 7915 9751 |
| 0752 1890 3854 4862 6439 8157 9759 | 0701 2500 4098 5576 6948 8088 9770 |
| 0763 1902 3918 4901 6913 8217 9804 | 0746 2506 4154 5579 6968 8198 9789 |
| 0780 2120 4025 4910 7109 8331 9811 | 0756 2530 4160 5624 6990 8234 9870 |
| 0896 2272 4063 5003 7165 8828 9861 | 1409 2531 4198 5655 7019 8259 9921 |
| 1013 2365 4084 5232 7187 8846 9874 | 1425 2718 4230 5691 7056 8613 9947 |
| 1084 2418 4286 5274 7194 8999 | 1512 2950 4332 6064 7149 8740 |
| 1134 2727 4290 5377 7234 9060 | 1720 3084 4386 6076 7345 8912 |
| 1291 2813 4304 5495 7425 9178 | 1912 3147 4413 6079 7386 9106 |
| 1444 2973 4369 5540 7468 9315 | 1932 3408 4535 6158 7462 9163 |
| 1463 3019 4404 5552 7471 9322 | 1938 3572 4673 6298 7503 9209 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:23/12/23

| DAY - THANGAM SERIES Dr No:218 | DAY - VAIRAM SERIES Dr No:77 |
|---|---|
| 1st Prize Rs.100000/- 354119 | 1st Prize Rs.50000/- 126770 |
| 2nd Prize Rs.7000/- 68172 | 2nd Prize Rs.7000/- 46440 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02616 38569 43151 45347 47556 | 14328 14425 31863 36289 36637 |
| 61449 64569 86617 89695 97058 | 37866 70315 71075 90197 92562 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0156 0234 1115 3126 6039 6893 6907 | 0543 2887 3158 3217 3266 3540 4999 |
| 7064 8908 9442 | 5418 6539 6546 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1190 2095 3370 4338 4339 4357 7839 | 1192 1605 2529 2613 3746 4727 5494 |
| 8602 9678 9994 | 5593 6099 7413 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1197 2984 3777 5096 7078 8563 | 0130 1395 3156 4568 6346 7404 9171 |
| 0149 1228 3123 3813 5200 7082 8697 | 0166 1500 3165 4604 6385 7408 9328 |
| 0319 1271 3222 3864 5249 7189 8859 | 0173 1697 3534 4767 6460 7462 9343 |
| 0355 1672 3232 4052 5286 7283 8879 | 0381 1838 3583 4942 6500 7506 9489 |
| 0430 1680 3323 4493 5458 7370 9145 | 0496 1947 3609 4964 6666 7578 9542 |
| 0434 1703 3347 4556 5545 7544 9201 | 0567 2115 3670 5126 6699 7634 9670 |
| 0494 1882 3381 4560 5634 7601 9218 | 0764 2333 3714 5206 6701 7766 9705 |
| 0574 1959 3408 4664 5858 7629 9288 | 0987 2516 3716 5587 6828 7954 9849 |
| 0606 2000 3478 4684 6062 7677 9431 | 0993 2557 3731 5633 7159 8013 9903 |
| 0783 2262 3496 4693 6158 7731 9962 | 1060 2626 3772 5657 7161 8647 9916 |
| 0883 2337 3525 4694 6328 7974 | 1068 2700 3823 5725 7162 8674 |
| 0903 2454 3567 4842 6664 8095 | 1138 2851 3867 5768 7222 8743 |
| 0912 2600 3634 4923 6819 8196 | 1213 2909 4040 5885 7239 8894 |
| 1005 2684 3724 5071 6906 8252 | 1244 3076 4101 6260 7370 9048 |
| 1009 2720 3756 5084 6996 8506 | 1314 3141 4230 6340 7403 9126 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:23/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:218 | DAY - MANI SERIES Dr No:77 |
|---|---|
| 1st Prize Rs.50000/- 287306 | 1st Prize Rs.50000/- 583836 |
| 2nd Prize Rs.7000/- 55024 | 2nd Prize Rs.7000/- 47147 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01636 02160 12078 17642 27619 | 04274 19255 21622 34775 63863 |
| 39150 48399 70179 75054 91918 | 64661 71314 75720 79633 85002 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0675 0737 0778 1176 2032 6180 7162 | 0299 1432 1771 2262 2272 2717 3906 |
| 7867 8517 9524 | 5496 7935 8783 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2460 3022 3046 4534 6846 7002 8114 | 0404 0895 1228 5035 5740 5990 7519 |
| 8379 8655 9393 | 9133 9169 9456 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0137 1950 3102 4248 5511 6947 8602 | 0182 1560 3454 5161 6040 7164 8885 |
| 0189 2035 3159 4324 5535 7073 8862 | 0220 1965 3813 5207 6112 7171 9332 |
| 0566 2076 3223 4373 5731 7149 8890 | 0326 2001 3856 5350 6244 7457 9391 |
| 0607 2183 3465 4401 5775 7182 9035 | 0388 2075 3948 5443 6408 7571 9448 |
| 0616 2199 3502 4460 5794 7366 9096 | 0413 2112 3962 5492 6610 7824 9547 |
| 0643 2263 3535 4494 5944 7422 9177 | 0570 2173 4065 5508 6723 7923 9653 |
| 0765 2309 3751 4508 6017 7595 9184 | 0705 2346 4140 5511 6745 7924 9714 |
| 0868 2433 3768 4510 6036 7711 9322 | 0758 2420 4172 5517 6791 8337 9797 |
| 0933 2470 3790 4609 6231 7784 9523 | 0837 2508 4361 5606 6842 8381 9899 |
| 1050 2489 3828 4650 6272 7934 9723 | 1046 2547 4419 5631 6936 8409 9949 |
| 1088 2500 3864 4740 6539 8230 | 1184 2724 4527 5704 6942 8491 |
| 1259 2608 3934 4885 6626 8268 | 1262 2804 4763 5775 6976 8610 |
| 1274 2724 4032 5275 6779 8347 | 1323 2996 4772 5855 7011 8707 |
| 1772 2787 4053 5346 6796 8431 | 1405 3209 4808 5999 7065 8733 |
| 1857 2946 4196 5436 6848 8581 | 1519 3304 5119 6034 7138 8743 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:23/12/23

| DAY - KUMARAN SERIES Dr No:218 | DAY - VISHNU SERIES Dr No:218 |
|---|---|
| 1st Prize Rs.50000/- 723753 | 1st Prize Rs.50000/- 642488 |
| 2nd Prize Rs.7000/- 83618 | 2nd Prize Rs.7000/- 72921 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02955 08249 21250 29532 45050 | 09223 16023 16661 17423 42490 |
| 51716 63852 63896 87283 94396 | 43113 49049 51550 73321 86410 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0011 0180 1093 1660 3434 3786 6779 | 0755 2127 2175 2526 3312 3387 6261 |
| 7123 7985 8921 | 6384 7461 7614 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0738 0904 2361 2935 2960 6801 6867 | 0637 1102 1882 3935 4633 5581 5974 |
| 7445 8369 8441 | 6781 7186 9161 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1244 2736 4560 6051 7904 9097 | 0012 1067 2845 4880 6414 7855 9508 |
| 0111 1493 2917 4633 6057 7928 9242 | 0020 1074 2974 5008 6428 7982 9722 |
| 0138 1558 2925 4868 6283 7958 9311 | 0025 1131 3028 5015 6674 8048 9729 |
| 0143 1787 2941 4895 6570 8063 9384 | 0060 1411 3063 5448 6704 8095 9763 |
| 0193 1832 3003 4906 6620 8259 9435 | 0092 1789 3078 5565 6850 8100 9823 |
| 0265 1896 3104 4929 6733 8320 9890 | 0219 1926 3294 5566 7009 8137 9866 |
| 0480 1934 3196 5040 6746 8436 9901 | 0263 2049 3316 5588 7060 8355 9904 |
| 0565 1958 3630 5238 6755 8549 9907 | 0284 2169 3828 5771 7199 8461 9908 |
| 0593 1999 3841 5326 6937 8589 9968 | 0290 2256 3905 5819 7238 8464 9913 |
| 0652 2030 3980 5555 6972 8740 9971 | 0355 2368 3950 5866 7282 8565 9951 |
| 0795 2058 4047 5628 7000 8747 | 0467 2459 4103 5875 7497 8657 |
| 1057 2071 4110 5660 7018 8815 | 0471 2484 4225 5945 7544 9001 |
| 1071 2345 4142 5678 7151 8892 | 0619 2504 4400 5947 7546 9144 |
| 1100 2556 4284 5708 7254 9004 | 0724 2587 4515 6132 7601 9428 |
| 1168 2566 4321 6005 7842 9056 | 0763 2718 4649 6189 7636 9454 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:23/12/23

| SWARNALAXMI SERIES Dr No:218 | DAY - LION SERIES Dr No:77 |
|---|---|
| 1st Prize Rs.50000/- 449439 | 1st Prize Rs.50000/- 315314 |
| 2nd Prize Rs.7000/- 51961 | 2nd Prize Rs.7000/- 94953 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16381 27222 38428 49902 51410 | 15776 26861 37783 48909 59458 |
| 62741 73217 73938 84979 95339 | 61388 72307 83137 83822 94488 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0713 1278 1471 2082 3383 5681 7272 | 1251 1626 2470 4089 4758 5941 6471 |
| 8770 9761 9991 | 6564 7259 8147 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0282 0506 2282 2817 4610 4992 6900 | 0161 0840 5181 5226 6631 7130 7574 |
| 7716 7944 8440 | 8481 8936 9316 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1224 2628 4262 5523 7118 9023 | 0004 1309 3406 5619 6874 7685 9037 |
| 0105 1346 2678 4396 5561 7405 9034 | 0048 1342 3634 5717 6976 7904 9160 |
| 0185 1377 2682 4412 5649 7418 9164 | 0283 1384 3737 5745 6988 7908 9416 |
| 0227 1450 2766 4502 5705 7551 9570 | 0324 1630 3811 5842 7132 7909 9555 |
| 0252 1614 2974 4525 5912 7588 9665 | 0460 1725 3974 5972 7305 8086 9583 |
| 0353 1666 3119 4554 5942 7610 9681 | 0516 1893 4005 6021 7365 8101 9630 |
| 0530 1672 3276 4692 6114 7975 9698 | 0721 2006 4009 6255 7385 8115 9741 |
| 0538 1693 3616 4766 6406 7984 9752 | 0792 2229 4103 6295 7394 8126 9783 |
| 0567 1887 3780 4880 6572 7997 9802 | 0915 2431 4438 6338 7404 8242 9839 |
| 0647 1930 3787 4986 6636 8068 9857 | 0928 2437 4439 6420 7421 8393 9878 |
| 0711 1940 3799 5155 6692 8075 | 0969 2642 4796 6455 7430 8541 |
| 0820 2044 3809 5207 6697 8131 | 1035 2740 5407 6514 7586 8675 |
| 0840 2398 3930 5245 6718 8463 | 1105 2886 5514 6800 7593 8824 |
| 0973 2531 4124 5332 6733 8849 | 1152 3005 5560 6812 7627 8884 |
| 1012 2556 4241 5374 6877 8936 | 1274 3319 5609 6841 7639 9024 |



# వైభవంగా వైకుంఠద్వార దర్శనం

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంకటేశ్వ రస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల్లో శనివారం వేకువజామున 2గంటలకు తిరుమల ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచుకున్నాయి. విశేష పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ ప్రముఖులకు ఆలయంలోనికి ప్రవేశం కల్పించారు. వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి ప్రవేశించిన ప్రముఖులందరూ హారతి లేని లఘు దర్శనంలో వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. సాక్షాత్తు వైకుంఠంలో శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా కొలువై భక్తులను కటాక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధనుర్మాసంలో ఎంతో మోక్షంకలిగించే వైకుంఠద్వారంలో దేవదేవుడిని దర్శించుకుని ప్రముఖులంతా భక్తిపారవశ్యంతో ఆనందం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికారులు చక్కగా దర్శనం ,వసతి సౌకర్యాలు కల్పించారని ప్రముఖులు అభినందించారు.

## బ్రహ్మ ముహూర్తంలోనే దర్శనం చేసుకొన్న పలువురు ప్రముఖులు

వైఖానస ఆగమోక్తంగా శనివారం తెల్లవారుజామున 1.45గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరవడంతో బ్రహ్మముహూర్తంలో 2గంటల నుండి ఏకధాటిగా 3.30గంటల పాటు రాజ్యాంగపరిధి లోని ప్రముఖులు ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఎన్వి రమణ దంపతులు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టీస్ సూర్యకాంత్, జస్టీస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, హిమాకోహ్లి, జస్టీస్ ఎస్ఎల్ భట్టి, కర్నాటక రాష్ట్ర గవర్నర్ తావర్‌చంద్‌గెహ్లాట్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టీస్ కిరణ్మయి, జస్టీస్ టి.రాజశేఖర్, జస్టీస్ సుజాత, రాష్ట్రమం త్రులు ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, జలవన రుల శాఖమంత్రి అంబటిరాంబాబు, సామాచార పౌరసంబంధాల మంత్రి చెల్లుబోయిన వేణుగో పాలకృష్ణ, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, పశుసంవర్ధశాఖ మంత్రి సీదిరి అప్పల రాజు, పర్యాటకసాంస్కృతికశాఖ మంత్రి ఆర్‌కె రోజా, అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, పెద్దిరెడ్డిరామ చంద్రారెడ్డి, ఆదిమూల పుసురేష్, మేరుగనాగా ర్జున, కారుమూరి నాగేశ్వరరావు, గుమ్మనూరు జయరామ్, పినేపి విశ్వరూప్, సినీ నిర్మాత బండ్ల గణేష్,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ముఖ్య మంత్రి ఓఎస్‌డి ధనుంజయ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సిఎం రమేశ్, మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, సినీ నటుడు వసంత్‌రవి, ఎంపి రామ్మోహన్ నాయుడు, రఘురామకృష్ణమరాజు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి చిన్నరాజప్ప, కేశినేని నాని, కనకమేడల రవీంద్ర కుమార్, తెలంగాణా మాజీమంత్రి గంగులప్రభాకర్, బిజెపి అధికార ప్రతినిధి విష్ణువర్ధన్‌రెడ్డి, తెలంగాణా బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, సినీనటుడు రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు నిమ్మలరామానాయుడు, బాలవీ రాం జనేయ స్వామి, ఏలూరి సాంబశివరావు, తెలంగాణా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎస్ అమ్మిరెడ్డి తదితర అధికారులు,ప్రముఖులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరికీ కలిపి 4,008 విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీ చేశారు. 150 టిక్కెట్లు కొనుగోలుచేయలేదు. వీరందరికీ స్వయంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ వర్గాలు చక్కటి సంతృప్తికర దర్శనం చేయించారు. ఉదయం 5.14గంటల వరకు నిరంతరాయంగా ప్రముఖుల విఐపి బ్రేక్ దర్శనాలు కొనసాగాయి.

అంతకుముందు శుక్రవారం సాయం త్రం వరకు తిరుమలకు చేరుకున్న రాజ్యాం గపరిధిలోని సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయ మూర్తులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఎఎస్ ,ఐపిఎస్ కేడర్ ప్రముఖులకు తిరుమలలో పద్మావతి విచారణ కార్యాలయంపరిధిలోని వెంకటకళానిలయం, రామరాజనిలయం,సీతానిలయం, సన్నిదానం, గోవిందసాయి విశ్రాంతి గృహాల్లో కౌంటర్లు నిర్వహించి వసతి సౌకర్యంతోబాటు దర్శన టిక్కెట్లు జారీచేశారు.

# తిరుమల సమాచారం

## వైకుంఠ ఏకాదశిన స్వర్ణరథంపై 'శేషాద్రివాసుడు'



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలకొండల్లో కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న సప్తగిరులపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ ఏకాదశి పర్వదినాన శనివారం ఉదయం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరోహించి భక్తులను కటాక్షించాడు. శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఉత్సవమూర్తులను విశేషాభరణాలంకృతుడ్ని చేసిన అర్చకులు బంగారురథంపై అధిరోహింపజేశారు. ఉదయం 9గంటలకు ఆలయం ముందు నుండి భక్తుల గోవిందనామస్మరణల మధ్య బంగారురథం కదలగా మహిళా భక్తులు అశ్వాలుగా రథాన్ని లాగి పారవశ్యులయ్యారు. ఉదయం చక్కటి వాతావరణంలో చల్లటిగాలులు వీస్తుండగా భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, వలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన స్వర్ణరథం ఎక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారథి. ఈ రథంమీద పయనిస్తూన్న శ్రీమలయప్ప స్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతు లయ్యారు. ఈ వాహనసేవలో పెద్దజీయం గారు, చిన్న జీయంగారు, టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసిం హకిశోర్, పాలక మండలి సభ్యులు ,ఆలయ డిప్యూటీ ఇవో లోకనాథం, అర్చకులు, తదిత రులు పాల్గొన్నారు.




రాజవొమ్మంగి ఎపిఆర్ విద్యార్థినులతో స్కూలు సిబ్బంది

## జోనల్ పోటీల్లో ప్రతిభ చాటిన రాజవొమ్మంగి ఎపిఆర్ విద్యార్థినులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మూడు జిల్లాలు మధ్య జరిగిన జోనల్ పోటీల్లో రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల గిరిజన విద్యార్థినులు ప్రతిభను చాటారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలో ఈనెల 20, 21,22 తేదీల్లో జోన్..2లో భాగంగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల పరిధిలో గల బుట్టాయిగూడెం, కూనవరం, రాజవొమ్మంగి, రంపచోడవరం, కె.ఆర్.పురం, మైలవరం, నందిగామ, విఆర్.పురం, విస్సన్నపేట, జీలుగుమిల్లి ప్రాంతాల ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలకు చెందిన అండర్17, 19 జోనల్ పోటీలు జరిగాయి. ఈపోటీల్లో రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వాలీబాల్‌లో ప్రధమ స్థానం, టెన్నీకాయిడ్‌లో ప్రధమస్థానం, 200 మీటర్ల పరుగుపందెంలో రెండోస్థానాన్ని సాధించి ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు. ఈనెల 28, 29,30 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీల ఎంపికకు విద్యార్థినులు వెళ్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. గిరిజన విద్యార్థినులు పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటడానికి మంచి తర్ఫీదుని ఇచ్చిన పిఇటి చోళ్ళ అచ్చియ్యమ్మను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థినులతో పాఠశాల ఆవరణలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థినులను అభినందించారు.

# రాష్ట్రంలో వైకుంఠ ఏకాదశి శోభ, వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్త జనం



ఎన్టీఆర్ జిల్లాలో ఉత్తర ద్వారదర్శనంలో శ్రీచెన్నకేశవస్వామి

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి సందర్భంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా వైష్ణవాలయాల్లో సందడి వాతావరణం నెలకుంది.స్వామివారు ఆయా వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు.వేకువ జామమునే ఆయా ఆలయాల్లో శ్రీమహావిష్ణువు వివిధ అవతరాలు.అలంకరాల్లో శ్రీదేవి సమేతుడై ఉత్సవ విగ్రహాలు సాక్షత్కరించడం భక్తులను ఆధ్యాత్మిక,అలౌకికానంద భరితులను చేసింది. వేకువ జాము నుంచే నిర్దేశిత గడియల వరకు ఉత్తర ద్వారంలో వేంచేసిన స్వామిని భక్తులు దర్శించుకుని తన్మయులయ్యారు.పలు శైవాలయాల్లోను స్వామివారు ఉత్తరద్వార దర్శనమించారు.ఇవాళ ముక్కోటి దేవతలు భూలోకానికి వచ్చి శ్రీమన్నారాయుడిని పూజిస్తారని పురాణగాథలు చెబుతున్నాయి. ఉత్తర ద్వారం ద్వారా విష్ణుమూర్తిని దర్శిస్తే సమస్త పుణ్యపరపరలు కలిసి వస్తాయని భక్తుల నమ్మకం, రాష్ట్రంలోని ప్రసిద్ధదేవస్థానాలైన తిరుమల తిరుపతిలో శ్రీవెంకటేశ్వరుడిని దర్శించే భక్తులు తరలివచ్చారు.వేకవ జాము నుంచే బారులు తీరి ఆయనను దర్శించుకున్నారు.చిన్నతిరుపతి, కాళ్ళ, భీమవరం, తిరుమలగిరి, వేదాద్రి, సింహ చలం, విజయవాడ,మంటాడ,మచిలీపట్టణం తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లోను, ఇతర వైష్ణవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకుంది. విజయవాడ శివారుల్లోని సీతానగరంలో చిన్న జీయరు స్వామి వారి ఆశ్రమ ప్రాంగణంలో వైకుంఠ ఏకాదశ శోభకన్పించింది.

## ద్వారకాతిరుమలలో పోటెత్తిన భక్తులు

**ప్రభాతవార్త: ఏలూరు, పశ్చిమ:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ముక్కోటి సందర్భంగా ఆల యాలు భక్తులతో కిటకిటలాడాయి. ముక్కోటి పర్వ దినం శనివారం రావడం ఈరోజు వెంకటేశ్వర స్వామి వారికి అత్యంత ప్రాధాన్యత గల రోజు కావడంతో భక్తజనం ఆలయాల్లో పోటెత్తారు. ద్వారకాతిరుమలలో వెంకటేశ్వర స్వామి వారిని వైకుంఠ ఉత్తర ద్వారదర్శనం పొందెందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున విచ్చే సారు.



ద్వారకాతిరుమలలో స్వామివారి దర్శనం

# గుడివాడలో ఘనంగా కైకాల సత్యనారాయణ కాంస్య విగ్రహావిష్కరణ

## కైకాల కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని

**గుడివాడ,డిసెంబరు23,ప్రభాతవార్త:** గుడివాడ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నవరస నటనా సార్వభౌముడు కైకాల సత్యనార్యాణ నిలువెత్తు కాంస్య విగ్రహా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. కైకాల కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహాన్ని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించి, నిలువెత్తు పూలమాలతో నివాళుల్పిం చారు. ఒక వ్యక్తిగా గుడివాడలో ప్రస్థానం ప్రారంభించిన కైకాల సత్యనారాయణ, 8వందల చిత్రాల్లో నటించి లెజెండ్ గా ఎదిగిన మహోన్నతుడనీ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే కొడాలి నాని కొనియాడారు. నాడు చంద్ర బాబు సూచనలతో పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేయమని ఆయనతో ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా కైకాలను కోరిన వారిలో తాను ఉన్నానని, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా కైకాల గెలవడమే కాక తన ప్రభావంతో



కైకాల సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కొడాలి నాని

ఏలూరు, తెనాలి పార్లమెంట్ సభ్యులను కూడా గెలిపించిన సత్తా కైకాలదని నాటి విషయాలను ఎమ్మెల్యే నాని గుర్తు చేసుకున్నారు. సినీ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్న అజాత శత్రువైన కైకాల జీవితం ఆదర్శప్రాయమని ఎంపీ వల్లభనేని బాలశౌరి కొనీయడారు. విద్యాభ్యాసం పూర్తి చేసుకుని కళారంగంలో ఓనమాలు నేర్చుకున్న గుడివాడ లో కైకాల విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆయన సోదరుడు సినీ నిర్మాత కైకాల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కైకాల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాని, ఎంపీ బాలశౌరి సత్కరించారు. అనంతరం కాపు సేవా సిమిత ఆధ్వర్యంలో కైకాల వర్ధంతి సందర్భంగా అన్నాసమారాధన నిర్వహించారు. విగ్రహావిష్క రణ వేడుకల్లో కైకాల భార్య నాగేశ్వ రమ్మ, కుమారులు లక్ష్మీనారాయణ, వెంక టరామారావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు కాపు సేవాసమితి అధ్యక్షుడు నల్లగంచు వెంకట రాంబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పాలేటీ చండి కాపు సేవా సమితి పెద్దలు అళ్ళ చెన్నకేశవరావు, సుంకర గాంధీ, పంచకర్లవెంకట్, పొన్నూరు రామకృష్ణ అడబాల అప్పారావు, తోట శివాజీ, ఏపీ టిడ్కోడైరెక్టర్ పత్తివాడ చిన్నారి, మున్సిపల్ మాజీ చైర్మన్ రంగ నాయకమ్మ, ప్రభాకర నాట్య మండలి కార్యదర్శి మట్టారాజా, కైకాల కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# సిబ్బంది కృషితో రైల్వే జోన్ అభివృద్ధి: రైల్వే వారోత్సవ వేడుకల్లో జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ అభివృద్ధి పయనం వెనుక, అంకిత భావంతో పని చేసే సిబ్బంది అత్యుత్తమ పనితీరుకు నిదర్శనమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొ న్నారు. దక్షిణ మధ్య రైల్వే 68వ రైల్వే వారో త్సవ వేడుకలు సికింద్రాబాద్‌లో రైల్ నిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జోన్ పరిధజలోని వివిధ విభాగాలకు, డివిజన్లకు 36 జోనల్ ప్రతిభా షీల్డులను, 77 మంది అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత విశిష్ట్ రైల్ సేవా పురస్కార్ అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రైల్వే అదనపు జిఎం ధనుంజయులు, ఎస్‌డిజిఎం అరవింద్ మల్ఖేడ్, డిజిఎం ఎ.శ్రీధర్, ఆయా విభాగాల ప్రిన్సిపాల్ హెడ్స్, డిఆర్ఎంలు ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం ఎకె జైన్ మాట్లాడుతూ 2022- 23 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో ఒక ముఖ్యమైన సంవత్సరాలలో ఒకటిగా జోన్ కొత్త మైలురాళ్లను సాధించి, వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రమాణాలను నెల కొల్పిందన్నారు. రైల్వే నెట్‌వర్క్‌ను 383.85 కిలోమీటర్ల ట్రాక్‌ను అదనంగా జోడించి, అనేక నూతన ప్రాంతాలకు తొలిసారిగా రైలు సౌకర్యాన్ని కల్పించామన్నారు. మిషన్ ఎలక్ట్రిషన్ సాధించే దిశగా, జోన్ 2022-23లో నిర్ణీత వ్యవధిలో 1.017 రూట్ కిలోమీటర్లను విద్యుద్దీ కరించి సరికొత్త రికార్డును నెలకొల్పామన్నారు. జోన్‌లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెం పొందిం చేందుకు అనేక చర్యలు తీసుకున్నామని చెబుతూ ముఖ్యంగా, జోన్‌లోని గోల్డెన్ క్వాడ్రి లేటర్ గోల్డెన్ డయాగో నల్ అలాగే హై డెన్సిటీ మార్గాల్లో రైళ్ల గరిష్ట వేగాన్ని గంటకు 130 కి.మీలకు పెంచామన్నారు. గత ఆర్థిక సంవత్స రంలో తమ రైల్వే జోన్ రూ.21,635.49 కోట్ల ఆదాయాన్ని ఆర్జించమని, జోన్ చరిత్రలోని అత్యధిక మన్నారు. వినియో గదారుల సౌలభ్యంపై నిత్యం ప్రత్యేక దృష్టి సారించామని, 131.854 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేయడం ద్వారా రూ.13,051.09 కోట్ల సరుకు రవాణా ద్వారా రెవెన్యూ సాధించామన్నారు. రైల్వే జోన్ పరిధిలో 80 మానవ రహిత లెవల్ క్రాసింగ్‌లను తొలగించడంతోపాటు 78 ఆర్‌యూ బిల్లు/ పరిమితి ఎత్తు ససబ్‌వేలు, 449 కిలోమీటర్ల ట్రాక్ పునరుద్ధరణ పనులను పూర్తి చేశామని, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి రైలు ప్రయాణికుల రక్షణ భద్రతను పటిష్టం చేయడం కోసం రైల్వే రక్షణ దళం సిబ్బంది ప్రస్తు సంవత్సరంలో అనేక కార్యకలాపాలు



జిఎం జైన్ నుంచి అవార్డును అందుకుంటున్న సీనియర్ డిఇఇ (ట్రాక్షన్)

నిర్వ హించి, 1,200 మంది తప్పిపోయిన నిరాశ్ర యులైన పిల్లలను రక్షించడం జరిగిందన్నారు. అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా, జోన్ వ్యాప్తంగా 119 రైల్వే స్టేషన్‌లను దాదాపు ఏడు వేల కోట్ల రూపాయల వ్యయంతో పునరాభజవృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ స్టేషన్లలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు, సౌందర్య ఇంటీరియర్‌లు, సొగసైన ముఖ ద్వారం, ఆధునిక రైలు ప్రయాణికుల ఆకాంక్షలకు అనుగుణంగా తీర్చి దిద్దబడుతాయ న్నారు.


సామాజిక న్యాయం మరియు
సాధికారత మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

**సామాజిక న్యాయం మరియు సాధికారతా విభాగం వారు 26 లక్షల షెడ్యూల్డ్ కులాలు మరియు ఇతర అనుకూల లబ్ధిపొందలేని వర్గాలకు చెందిన విద్యార్థులకు ఎస్‌సిలు మరియు ఇతరులకు ఏర్పాటైన ప్రి-మెట్రిక్ ఉపకార వేతనముల పథకం క్రింద 2023-24 సంవత్సరానికి, స్కూల్ విద్య అభ్యసించడానికి విద్యార్థి ఉపకార వేతనాలు ప్రకటిస్తున్నారు**

| అర్హత | పరిధి | పొందే హక్కులు |
|---|---|---|
| విభాగం-I<br>• ఎస్‌సి కేటగిరీకి చెందిన విద్యార్థులు<br>• తల్లిదండ్రులు/సంరక్షకుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలకు మించనివారు | • గుర్తింపు గల పాఠశాలలలో 9 మరియు 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు<br>• రాష్ట్ర ప్రభుత్వం/కేంద్ర పాలిత ప్రాంతాలచే నిజమని ధృవీకరించబడిన మరియు ఆమోదించబడిన దరఖాస్తులు<br>• అతి నిరుపేద కుటుంబాల యొక్క కవరేజ్ | • సంవత్సరానికి రూ.3500 నుండి రూ.7000 రేంజింగ్‌లో విద్యాసంబంధిత ఎలవన్స్<br>• దివ్యాంగ (ప్రత్యేక శక్తిగల) విద్యార్థులకు 10% అదనపు ఎలవన్స్ |
| విభాగం-II<br>• పరిశుభ్రత మరియు ఆరోగ్య ప్రమాదాలకు గురి అయ్యే వృత్తులు నిర్వర్తించే తల్లిదండ్రులు/సంరక్షకులు గల విద్యార్థులు<br>• ప్రమాణ ఆదాయ పరిమితి లేనివారు | • గుర్తింపు గల పాఠశాలలలో 1 నుండి 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు<br>• రాష్ట్ర ప్రభుత్వం/కేంద్ర పాలిత ప్రాంతాలచే నిజమని ధృవీకరించబడిన మరియు ఆమోదించబడిన దరఖాస్తులు<br>• అతి నిరుపేద కుటుంబాల యొక్క కవరేజ్ | • సంవత్సరానికి రూ.3500 నుండి రూ.8000 రేంజింగ్‌లో విద్యాసంబంధిత ఎలవన్స్<br>• దివ్యాంగ (ప్రత్యేక శక్తిగల) విద్యార్థులకు 10% అదనపు ఎలవన్స్ |

• విద్యార్థులు, వారికి సంబంధిత రాష్ట్ర స్కాలర్‌షిప్ పోర్టల్స్ పై దరఖాస్తు చేసుకొనవచ్చును.
• విద్యార్థి, చెల్లుబాటులోవున్న మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ (UID) ఆధార్ సంధానం కలిగిన బ్యాంక్ ఖాతా, ఆదాయధృవీకరణ పత్రం, మరియు కులధృవీకరణ పత్రం తప్పక కలిగి వుండవలెను

• పథకం యొక్క మార్గదర్శకాలు మరియు సవివర అర్హతా ప్రమాణాలు http://socialjustice.gov.in/schemes/23 పై అందుబాటులో ఉన్నాయి

cbc 38101/11/0056/2324

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిపై ఇటీవల సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన రేవంత్‌రెడ్డి అటుప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించడంతోపాటు, సచివాలయానికి వచ్చే ప్రజలకోసం మంత్రుల ఛాంబర్స్‌లో నిర్దిష్టమైన సమయం ప్రత్యేక అనుమతులు కల్పించేందుకు అధ్యయంచేయాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ప్రతి నెల మొదటివారంలో ఒకటిలేదా రెండు రోజుల పాటు నిర్వహించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తే వారు హైదరా



బాద్ వరకు వచ్చే అవసరం తగ్గుతుందన్నారు. ఇందుకుగానూ ప్రతినెలా రెండు రోజుల పాటు పట్టణాలు, గ్రామాల్లో సభలు నిర్వహించి, వారి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కష్టపడాలని, సమస్యల పరిష్కారానికి సమయం నిర్దేశించుకోవాలని సూచించారు. ఇందువల్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మంచి సంబంధాలు ఏర్పాడుతాయని సుహృదయ వాతావరణంలోప్రభుత్వం పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలనుంచి వచ్చే విజ్ఞప్తులు, ఫిర్యాదులను డిజిటలైజేషన్ చేసి ఎప్పటికప్పుడు ఫిర్యాదు స్టేటస్‌నువారికి తెలియజేయాలనిపేర్కొన్నారు.

# ప్రజాభవన్‌కు సమస్యల వెల్లువ

**మాదగాని మహేష్**

తెలంగాణలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పాలనలో ప్రత్యేకముద్ర కనిపిస్తుంది. ప్రజాసమస్యలు నేరుగా తెలుసుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ యత్నాలు చేయడం ప్రజల్లో ఉత్సాహం పెంచింది. ప్రభుత్వానికి తమ బాధలు చెప్పుకునేందుకు ప్రజలు ప్రగతిభవన్ వైపు వెళ్లడం విశేషం. ప్రగతిభవన్ జ్యోతిభాపూలే ప్రజాభవన్‌గా మారిన తర్వాత ప్రజలు వేలసంఖ్యల్లో వచ్చి వినతులు సమర్పిస్తున్నారు. ఎన్నికల ప్రచార సమయంలోనే రాబోతున్నది ప్రజా ప్రభుత్వం..అన్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన క్షణం నుంచి అదే దిశగా అడుగులువేస్తున్నారు. బాధ్యత స్వీకరణకు ముందే ఆదిశగా అందరికీ సంకేతాలు ఇచ్చిన సిఎం క్రమంగా తమ ప్రభుత్వ ఉద్దేశ్యాలను అర్థమయ్యేలా చేస్తున్నారు. అందులో అత్యంత కీలకమైనది ప్రజావాణి. ప్రజలనుంచి ముఖ్యమంత్రే వినతులు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ఈకార్యక్రమం కేంద్రంగా ఇప్పుడు పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. వారంలో రెండు రోజులు నిర్వహిస్తున్న ప్రజావాణికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు. తెల్లవారుజామున 5గంటలకే రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి పంజాగుట్ట,బేగంపేట్ ప్రాంతాలకు చేరుకుని అక్కడి నుంచి ప్రజాభవన్‌కు వచ్చి క్యూలైన్‌లో వేచి ఉంటున్నారు.దీంతో ఉదయం 9గంటల వరకు ప్రజాభవన్ ముందు కిలోమీటర్ల మేర క్యూలైన్ పెరిగిపోతుంది. ఈనేపథ్యంలో ప్రజాభవన్‌వద్ద క్యూలో ప్రజలకు ఎక్కుసేపు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వచ్చినవారి నుంచి వెంట వెంటనే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.అందులో కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం లభిస్తుండగా మరికొన్నింటికి ఆయా శాఖల వద్దకు పంపిస్తున్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల్లో అధికశాతం భూముల తగాదాలు,ఇండ్ల ఉద్యోగాలు, పెన్షన్లు వంటివి అధికంగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇంతటి ప్రజాదరణ ఉన్న ప్రజావాణి విషయంలో ప్రభుత్వ ఆలోచనలు ఏంటి అనేదానిపై పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. తొలిరోజు ప్రజాదర్బార్ పేరుతో ప్రారంభించిన ఈకార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి నేరుగా హాజరై ప్రజల సమ స్యలు తెలుసుకున్నారు. ఆ తర్వాత ప్రజాదర్బార్ పేరునుప్రజావాణిగా మార్చారు. అప్పటినుంచి ఒక్కోవారం ఒక్కోమంత్రి హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఒకవేళ వారు హాజరుకాలేకపోయినా ప్రజావాణి నోడల్ అధికారి దాసరి హరిచందన బాధిత ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించి ఫ్రభుత్వం తరపున భరోసా ఇస్తున్నారు. అయితే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాభవన్‌లోనే నిర్వహించడంవల్ల రాష్ట్రం మొత్తం నుంచి ప్రజలందరూహైదరాబాద్‌కే రావాల్సి వస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో ప్రజాభవన్‌లోనే కాకుండా నియోజకవర్గాల్లోనూ ఎమ్మెల్యేలతో నిర్వహిస్తే బాగుంటుందన్న వాదనలు సైతం వినిస్తున్నాయి. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో నిర్వహించడంవల్ల స్థానిక సమస్యలు ఎక్కడికక్కడే త్వరగా పరిష్కారమవడమే కాకుండా ప్రజలకు హైదరాబాద్ దాకావచ్చే ఇబ్బంది కూడా తగ్గుతుందని పేర్కొంటున్నారు.సార్ నాకు అర్హత ఉన్నాపెన్షన్ రావడం లేదు..విఆర్‌వో,ఎమ్మార్వోలచుట్టూ తిరిగి తిరిగి కాళ్ల అరిగిపోయాయి. నన్ను ఎవరూ పట్టించు కోవడం లేదు. ఇక్కడికివస్తే పెన్షన్‌వస్తదని చెప్తే నల్గొండ నుంచి వచ్చినా ఎలాగైనా నాకు పెన్షన్ ఇప్పించండి సార్ అంటూ వృద్ధుడి ఆవేదన.లక్షలు పెట్టికొనుకున్న భూమిని ఒనేత కబ్జాచేసి మమ్మల్ని వేధిస్తున్నాడు. ఆయన నుంచి మమ్మల్ని,మా భూమిని కాపాడండి అంటూ అధికారులను వేడుకుంటున్న కుటుంబాలెన్నో. ధరణి పోర్టల్‌వల్ల తమ భూములు పోయాయని, సిట్టింగ్ ఎమ్మెల్యే లు తమ భూములను కబ్జా చేశారని వివిధ జిల్లాల నుంచి బాధితులు తమ సమస్యలను స్థానిక అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని దీంతో తమ సమస్య ఇక్కడ పరిష్కారమవుతున్న నమ్మకంతో వచ్చామని చెబుతున్నారు.కాగా ఇప్పటివరకు దాదాపు 20వేలకుపైగా దరఖాస్తులు ప్రజాభవన్‌కు వచ్చినట్లు తెలుస్తుంది. మంగళ, శుక్రవారాల్లో ఒక్కోరోజు 3నుంచి 4వేల దరఖాస్తులనుస్వీకరిస్తున్నట్లు సమాచారం.గతప్రభుత్వం పరిష్కారం చూపని ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వమైనా పరిష్కరిస్తుందన్న నమ్మకంతో వినతిపత్రాలతో ప్రజావాణికి వస్తున్నామని అర్జీదారులు చెబుతున్నారు. చాలా ఏళ్లుగా స్పౌజ్ బదిలీలపై ఉద్యోగులు అనేక




ధర్నాలు, ర్యాలీలు చేపట్టినా సమస్య తీరకపోవడంతో ప్రజావాణికి వచ్చామని తెలిపారు. ఈసర్కారైనా తమసమస్యలు పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంతో తాము నష్టపోతున్నామంటూ ఆటోడ్రైవర్లు తమగోడు వినిపించారు. అందరిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత ప్రయాణంవల్ల గిరాకీ లేక తాము భారీగా నష్టపోతున్నామంటున్నారు. తనతల్లికి ఫించన్ రాక ఇంటి పనులు చేస్తూ తనను పోషిస్తుందని,తమకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయించాలని ఓచిన్నారి దరఖాస్తుతో వచ్చి కన్నీటిపర్య తమైంది. అలాగే ధరణి పోర్టల్ వల్ల తనతండ్రి పేరిట ఉన్న భూమి కనిపించకుండా పోయిందని ఓరైతు ఆవేదన వ్యక్తం చేశారు.ఒకమహిళ తనకు రెండుసార్లు గుండె సంబంధిత ఆప రేషన్ అయ్యిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని వినతి పత్రం సమర్పించింది.అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్రంకోసం పోరాడి తనరెండు కాళ్లు,చేతులు పోగొట్టుకున్న నాగరాజు అనేవ్యక్తి ప్రజావాణిని ఆశ్రయించాడు. గత ప్రభుత్వం తనకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తానని, కుటుంబానికి అండగా ఉంటామని హామీఇచ్చిందని తెలిపారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తనను ఆదుకోవాలని వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు.అలాగే కరీంనగర్ నుంచి వచ్చిన 62ఏళ్ల వితంతువు లక్ష్మమ్మ డబుల్ బెడ్‌రూం ఇళ్లు కావాలని దరఖాస్తు పెట్టుకుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం తనకు ఇళ్లు ఇస్తామని హామీఇచ్చింది.కానీ ఓడిపోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం నాకుసాయం చేస్తుందని ఆశిస్తున్న అని పేర్కొంది. అలాగే నగరంలోని బోరబండ నుంచి వచ్చిన శారీ రక వికలాంగురాలు హరిత సిఎం రేవంత్‌రెడ్డి రజినీకి అందించిన విధంగానే తనకు మద్దతుఇస్తారని ఆశిస్తున్నానంటూ వినతిసమర్పించింది. తానుకూడా ఇంటర్మీడియట్ పూర్తిచేశానని తనకుటుంబాన్ని నడపడానికి ఎలాంటి ఉద్యోగం లేదని తెలిపింది.అలాగే మెదక్ నుంచిఇద్దరు దంపతులు వచ్చి ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పోరాడుతున్న తమ 10 ఏళ్ల కుమారుడికి చికిత్స కోసం ప్రభుత్వం నుంచి 10లక్షల సహాయం చేయాలని కోరారు.ప్రజల సమస్యలను సత్వరమే పరిష్క రించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణిపై ఇటీవల సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన రేవంత్‌రెడ్డి అటుప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించడంతోపాటు, సచివాలయానికి వచ్చే ప్రజలకోసంమంత్రుల ఛాంబర్స్‌లో నిర్ధిష్టమైన సమయం ప్రత్యేకఅనుమతులు కల్పించేందుకు అధ్యయం చేయాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ప్రతినెల మొదటివారంలో ఒకటిలేదా రెండు రోజులపాటు నిర్వహించి వారిసమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తే వారు హైదరాబాద్ వరకు వచ్చే అవసరం తగ్గుతుందన్నారు.ఇందుకుగానూ ప్రతినెలా రెండు రోజులపాటు పట్టణాలు, గ్రామాల్లో సభలు నిర్వహించి,వారి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు అధికారులు తగుచర్యలు తీసుకోవాలనిఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కష్టపడాలని,సమస్యల పరిష్కారానికి సమయం నిర్దేశించుకోవాలని సూచించారు. ఇందువల్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్యమంచి సంబంధాలు ఏర్పాడుతాయని సుహృదయవాతావరణంలో ప్రభుత్వం పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలనుంచి వచ్చే విజ్ఞప్తులు, ఫిర్యాదులను డిజిటలైజేషన్ చేసి ఎప్పటికప్పుడు ఫిర్యాదు స్టేటస్‌ను వారికి తెలియజేయాలని పేర్కొన్నారు. •

# ‘చేతి’కి మరో గాయం!

మధ్యప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికల ఫలితాలు నేతల భవిష్యత్తును మార్చేస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో ఆ నాయకులు పూర్తిగా మరుగునపడే పరిస్థితి కూడా ఏర్పడుతూంటుంది. మరికొన్ని సందర్భాలలో ఊహించని విధంగా రాజయోగం పడుతుంది కూడా. రాజస్థాన్ విషయంలో గతవారం అది చూశాం.తాజాగా అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాలలో మరొక పెద్ద రాష్ట్రం మధ్యప్రదేశ్. ఇక్కడ బిజెపి అధికారంలో ఉంది, ఎన్నికలలో మళ్లీ లభించిన విజయంతో ఆ పార్టీయే అధికారంలో కొనసాగుతోంది. కానీ మరింతగా నష్టపోయింది కాంగ్రెస్‌పార్టీయే. గతంలో రాష్ట్రంనుంచి ఎందరో జాతీయస్థాయి నాయకులున్న కాంగ్రెస్ కనీసం గత ఎన్నికలలో లభించిన సీట్లనైనా తాజా ఎన్నికలలో సాధించలేకపోయింది. ఓట్లశాతం కూడా పెంచుకోలేకపోయింది. కమల్‌నాథ్ వంటి మాజీ సిఎంలు, సీనియర్ లీడర్లు కాంగ్రెస్ పార్టీకి మధ్యప్రదేశ్‌లో అధికంగానే ఉన్నారు. అంతేగాక పార్టీకి నిరంతరం వెన్నుదన్నుగా ఉండే రాహుల్‌గాంధీ ఈసారి మధ్యప్రదేశ్‌పై ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించి, ఏవిధంగానైనా విజయం సాధించాలనే దీక్షతో కృషి చేశారు. అయినా పార్టీ అనుకొన్న రీతిలో ఫలితాలు సాధించలేకపోవడం గమనించవలసిన విషయం. అంతకుముందు పరిస్థితి ఎలా ఉన్నా, గత20యేళ్లలో మాత్రం రాష్ట్రంలో కాంగ్రెస్ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నదనే చెప్పాలి. వరుసగా ఐదవసారి (మధ్యలో స్వల్పకాలం మినహా)బిజెపి అధికారంలోకి వస్తే,కాంగ్రెస్ వరుసగా మరోసారి తన ఓటు శాతాన్ని మరింతగా పోగొట్టుకొంది. దిగ్విజయ్ సింగ్, కమల్‌నాథ్ తదితర నేతలు కాలికిబలం కట్టుకొని పార్టీవిజయం కోసం ప్రచారం చేసినా సింహాసనం అందనంత దూరంలోనే ఉండిపోయింది.ప్రభుత్వ వ్యతిరేక పవనాలువీస్తున్నాయనీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు వ్యతిరేకంగా నిర్ణయం ప్రకటించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారనీ భావించిన కాంగ్రెస్ నేతలు ఆ అవకాశాన్ని జారవిడుచుకోరాదనే భావించారుగాని,ఐదు ప్రధాన ప్రాంతాలలో ఒక్కచోట కూడా ఆశించిన రీతిలో సీట్లు సాధించలేకపోయారు. అత్యధిక సీట్లు ఉన్న మాల్వా ప్రాంతం కాంగ్రెస్‌కు కొంత ఆశాజనకంగా కనిపించింది కానీ,మిగిలిన నాలుగుప్రాంతాలు మొండిచేయి చూపించాయి. మాల్వాలో 66 సీట్లు ఉండగా గత ఎన్నికల కంటె కాంగ్రెస్ 12సీట్లను పెంచుకోగలిగింది. 2018 ఎన్నికల్లో పార్టీకి 356 సీట్లురాగా,ఈ ఎన్నికల్లో అవి47కు పెరిగాయి.అదే సమయంలో బిజెపికి 28 నుంచి 18కి తగ్గాయి.ఈ ఒక్క ప్రాంతంలో మాత్రమే కాంగ్రెస్ ఓట్ల శాతాన్ని కూడా పెంచుకోగలిగింది. బుందేల్‌ఖండ్‌లోని 56 సీట్లలో కాంగ్రెస్‌కు 16 నుంచి 10 సీట్లకు తగ్గగా, బిజెపికి 38 నుంచి 46కు పెరిగాయి. అలాగే మహాకౌశల్ ప్రాంతంలోని43సీట్లలో కాంగ్రెస్‌కు 28నుంచి 17కుపడిపోగా, బిజెపికి 14 నుంచి 26కు పెరిగాయి. గ్వాలియర్-చంబల్‌ప్రాంతంలో 34 సీట్లు ఉండగా కాంగ్రెస్‌కు 26నుంచి 16కు పడిపోగా, బిజెపికి 7నుంచి 18కి పెరిగాయి.ఇక మధ్యభారత్ ప్రాంతంలో 31 సీట్లు ఉండగా కాంగ్రెస్‌కు 9నుంచి 5కు పడిపోగా,బిజెపికి 22నుంచి 26కు పెరిగాయి. ఇలా నాలుగు ప్రాంతాలలో బిజెపి తన సీట్లు గణనీయంగా పెంచుకోగా, కాంగ్రెస్ గత ఎన్నికల్లోవచ్చిన సీట్లను సైతం పోగొట్టుకొంది. అసెంబ్లీలోని మొత్తం 230సీట్లలో అత్యధికంగా 163సీట్లతో బిజెపి విజయం సాధించగా, కాంగ్రెస్ అతి తక్కువగా 66సీట్లు మాత్రమే సాధించగలిగింది. గతంలో అధికారంలో ఉన్న రాజస్థాన్‌లోనూ కాంగ్రెస్ 69సీట్లకు పడిపోవడం గమనించవలసిన మరో అంశం.2013 ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపికి165 స్థానాలు రాగా మళ్లీ ఆ సంఖ్యకు దగ్గరగా ఈఎన్నికల్లో సీట్లను సాధించగలిగింది.ఆఎన్నికల్లో కాంగ్రెస్‌కు 58సీట్లు మాత్రమే వచ్చాయి.బిజెపికి 44.8 శాతం, కాంగ్రెస్‌కు 36.38 శాతం ఓట్లు లభించాయి.ఇక 2018 ఎన్నికల్లో కాంగ్రెస్40.8 శాతం ఓట్లతో 114 సీట్లు సాధించి బిఎస్‌పి, స్వతంత్రుల మద్దతుతో అధికారాన్నిచేపట్టింది.కమల్ నాథ్ ముఖ్యమంత్రి అయ్యారు.అయితే, తర్వాత 15నెలలకే కాంగ్రెస్ అగ్రనేత జ్యోతిరాదిత్యసింధియా తనవర్గం ఎమ్మెల్యేలతో బిజెపిలోకి ఫిరాయించారు. దానితో కమల్‌నాథ్ ప్రభుత్వం కుప్ప కూలింది. శివరాజ్ సిఎంగా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నిజానికి రాష్ట్రంలో బిజెపిలోకూడా అంత సంతృప్తికరమైన పరిస్థితులు ఏమీలేవు.గత రెండేళ్లగా గ్రూపుతగాదాలు పెరిగిపో యాయి.వాటి మధ్య బిజెపి అత్యధిక మెజారిటీ సాధించగలిగిందంటే ఆ విజయంలో అధికశాతం శివరాజ్ సింగ్‌కే లభిస్తుంది.కానీ కాంగ్రెస్‌లో అటు దిగ్విజయ్‌గాని, కమల్‌నాథ్‌గాని పార్టీకి పూర్వవైభవం తేలేకపోయారంటే దానికి వారిద్దరే ప్రధాన కారణంగా కనిపిస్తారు. తెలంగాణలో సాధించిన విజయం ఒక్కటే కాంగ్రెస్‌కు దక్కిన ఊరటగా భావించవచ్చు. రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో ఉన్నఅధికారాన్ని కోల్పోవడం,మధ్యప్రదేశ్‌లోనూ అధికారం దక్కకపోవడంతో ఈఐదురాష్ట్రాల ఎన్నికలు కాంగ్రెస్‌కు ఎక్కువ నిరాశను కలిగించాయనే చెప్పాలి.ఆయా రాష్ట్రాలలో బిజెపికి గట్టిపోటీఇచ్చి ఓడిపోయామనే సంతృప్తి సైతం మిగలకుండా కాంగ్రెస్‌కు సీట్ల సంఖ్య కుదించుకుపోయింది.మధ్యప్రదేశ్‌లో దాదాపు మూడింట రెండువంతుల సీట్లు బిజెపికే దక్కగా,రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో గెలుపురేఖకు ఆమడ దూరంలోనే కాంగ్రెస్ ఆగిపోయింది.మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని ప్రిపోల్ సర్వేలు బిజెపితో హోరాహోరీ పోరు ఉంటుందని ఎగ్జిట్ పోల్ సర్వేలుపేర్కొన్నాయి.అయోధ్యలోనిర్మిస్తున్న రామాలయం ప్రభావం వల్ల తాముసీట్లు గెలుచుకోలేకపోయామనికాంగ్రెస్ నేతలు చెబుతున్నా, కమల్‌నాథ్ పూర్తిబాధ్యత వహించవలసి ఉంటుందనే చెప్పాలి పార్టీ పగ్గాలు కమల్‌నాథ్ నుంచి తప్పించి తాజాగా మాజీ మంత్రి జితుపట్వారీకీ అప్పగించారు. ఎన్నికల ముందే ఈ మార్పు జరిగి ఉంటే కనీసం మరి కొన్ని సీట్లయినా కాంగ్రెస్ పెంచుకొని ఉండేదేమో అనిపిస్తుంది. కాంగ్రెస్ తన వ్యూహాలను మరింత మెరుగుపరచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. •



కమల్‌నాథ్

# పాక్ రాజకీయాల్లో ఇమ్రాన్ ఎదురీత

పాకిస్థాన్

**గన్ని మోహన్**

రాజకీయాల్లోకిప్రవేశించి ప్రజలకు సేవచేయాలనుకునే నాయకులకు ఇటీవలికాలంలో జైలుగండం ఎక్కువైంది. వీటిలో పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ఇప్పుడు ఎదురీత తప్పడం లేదు. అధికారపక్షం నమోదుచేసిన కేసులు ఆయన్ను వెంటాడుతున్నాయి. అధికారపక్షం కాకపోయినా సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో దర్యాప్తు సంస్థలు నమోదుచేసిన కేసులే175కిపైగా ఉన్నాయి.వీటిలో కొన్ని శిక్షలుపడ్డాయి కూడా.వాటిలో తోషాఖానా కేసు ఒకటి.వాటిలో జైలుశిక్ష అనుభవిస్తున్న తరుణంలోనే మరో కేసు వెంటాడింది. ప్రభుత్వరహస్యాలు ఇతరదేశాలకు వ్యాపింపచేసారన్న అభియోగాలపై మరోకేసు ఆయన్ను వెంటాడింది. ఈకేసులో ఆయనకు బెయిల్ లభించినా ఇతరత్రా కేసులు ఇంకా వెంటాడుతున్నాయి. అయినా కూడా రాజకీయాల్లో మడమ తిప్పేదిలేదని చెపుతున్నాడు క్రికెట్ నుంచి ప్రజాజీవితంలోకి ప్రవేశించిన ఇమ్రాన్‌ఖాన్. క్రికెట్‌లో కెప్టెన్సీతో రాణించినా రాజకీయాల్లో తనకెప్టెన్సీ కొంతకాలంపాటే నడిచింది. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్(పిటిఐ) పార్టీ పెట్టినప్పటినుంచి వెనుదిరిగి చూడకపోయినా ఇపుడు పదవీచ్యుతితోఆయనపై సంకీర్ణ ప్రభుత్వం ఫోకస్ పెంచిందనడంలో ఎలాంటి అనుమానం లేదు.బెయిల్ లభించడం ద్వారా పిటిఐ అధినేత తనపార్టీని పటిష్టంచేయడంతోపాటు ఎన్నికల్లో పోటీచేసి మళ్లీ గెలిచే పట్టుదలతో కనిపిస్తున్నాడు. క్రికెట్ నుంచి ప్రధానిగా ఎదిగిన 71 ఏళ్ల ఇమ్రాన్ ఎన్నికల కమిషన్ దాఖలుచేసిన కేసులోనేప్రస్తుతం అరెస్టు అయ్యారు.అయితే ఇస్లామాబాద్ హైకోర్టు మాత్రం ఆయన మూడేళ్ల జైలుశిక్షను కొట్టివేసింది. ఇతర కేసులదృష్ట్యా ఆయన ఇంకా జైలులోనే మగ్గాల్సి వస్తోంది. శిక్ష పక్కకుపోకపోవడంతో ఆయన ఇప్పటికీ ఎన్నికల అనర్హతవేటులోనే కొనసాగుతున్నాడు. ఒపక్క అనర్హత కేసులు కొనసాగుతున్నా పిటిఐ నాయకుడు ఈసారి ఎన్నికల్లో మూడు స్థానాల నుంచి పోటీచేస్తారని పార్టీనేతలు ప్రకటించారు. వచ్చే ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఇమ్రాన్ మూడు కేంద్రాలనుంచి పోటీచేస్తారు. జైలులోఉన్న పిటిఐ నేతస్థానంలో ఇపుడు పిటిఐ చీఫ్‌గా బారిష్టర్ గోహార్‌ఖాన్ వ్యవహరిస్తున్నారు. ఆయన నామినేషన్ పత్రాలను మేమే దాఖలుచేస్తామని, ఆ దేవుడు ఆయన్ను పోటీ చేయాలని కోరుకుంటున్నాడని చెప్పుకుంటూ వచ్చారు. అధికార పార్టీ ముస్లింలీగ్ ప్రధాని అభ్యర్థిగా నవాజ్ షరీఫ్‌పోటీచేయనున్న ఖైబర్ ఫఖ్తూన్‌క్వాలోని బునేర్ నియోజకవర్గంనుంచి పోటీచేస్తానని ప్రకటించారు.ఐదేళ్లపాటు పాక్ ఎన్నికల సంఘం ఇమ్రాన్‌పై అనర్హతవేటు వేసింది. తోషాఖానా కేసులోనే ఆయన ఈశిక్ష అనుభవించాల్సి వస్తోంది.



ఇమ్రాన్ ఖాన్

అంతేకాకుండా ఆయన పదవీచ్యుతి తర్వాతనే మరిన్ని కేసులు ఆయన్ను వెంటాడుతున్నారు. ఇప్పటికీ తమపై అధికారపక్షం అడ్డంకులు సృష్టిస్తోందని, తమ ఉపాధ్యక్షుడు షా ముహ్మద్‌ఖురేషి నామినేషన్ పత్రాలను ఆడియాలా జైలులో చించివేసారని ఆరోపించారు. సైఫర్ కేసులో ఇమ్రాన్‌తోపాటు ఖురేషికూడా శిక్ష అనుభవిస్తున్నారు.అందువల్లనే పార్టీకోసం త్యాగాలు చేసినవారికే ముందు ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని గోహార్‌ఖాన్ ప్రకటించారు.ఇతర అభ్యర్థులుకూడా పోటీకి అవకాశం ఉంటుందని,అయితే ఎక్కువ శాతం పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకుని ఉన్న వారికే దక్కుతాయన్న సంకేతాలు ఇవ్వడంతో నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఇపుడు పార్టీ పత్రం కోసం ఎగబడుతున్నారు. పిటిఐ పరంగా ఎన్నికల్లో ఇమ్రాన్ పోటీపైనే సర్వత్రా ఉత్కంఠ రేకెత్తుతోంది. బెయిల్ వచ్చినా ఆయన ఇప్పటికీ జైలులోనే ఉండాల్సి రావడం,ఈలోపు మరోకేసును సత్వర విచారణ జరిపి తీర్పువచ్చేవిధంగా చేయాలని చూస్తోందని పిటిఐ నేతలు చేస్తున్న ఆరోపణలకు అనుగుణంగానే పాక్‌లో పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అనేక చోట్ల పిటిఐ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని, నామినేషన్లు చించివేస్తున్నారన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో వచ్చే ఫిబ్రవరిలోపు ఇమ్రాన్ జైలునుంచి విడుదలకాగలిగితేనే ఆయన ఎన్నికల్లో పోటీచేయగలుగుతారు. ఈలోపు మరోకేసు తీర్పు వచ్చిందంటే ఆయన భవిష్యత్తు కారాగారంలోనే తెల్లవారిపోతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇప్పుడున్న సైఫర్ కేసులో పదిలక్షలపాక్‌రూపాయల పూచీకత్తును సమర్పించినా ఇపుడు తోషాఖాన కేసు ఇప్పటికీ ఆయన్ను వెంటాడుతోంది. ఈ కేసులో ఎఫ్ఐఎ తన ఛార్జిషీటులో ఇమ్రాన్‌ఖాన్ ఆ పత్రాలను ఇప్పటికీ వెనక్కి ఇవ్వలేదని ఆరోపించింది. అధికారిక రహస్యాల చట్టం కింద విచారణ జరిగిన ఈ సైఫర్‌కేసులో రెండుసార్లు ఆయన జైలుకువెళ్లాల్సి వచ్చింది. ఆడియాలా జిల్లా జైలులో గత అక్టోబరులో ఒకసారి, తిరిగి డిసెంబరులో రెండోసారి జైలుకువెళ్లాల్సి వచ్చింది. 2022 ఏప్రిల్‌లో పదవీచ్యుతి పొందిన తర్వాత పిటిఐ అధినేతపై సుమారు 150కిపైగా కేసులు నమోదయ్యాయి.ఇవన్నీ కూడా ఇపుడు విచారణకు వస్తున్నాయి. వీటిలో ముఖ్యంగా ఆయన్ను సైఫర్ కేసులో అరెస్టు చేసినపుడు మిలిటరీస్థావరాలపై దాడులు చేసారన్న అభియోగాలతో కేసులు ఎక్కువ నమోదయ్యాయి.ప్రజలను రెచ్చగొట్టి విధ్వంసాలు సృష్టించే విధంగా ప్రేరేపించారని, కుట్రలు చేసారన్న అభియోగాలు తీవ్రస్థాయిలో నమోదుకావడంతో ఇమ్రాన్ రాజకీయ జీవితం మొత్తం అగమ్యగోచరంగా మారింది. అయినా కూడా పాక్‌లో ఇవన్నీ మామూలే నవాజ్‌షరీఫ్ కూడా జైలుజీవితం గడిపిన నాయకుడే. రాజద్రోహం కేసులకింద మాజీఅధ్యక్షుడు పర్వేజ్‌ముషారఫ్ పైనా కేసులు విచారణజరిగాయి. అయితే ఆయన సౌదీకి వెళ్లి అక్కడే ఆశ్రయం పొందారు. ఇపుడు తాజాగా పొలిటికల్ గ్లామర్‌హీరోగా పేరుపడ్డ ఇమ్రాన్ వచ్చే ఎన్నికల్లో పోటీచేసే వీలుంటుందా? మూడు నియోజకవర్గాల్లో నామినేషన్ పత్రాలు దాఖలయినా ఎన్నికల నాటికి విడుదలయి వస్తారా అన్నవి ఇప్పటికీ వెంటాడుతున్న ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. •

# గత ఎన్నికల నుండి గుణపాఠాలు నేర్చుకోవాలి

**బి.లలితానంద ప్రసాద్**

మినీ జనరల్ ఎన్నికల లాంటివి ముగిసి ఫలితాలు వచ్చాయి. ఆయా రాష్ట్రాల్లో నూతన ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి.ఎన్నికల్లో ఒక్క మధ్యప్రదేశ్ తప్ప గతంలోని ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయి. తద్వారా నూతనంగా ఏర్పడిన, ఏర్పడుతున్న ప్రభుత్వాలకు దిగిపోయిన పాలకులు అనేక పాఠాలు నేర్పుతున్నారు. వాటిలో అనేకం గుణపాఠాలు లాంటివి. వాటిని నిశితంగా గమనించి అవి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత, కర్తవ్యం అధికారంలోకి వచ్చిన వారికి,వారిని ఎంపిక చేసుకున్న వారి అవసరాలు తీర్చడంలో ఎంతగానోఉంది.అప్పుడే వారి ఎంపికకు అర్థం ఉంటుంది. ఏ కొంతైనా ప్రజాస్వామ్యం బతికి బట్ట కడుతుంది.అప్పుడే బడుగుల చీకటి జీవితాల్లో ఏ కొంతైనా వెలుగురేఖలు ప్రసరించే అవకాశం ఉంటుంది. ‘రాజకీయాల్లో ఆత్మహత్యలు తప్పహత్యలుండవు’ అనటానికి ఈ ఫలితాలు మరోసారి రుజువు పరుస్తున్నాయి. ఇది పాలకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాల్సిన అంశం. ఇక తెలంగాణకు సంబంధించి ఎందరెందరో పరిశీలకులు, విశ్లేషకులు, మేధావులు దిగిపోయిన నాయకత్వంపై సునిశిత అంశాల ప్రస్తావనతో పదునైన బాణాలు టీవీలు, పత్రికలు,సోషల్ మీడియా సాక్షిగా ఎక్కు పెడుతున్నారు.వాటిలో అనేకానేకం వాస్తవాలే. ఎవరు కాదనలేనివే.అయితే ఇవన్నీ వీరంతా చెబుతున్నట్లు వారిలో కొత్తగా ఈఎన్నికల సందర్భంలోనే వెలికిరాలేదు.వారి వాచాలత, ప్రత్యర్థుల పట్ల ఉపయోగించే భాష, బహిరంగ ప్రవర్తన, నిర్ణయాలలో నిరంకుశ ధోరణి, కార్యాచరణలో నియంతృత్వం పోకడలు, ఎవరికీ అందుబాటులో లేకపోవడం, చెప్పేవాటికి చేసేవాటికి పొంతన లేకుండా ఉండడం,రాజ్యాంగ వ్యవస్థలపట్ల దృక్పథం/ వాటితో నెలకొల్పిన సంబంధాలు,నోరు ఉన్నవారిని వశం చేసుకునే తీరు, ప్రజలపట్ల/ ప్రత్యర్థుల పట్ల కనీస గౌరవ మర్యాదలు ఏ కోశానా లేకుండటం లాంటివి అనేకానేకం తొలి నుండి ఉన్నవి. అవి అధికారంలో ఉన్నంతకాలం పరాకాష్టకు చేరాయి. ఇవన్నీ వీరందరికీ వారిలో ఇప్పుడే ఏదో కొత్తగా ఉన్నట్లు, వచ్చినట్లు, వీరు ఇప్పుడే కనుకొన్నట్లు గొంతేత్తి ప్రచారం చేయడం ఎంతో వింతగా ఉంది. అంతకు మించి విడ్డూరంగాను ఉంది. దీన్నిబట్టి అధికారం పోగానే అంతవరకు సలక్షణాలుగా ఉన్నవన్నీ ఈ మేధావులకి విశ్లేషకులకు దుర్లక్షణలుగా కనిపించడం వారివారి నైతిక స్థాయికి ప్రామాణిక కొలబద్ధ ఇదే తీరు కొత్తవారి విషయంలోనూ ఉండదు అనడానికి గ్యారెంటీలేదు. కావున నూతనంగా అధికారంలోకి వచ్చినవారు ఇలాంటి ‘ఎ ఎండా ఆగొడుగు పట్టే’ వారి విషయంలో ఎంతైనా అప్రమత్తంగా ఉండాలి. పాలనకు సంబంధించి గతంలో లాగా ఒంటెద్దు పోకడలకు పోకుండా ప్రతిపక్షాలతో సహా అందర్నీ అన్ని విధాల అన్ని అంశాల్లో కలుపుకోవాలి. భిన్న అభిప్రాయాలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలి. తద్వారా వారి వలన కలిగే అడ్డంకులన్నీ ఆది నుండి అధిగమించవచ్చు. పరిమాణాలలో వారు భాగస్వాములు అవుతారు.అంతిమంగా ఎన్నుకున్న ప్రజానీకానికి అపారమేలు జరుగుతుంది. ఈప్రక్రియలో భాగస్తులస్థాయిని బట్టికాక విషయం ప్రాధాన్యతకు నిర్ణయాల నాణ్యతకి ప్రాముఖ్యతను ఇవ్వాలి. ఇది సర్వత్రా వర్తింప చేయాలి. ఈ విషయాల్లో గతంలో ఎలా జరిగింది? అందువల్ల ఏమి జరిగింది తెలుసు కాబట్టివాటి నుండి తెలుసుకున్న, నేర్చుకున్న గుణపాఠాలతో తొలినుంచి అన్నివిధాలా జాగ్రత్త పడాలి. ఎల్లకాలం కేవలం ఆక్షేపణలతో, ఆరోపణలతో కాలక్షేపం చేయటం సాధ్యంకాదని గుర్తుంచుకోవాలి. ప్రతీదీ సభ్య సమాజం వేయికన్నులతో గమనిస్తుందనేది మరవరాదు. వారిని ఏ రూపంలోనూ ఏ మార్చడం కాదు చేయాల్సింది. నమ్ముకుని అందలం ఎక్కించినందుకు ఎవరూ చేయనంత చేయలేనంత చేయగలగాలి. వారి బ్రతుకు పోరాటంలో ఆపన్న హస్తం అందివ్వాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా పాలనా పగ్గాలు, అనంతర ఫలితాలు వస్తాయి. వీటన్నింటికీ భూమిక రాజకీయాలు. ఇంతటి గురుతర బాధ్యత గల ‘రాజకీయాలు’ అనేవి అపభ్రంశంగా మారటం ఆందోళనకరం. వీటిని ఆరోగ్యకరంగా మార్చుకుంటే ‘జీవితంలో ఎందుకు పనికిరానివారికి రాజకీయలు’ నానుడి సార్థకం అయ్యే ప్రమాదం ఉంది.దానినుండి తప్పుకోవడానికి,తప్పించడానికి రాజకీయాలలో విలువలు, నైతికతలు నానాటికి గతంలో ఏ విధంగా ఎంతగా లుప్తమయ్యాయో గమనించి తిరిగి వాటిని పునః ప్రవేశ పెట్టేందుకు కంకణం కట్టుకుని ఈ ప్రయత్నంలో అందరినీ కలుపుకొని మరీ ప్రయత్నించాలి. ఇందుకు ప్రాతిపదికగా పాలనలో ద్వంద్వ ప్రయాణాలు రాగద్వేషాలు, సంకుచితత్వాన్ని,ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి,అవినీతి,ఆలస్యం,లాంటివి ఏమాత్రం ఉండరాదు. ఇవి ఏ ఒక్కరిలోనూ కాదు. పాలనలో ప్రత్యక్ష పరోక్ష ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కొరిలోనూ గతంలో ఇందుకు ప్రతిబంధకాలుగా ఉన్న సమస్తాన్ని నిర్భంధంగా ఛేదించాలి. అప్పుడే నవశకానికి నాంది పలకగలిగేది. ఇందులో భాగంగా ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం అనేది ప్రజలందరిది. ప్రతి ఒక్కరికి చెందినది. కేవలం ఎన్నికైన పార్టీదేకాదు.ఈ వివేకం,విజ్ఞత, విచక్షణ పాలకులు ప్రతిఒక్కరిలో తప్పక ఉండాలి. అధినేతలు అలా ఉండేటట్లు చూడాలి.ఏ రకంగానూ ఏ రూపంలోనూ వివక్షతఅనేది తొలగిపోవడం సర్వసామన్యమైంది. దీనిలో మార్పు తీసుకురాగలిగితేనే ప్రజాస్వామ్యానికి న్యాయం చేసినట్లు అవుతుంది.ప్రజలకు మేలు చేకూరుతుంది. సత్పరిపాలనలో అందరితో సత్సంబంధాలు అంతర్భాగం కాబట్టి తప్పని సరి. అందుకు అందరితో ఎల్లప్పుడు సుహృద్భావ సంబంధాలు నెలకొల్పాలి. ఘర్షణలు, ఒత్తిళ్ల వాతావరణం ఎవరికి ఏవిధంగానూ మంచికి దోహదపడదు పైగా హానికరం.పాలన కుంటుపడుతుంది. అవస్థల పాలవుతుంది. అవినీతి, రాజకీయాలు జంటపదాలుగా స్థిరపడ్డాయి. ఈ అపవాదును రూపుమాపు ప్రయత్నం ప్రారంభించకపోతే అది ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చగా మిగుతుంది.ఈ ప్రయత్నంలో పిల్లిమెడలో గంట కట్టడానికి’ ఎవరోపూనుకోవాలి. అందుకు కంకణం కట్టుకోవాలి. గతంలో వాటిలో ఎక్కడెక్కడ, ఏమేమి,ఎన్నెన్ని రూపాల అవకతవకలతో ఎంతటి స్థాయిలో ఈ అవినీతి జరిగిందో తగు ఆధారాలతో వెలికి తీయాలి. అలాంటివి ఎలాంటి పరిస్థితుల్లోనూ తిరిగి జరక్కుండా చూడాలి.కొత్తవి జరగాలని కాదు. అవినీతికి సంబంధించి మాటలకన్నా చేతలు ముఖ్యం.ఇందులో భాగంగా అన్నింట పారదర్శకత తగినంతగా పాటిస్తే దానికి అవకాశం తక్కువ. అలాగే ఎన్నికలలో డబ్బు పాత్ర జాడ్యం తగ్గించే మార్గాలు అన్వేషించాలి.పాతకుపోయిన ఈవ్యవస్థలోని అవినీతి కారకులు, ప్రేరకులు ఆస్వాదకులు అంతా హాయిగానే ఉంటారు. సామాన్యులే అన్నివిధాల వీటికి మూల్యం చెల్లిస్తుంటారు. పాలనాపరంగా అన్నింటా సమర్థులకు అవకాశాలిచ్చి వారి ప్రతిభా సామర్థ్యాలు గరిష్టంగా విస్తృత ప్రజాప్రయోజనాలకు వినియోగించుకోవాలి. గతంతీలో అనేకులు లాగా తామే సర్వజ్ఞులమని నియంతలా ప్రతిదానిలో జొరబడరాదు.ప్రతిచోట అర్హత, సమర్థత, నైపుణ్యం,అనుభవం, నిబద్ధతలే ఎంపికకు కొలబద్దలు కావాలి.వీటికిప విధేయత ప్రత్యామ్నయం కాదు.కాబోదు అనేకానేక మన నిరంతర పాలనా పరమైన రుగ్మతలకు అతి ముఖ్యకారణం ప్రతి దానిలో మిగతా అన్నింటికీ అతీతరంగా ఎంపికలు అన్నింటా, నియమాల అన్నింటిలో ‘విధేయతకే’ అధికాక వైభోగ కిరీటాలన్ని దక్కుతున్నాయి అనేది నిత్యం ఎవరు కాదనలేని సత్యం.దీని ఫలితాలు గత పాలకులతో సహా అందరూ చవిచూశారు. చూస్తునే ఉన్నారు.కనీసం కొత్త పాలనలోనైనా ఈ దుస్థితి నుండి దూరంగా జరిగితే అది అశేష అట్టడుగు ప్రజానీకానికి ఎన్నో విధాల ప్రయోజనకారి కాగలదు. పది కాలాల పాటు ప్రజా హృదయాల్లో సుస్థిరస్థానం ఏర్పరుచుకుంటారు.ఏదైనా రాష్ట్రంఅంటే కేవలం రాజధాని లేక కొన్ని పట్టణాలేకాదు. విస్తృతంగా ఉన్న గ్రామీణ ప్రాంతం కూడా. అందుకే ‘గ్రామ సౌభాగ్యం దేశసౌభాగ్యం’ అన్నారు. మహాత్ముడు.అలాంటి గ్రామాలను ఏకారణంగానైనా నిర్లక్ష్యంచేయరాదు.వాటి అభివృద్ధి కోసం అక్కడి అవసరాలు తీర్చడంలో ఏమాత్రం అలక్ష్యం చేయకూడదు.అక్కడ వారి ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాల్లో వచ్చే ఎదుగుదల మెరుగుదలలే నిజమైన అభివృద్ధి సూచికలు.గతంలో వీటిపట్ల గల ఉదాసీనత స్థానంలో అక్కడ విద్య,వైద్యం, వ్యవసాయం,ఉపాధి, రవాణాకు సంబంధించిన సమస్యలన్నింటి పరిష్కారానికి, వారి సర్వతోముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. తమ గోడును తాముచెప్పుకోలేని నోరులేని వారినిఎల్లకాలం అన్నివిధాల ఆదుకో వడమే నిజమైన సమర్థపాలన పేదల బ్రతులను ఏకొంతైనా ఉద్ధరించగలిగితేనే అది ప్రజా ప్రభుత్వం అవుతుంది. అదే అసలు సిసలైన ప్రజాస్వామ్యం. పాలనాపరంగా నిత్యం జనజీవనంలో మమేకమయ్యే వారు స్వీయవ్యక్తిత్వ లక్షణా లను అవసరమేరా,అవసరానికి మించి నిరంతరం మెరుగు పరుచుకునే దృష్టికలిగి ఉండాలి. అవి పలువురికి ఆదర్శప్రాయంగా ఉండాలి.వీటిలో మాట్లాడే భాష,పది మందిలో (తో)ప్రవర్తన ఎంతో ప్రభావశీలత కలిగి ఉంటాయి. ఎలాంటి విశ్వాసంతో వారికి అవకాశం ఇచ్చారో అలాంటి వారి విశ్వాసాన్ని అన్నివిధాల కాపాడడానికి కావలసిన సమస్త, సత్వర,సమిష్టి, నిర్మాణాత్మక చర్యలు సమర్థవంతగా తక్షణం తీసుకోవాలి. •

# గుంటూరు వార్త

## జీ.వీ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

వినుకొండ,డిసెంబర్23,ప్రభాతవార్త: ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణ శివారులోని జీ.వీ గెస్ట్‌హౌస్ నందు సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు



క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. క్రైస్తవ సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి



వినుకొండ,డిసెంబర్23,ప్రభాతవార్త: అంగన్‌వాడీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. పట్టణంలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె దీక్షలు 12వ రోజుకు చేరింది. ఈ దీక్షా శిబిరానికి హాజరైన రైతు సంఘం నాయకులు గోపాల్ సమ్మెకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించారు. కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సమక్షంలో బాలాజీ గుప్తా టిడిపిలో చేరిక

మంగళగిరి,డిసెంబర్ 23,ప్రభాతవార్త : యువగళం జైత్రయాత్ర నవశకానికి నాంది పలికింది,టిడిపి యువనేత నారా లోకేష్ తన పాదయాత్రతో రాష్ట్రంలో రగిలించిన ప్రజాచైతన్యం వైకాపాలో ప్రకంపనలు సృష్టిస్తుంది.మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కీలక వైకాపా నేతలు ఆ పార్టీని వీడి టిడిపిలో చేరారు.ఉండవల్లి నివాసంలో శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో వైకాపా నేతలైన గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు సంకా బాలాజీ గుప్తా,మంగళగిరి మాజీ కౌన్సిలర్ మంద్రు రమాదేవి,మంద్రు రాము,మంగళగిరి వస్త్ర ఉత్పత్తి విక్రయదారుల సంఘం అధ్యక్షులు పెండెం శివరామకృష్టలు తెలుగుదేశం పార్టీలోచేరారు.వీరికి కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు.త్వరలో ఏర్పడబోయే ప్రజాప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని,రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం అంతా కలసి పనిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య,పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు,మండల పార్టీ అధ్యక్షుడు తోట పార్థసారథి,రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,ఎల్ఎన్ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గుంటి నాగరాజు తదితరులు ఉన్నారు.

## ముక్కోటిలో భక్తులకు వైద్యసేవలు

తాడేపల్లి,డిసెంబర్ 23,ప్రభాతవార్త : మంగళగిరి శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి ఉత్తర ద్వార దర్శనం,శంఖుతీర్థానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం వైద్యసేవలు అందించారు.వైసీపీ నియోజవకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి,నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి మెడికల్ క్యాంపును సందర్శించారు.అనంతరం గంజి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి తిరుపతి తర్వాత లక్షలాదిమంది భక్తులు దర్శించుకునే క్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అన్నారు.ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు.కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర పి.అనూష,డాక్టర్ ఐశ్వర్య,డాక్టర్ నాగేంద్ర,సూపర్‌వైజర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమల్లేశ్వరస్వామివారి గ్రామోత్సవం

పెదకాకాని,డిసెంబర్23ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీభ్రమరాంబ సమేతశ్రీమల్లేశ్వరస్వామి వార్ల ఉత్సవమూరుకతలను ఉత్తరద్వార



దర్శనమును భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేకముగా పూలఅలంకరణ చేసిన మిద్దెరథముపై శ్రీభ్రమరాంబ సమేతశ్రీమల్లే శ్వరస్వామి వార్లగ్రామోత్సవము నరనంది వాహనముమీద మేళతాళముల మధ్యపెదకాకాని పూర్వవీధులలో అత్యంతవైభవోపేతముగా నిర్వహించినట్లు దేవస్థానసహాయకమీషనర్ యన్.శ్రీనివాసరెడ్డి పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు.అనంతరము భక్తులకు తీర్థప్రసాదములు మరియు అన్న వితరణ చేసినారు.

## 35మందికి గుండె పరీక్షలు

పెదకాకాని,డిసెంబర్23ప్రభాతవార్త: వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా డిసెంబర్21తేదిన మండలపరిధిలోని ఉప్పాలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన బజరంగ్ సంక్షేమ సంగమంకార్యక్రమంలో మీగుండె పదిలం శిబిరంలో గుండె సంబంధిత వైద్యశిబిరంలో యాంజియోగ్రామ్ పరీక్షఅవసరమైన 35మంది వ్యక్తుల్లో మొదటి విడతగా 10మందిని ప్రత్యేక బస్సు ద్వారా శనివారంవిజయవాడ మెడ్‌స్టార్ ఆసుపత్రికి తరలించారు. బజరంగ్ వ్యవస్థాపకులు అబంటి మురళికృష్ణ యాంజియోగ్రామ్ కు హాజరైన పందిమందిని పేషెంట్లును పరామర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తదుపరి శస్త్రచికిత్స,స్టంట్‌లకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.పెద్ద వయస్సులో ఉన్నవారు క్రమం తప్పకుండా కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమాన్ని జగన్‌రెడ్డి స్ఫూర్తితో మరిన్ని గ్రామాలకుతీసుకువెళతానాన్ని తెలిపారు.బజరంగ్ బృందం వారు ఉప్పాలపాడుగ్రామం నుండి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసి పేషంట్లును ఆసుపత్రికి చేర్చడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం పరిచారు.

## వైభవంగా వివిఐటి వార్షికోత్సవం

పెదకాకాని,డిసెంబర్23ప్రభాతవార్త: వివిఐటి కళాశాల16వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు.వార్షికోత్సవాలలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం మనుసులు హద్దుకున్నాయి.పూర్వ విద్యార్థులు తాము కళాశాలలో గడిపిన అనంద క్షణాలను




మధురానుభూతులను పంచుకోవటమే కాకప్రస్తుత విద్యార్థులకు విద్యానంతరం విషయాలు ఉద్యోగ కల్పనకు కావలసిన అంశాలు తెలియచేసారు.కళాశాల విద్యార్థులు సాధిస్తున్న విజయాలు,అందుకుంటున్న మెరుగైన ఉపాధిఅవకాశాలను తెలుసుకున్నారు.వివిఐటి ఛైర్మన్ విద్యాసాగర్,వైస్.ఛైర్మన్.వాసిరెడ్డి మహదేవ్,ప్రిన్సిపల్‌డా.వై.మల్లిఖార్జునరెడ్డి 2022-2023 విద్యాసంవత్సరములో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకుప్రశంసా పత్రాలు ,మెడల్సు,అందజేశారు.ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ వివిఐటి సంపూర్ణక్రమశిక్షణ సంపూర్ణ విద్యనివాదములో క్రమశిక్షణతో కూడిన విద్యన వివిఐటి కళాశాల అందిస్తుదాని అన్నారు.కళాశాల విద్యార్థులు అన్నిరంగాలలో రాణించి విజేతలుగా ఎదగడం సంతోషంకలిగించినదని తెలిపారు.ఎన్.సి.సి విద్యార్థుల దేశభక్తి గీతాలతో కూడినప్రదర్శన సాంస్కృతిక నృత్యాలు,గీతాలు అలరించాయి.ఈకార్యక్రమంలో డీన్.ఆఫ్.అకడమిక్ కె.గిరిబాబు డీన్‌ఆఫ్‌అడ్మిన్ ఎన్.కుమారస్వామి,అధ్యాపకులు పాల్గొన్నారు.




## వైభవంగా నృసింహుని ముక్కోటి ఉత్తర ద్వార దర్శనం

మంగళగిరి,డిసెంబర్ 23,ప్రభాతవార్త : స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం వైభవంగా నిర్వహించారు.బంగారు శంఖుతీర్థం భక్తులకు అందించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా ఏర్పాట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి నేతృత్వంలో నిర్వహించారు.శుక్రవారం రాత్రి



8గంటలకు శ్రీస్వామివారిని జగన్మోహిని అలంకారం ఘనంగా నిర్వహించారు.23తెల్లవారు జామున 1నుంచి 3గంటల వరకు స్వామివారి తిరువంజనోత్సవం కార్యక్రమం కనుల పండువగా జరిపించారు.అనంతరం 4నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు శ్రీస్వామి ఉత్తర ద్వారంలో బంగారు గరుడ వాహనంపై భక్తులకు కనువిందుగా దర్శనమిచ్చారు.బంగారు దక్షిణావృత శంఖుతీర్థం ఏడాది శని,ఆదివారాల్లో రెండు రోజులపాటు ఏర్పాటుచేశారు.శనివారం తెల్లవారు జామున 4నుంచి శంఖుతీర్థం ప్రారంభమై రాత్రి 10గంటల వరకు భక్తులకు అందించారు.భక్తులకు స్వామివారి దర్శనానికి ఉచిత దర్శనం క్యూలైన్లతోపాటు రూ.100,రూ.200ల టిక్కెట్లతో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.మంగళగిరి నగర పరిసర ప్రాంతాలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు ఉత్సవానికి భారీగా హాజరైయ్యారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు,టెంట్లు ఏర్పాటు,క్యూలైన్‌లోని పిల్లలకు పాలు,బిస్కెట్లు భక్తులకు మజ్జిగ,వాటర్ బాటిల్స్,వాటర్ ఏర్పాటుచేశారు.దేవస్థానం ఎదుట శ్రీరాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళావేదికపై వివిధ సాంస్కృతిక భక్తి కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.దిగువ,ఎగువ సన్నిధిలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు దాతల సహకారంతో ఉచితంగా తీర్థ,ప్రసాదాలను అందజేశారు.ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,మంగళగిరి వైసీపీ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి,జిల్లా కలెక్టర్ తదితరులు హాజరై శ్రీస్వామివారి ఉత్తర ద్వార దర్శనం బంగారు దక్షిణావృత శంఖుతో తీర్థాన్ని స్వీకరించారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

వినుకొండ,డిసెంబర్23,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీనివాసనగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు శనివారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక



ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు వినుకొండ ప్రాంతంపై ఉండాలని కోరుకున్నారు. ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ హైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

గుంటూరు నగరపాలక సంస్థ,డిసెంబర్ 23,ప్రభాతవార్త : నగరపాలక సంస్థ వెంగళరావు నగర్ గరల్స్ హైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఈస్ట్ ఎంఈవో కే.నాగేంద్రమ్మ పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ కేక్ కట్‌చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాస్టర్ పి.రాంబాబు క్రీస్తు జన్మదిన ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు.అలాగే విద్యాకమిటి ఛైర్మన్ చందు పవన్‌కుమార్ విద్యాకమిటీ మెంబర్స్ పీటర్‌పాల్,జంగా యోహోషువా రావినూతల సుహాసిని తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఎస్ఏ 1 పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు పొందిన విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పి.రమేష్ హెచ్ఎం అధ్యక్షత వహించగా కల్చరల్ కార్యక్రమాలతో విద్యార్థులు క్రిస్మస్ పాటలను నృత్య రూపంలో ప్రదర్శించి ఆనందింపచేశారు.ఈ కార్యక్రమాన్ని జ్యోతి టీచరు ధన్యవాదాలలతో ముగించారు.

## పవిత్ర ఖురాన్ కంఠస్థ పోటీల్లో జైన్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య,డిసెంబర్ 23,ప్రభాతవార్త : ఆధ్యాత్మిక విద్య చిన్నతనం నుంచి విద్యార్థులు అలవర్చుకోవడం ద్వారా సమాజంలో ఉత్తములుగా రాణించవచ్చని జైన్ హైస్కూల్ డైరెక్టర్ మహ్మద్ మున్ను అన్నారు.శనివారం స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో యునైటెడ్ ఫోరం పర్ ఖురాన్ స్టడీస్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మున్ను మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ గ్రంధంలోని అంశాలను ఆచరణలో తీసుకోవడం ద్వారా ఇహలోక పరలోకాల్లో విజయవంతం కావచ్చని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు.పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు క్వార్టర్ ఫైనల్,సెమీ ఫైనల్,ఫైనల్స్‌కి వెళతారన్నారు.విజయం సాధించిన విద్యార్థులకు ప్రముఖుల చేత నగదు బహుమతి అందిస్తున్నట్లు ఆయన చెప్పారు.కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ జిల్లా అధ్యక్షులు జహీర్ సభ్యులు,హిదయతుల్లా బేగ్,అలీమ్,ముస్లీం ప్రముఖులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముక్కోటి దేవతలతో శ్రీ మహావిష్ణువు ఉత్తరద్వార దర్శనం

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 23,ప్రభాతవార్త : స్థానిక వైష్ణవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉదయం 4గంటల నుంచే స్వామివారి దర్శనానికి బారుల తీరారు.ఏడాదికి 24ఏకాదశులు వస్తాయి.సూర్యుడు ఉత్తరాయణానికి మారు ముందు వచ్చే ధనుర్మాస శుద్ధఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు.సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే "మార్గం" మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది.ఈ రోజున వైకుంఠ వాకిళ్ళు తెరచుకొని ఉంటాయని వైష్ణవాలయాల్లో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు.ఈ రోజు



మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు.ఈ ఒక్క ఏకాదశి మూడుకోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు.ముక్కోటి ఏకాదశి నాడే హాలాహాలం,అమృతం




రెండు పుట్టాయి.ఈరోజునే శివుడు హాలాహాలం మింగాడు.మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది.బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన పూజారి మాధవాచారి బృందం నిర్వహణలో స్వామివారి అలంకారం విశేషాభిషేకార్చనలు జరిగాయి.ఆలయ పాలక మండలి విశేషంగా పాల్గొన్న భక్తులకు విశేష ప్రసాదాలను అందించారు.స్థానిక అరండల్‌పేటలోని శ్రీ మోహనరంగ నాయకస్వామి ఆలయంలో స్వామివారికి విశేషార్చనలు నిర్వహించారు.విశేషంగా భక్తులు పాల్గొని స్వామి ఉత్తరద్వార దర్శనాన్ని తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.అరండల్‌పేట అష్టలక్ష్మీ ఆలయంలో శ్రీలక్ష్మీనారాయణులకు విశేషాభిషేకార్చనలు నిర్వహించారు.విశేషంగా పాల్గొన్న మహిళలు ఉత్తరద్వారం స్వామిని సేవించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.మల్లారెడ్డి





నగర్‌లోని ఇస్కాన్ మందిరంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఉత్తరద్వార దర్శనం.స్థానిక మల్లారెడ్డి నగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఎంకెఆర్ ఫౌండేషన్స్ ఛైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ఉత్తర ద్వారా దర్శనాన్ని

## శ్రీసాయినాధ సన్నిధానంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి



గుంటూరు కల్చరల్,డిసెంబర్ 23,ప్రభాతవార్త : స్థానిక విద్యానగర్‌లోని శ్రీసాయినాధ సన్నిదానంలో వైకుంఠ ఏకాదశి వైభవంగా జరిగింది.ఉదయం 5గంటలకు సన్నిదానం ఉత్తర ద్వారం నుండి భక్తులకు లక్ష్మిసమేత విష్ణుమూర్తి దివ్యరూపాన్ని దర్శించే ఏర్పాట్లు చేశారు.వందలాది భక్తులు దర్శనం పొందారు.విశేష ఆకర్షణగా సాయినాధుని భారీ శంఖు,చక్రాలతో అలంకరించడం భక్తులు కొత్తఅనుభూతిని పొందారు.మందిరంలో సామూహిక విష్ణునామ పారాయణంలో మహిళా భక్తులు విరివిగా పాల్గొన్నారు.ఆలయ గౌరవాధ్యక్షులు యడ్లపాటి అశోక్‌కుమార్,అధ్యక్షులు వడ్లమూడి శివరామకృష్ణయ్య,కార్యదర్శి యడ్లపాటి స్వరూపరాణి,కోశాధికారి మొవ్వ సంజీవరావులు పర్యవేక్షణ చేశారు.

## న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యురాలిగా సరోజిని

గుంటూరు విద్య,డిసెంబర్ 23,ప్రభాతవార్త : న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యురాలిగా కత్తి మేరీ సరోజిని ని నియమిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి.ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ కమిటీలో సభ్యురాలిగా తీసుకున్నందుకు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్‌కి అమె ధన్యవాదాలు తెలుపుతూ,నాకు ఇచ్చిన ఈ భాద్యతకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రయాణీకుల కష్టాలను అధికారుల దృష్టికి తీస్కెళ్ళి సమస్యలు పరిష్కరించడానికి నావంతు కృషి చేస్తానని తెలిపారు.రైల్వే స్టేషన్ అభివృద్ధిలో కూడా నాతోపాటు అందర్ని కూడా భాగస్వాములను చేస్తూ అధకారులతో సమన్వయ పరచుకుంటూ రైల్వేస్టేషన్ అభివృద్ధికి సహాయపడతానని,నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నా అని మేరీ సరోజిని తెలిపారు.

## ముట్లూరు జెడ్పి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య,డిసెంబర్ 23,ప్రభాతవార్త : కౌశల్ పోస్టర్ కాంపిటీషన్స్‌ల్లో ముట్లూరు జిల్లా పరిషత్తు హైస్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రథమస్థానం బహుమతులను అందుకున్నారు.ఒకే హైస్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థులు వేర్వేరు టాపిక్స్‌ల్లో ప్రథమస్థానం బహుమతులు అందుకోవడం ప్రశంసనీయంగా మారింది.గుంటూరులోని జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సమావేశ మందిరంలో



బహుమతుల పంపిణీ కార్యక్రమం జరిగింది.జిల్లా విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా ఆయా విద్యార్థులు ప్రశంసాపత్రం బహుమతులను అందుకున్నారు.జనరల్ థీమ్‌లో 9వ తరగతి విద్యార్థిని సుఖవాసి రిషీత సుస్థిర అభివృద్ధి కొరకు హరిత శక్తి అనే అంశంలో ఫస్ట్ ప్రైజ్ జిల్లా స్థాయిలో సాధించగా,8వ తరగతి విద్యార్థిని గడ్డం పావని దుర్గా ఎల్లాప్రగఢ సుబ్బారావు జీవిత చరిత్ర పరిశోధనలు అనే అంశంలో ఫస్ట్ ప్రైజ్ సాధించిన హైస్కూల్ కీర్తిప్రతిష్టలను జిల్లాస్థాయిలో మరింతగా ఇనుమడింపచేశారు.హైస్కూల్లోని ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట వి.ఎస్.రామాంజనేయులు ఆయా విద్యార్థులకు గైడ్‌గా వ్యవహరించారు.వీరు ప్రశంసాపత్రంతోపాటు,జ్ఞాపిక రూ.3,000ల నగదు బహుమతిని అందుకున్నారు.ఈనెల 30న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోస్టర్ కాంపిటీషన్స్‌లో ఆయా విద్యార్థులు పాల్గొననున్నారు.ప్రతిభ చాటిన ఆయా విద్యార్థులకు గైడ్‌గా వ్యవహరించిన విఎస్ రామాంజనేయులును హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని టి.జోష్‌మేరీ,ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## వైకాపానేత మీరాఖాన్‌కు ఘననివాళి



నాదెండ్ల,డిసెంబర్23,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటి సెల్ అధ్యక్షుడు పఠాన్ మీరాఖాన్ శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మీరాఖాన్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కెల్లంపల్లి సుందరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు,వైసిపి కౌన్సిలర్లు తులం సుధాకర్, ఆదంవలి, బేరింగ్ మౌలాలి, వైసిపి నాయకులు గాలి బుచ్చయ్య, రహంతుల్లా, రాచమంటి చింతారావు, గుంజి వీరాంజనేయులు పాల్గొన్నారు.

## పేటలో భాజపా నిరసన ప్రదర్శన

చిలకలూరిపేటటౌన్,డిసెంబర్23,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా పెంచిన విద్యుత్ చార్జిలను తగ్గించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబుల పిలుపుమేరకు నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనను బిజెపి కార్యాలయం నుంచి పట్టణ పురవీధులమీదుగా విద్యుత్ ఎడిఈ కార్యాలయం వరకు కొనసాగించారు. అనంతరం ఎడిఈకి విద్యుత్ చార్జిలను వెంటనే తగ్గించాలని, కేంద్రప్రభుత్వం తక్కువ ధరకు విద్యుత్‌ను ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యుత్‌ను ఎక్కువ ధరకు పక్క రాష్ట్రాలకు అమ్ముకోవడం సమంజసం కాదని, అవి చాలక, విజిలెన్స్ పేరుతో దాడులు చేయించడం, నవరత్నాలు అని ప్రజలను మోసం చేయడం దారుణమని నాయకులు తెలిపారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఎడిఈకి అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, బిజెపి నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు, పొత్తూరి బ్రహ్మానందం, అన్నపురెడ్డి లక్ష్మణ్, ఎం శ్రీనివాసరావు, ఆర్ సుబ్బారావు, ఎ శివకోటిరెడ్డి, ఎ వీరేంద్రబాబు, నెల్లూరి ఈశ్వర రంజిత్, మహిళా నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

చిలకలూరిపేట,డిసెంబర్23,ప్రభాతవార్త: మున్సిపల్ కార్యాలయంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావులు కట్‌చేశారు.అనంతరం కేక్‌ను అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వేంకటరమణ, కాంట్రాక్టర్ వట్టెం శ్రీనివాసరావు, మున్సిపల్ ఎఈలు కార్యాలయ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నాయకత్వంలో శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. పార్లమెంట్ నుండి 146 మంది ఎం.పి.లను సస్పెండ్ చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ భద్రతా వైఫల్యాలపై చర్చను ఎందుకు అనుమతించరని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎం.పి.లను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యం కాదన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకుంటుందన్నారు. ఖచ్చితంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.రాధాకృష్ణ, చంద్రపాల్, శ్రీరాములురెడ్డి, కృష్ణ, రాజు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ వైద్యులు డాక్టర్ యజ్ఞ నారాయణరెడ్డికి వీడ్కోలు

### - పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రముఖులు

నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ యజ్ఞ నారాయణరెడ్డి అంతిమయాత్రను శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయా కార్యక్రమాలను పర్యవేక్షించారు. టిటిడి మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ ఒరుగంటి శేషిరెడ్డి, డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు,



డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ఆయన కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఆయన కన్నుమూయడం దురదృష్టకరమన్నారు. వైద్యునిగా ఆయన అందించిన సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. తనకు వ్యక్తిగతంగానూ, రాజకీయంగా డాక్టర్ యజ్ఞ నారాయణరెడ్డి లేని లోటు ఎంతో పెద్దదని తెలిపారు. వైకాపా నాయకులు,కార్యకర్తలకు ఆయన మృతిచెందడం తీరని నష్టంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు.

## పట్టాభిరామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : పట్టణంలోని పట్టాభిరామస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన కార్యక్రమం జరిగాయి. ఉదయం 5 గంటల నుండి ఉత్తర ద్వారా దర్శనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగసరపు సుబ్బరాయగుప్తా ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.



అత్యంత వైభవంగా పూలమాలలతో స్వామివారిని అలంకరించినట్లు తెలిపారు. అదే విధంగా ప్రత్యేక పూజలు, భజనా కార్యక్రమాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. భక్తులకు ఆలయ కమిటీ తరపున తీర్థ ప్రసాదాలను అందజేశామని పేర్కొన్నారు.

## పల్నాడు జిల్లా విద్య వైజ్ఞానిక ప్రదర్శన

నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా విద్య వైజ్ఞానిక ప్రదర్శనను శనివారం నిర్వహించారు. జిల్లాలోని 28 మండలాల నుండి మూడు కేటగిరిలలో (వ్యక్తిగత, గ్రూప్, ఉపాధ్యాయ) ప్రదర్శనలు జరిగాయి. మూడు ఎగ్జిబిట్స్ చొప్పున ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఆసక్తికరంగా సృజనాత్మకంగా నూతన ఆలోచనలతో



ప్రాజెక్ట్‌లు తయారు చేశారని అభినందించారు. ఈ నెల 28,29 తేదీలలో కడప జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బెస్ట్ ప్రాజెక్ట్‌లకు బహుమతులను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి టి.వేణుగోపాలరావు, జిల్లా సైన్స్ అధికారి ఏప మధుకుమార్, సి.హెచ్.గోవిందరాజులు, రమేష్‌బాబు, అంజిరెడ్డి, కోటేశ్వరరావు, వీరప్పయ్య, రత్నకుమార్,

# పల్నాడు జిల్లా వార్త



## ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు

నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : ప్రజలపై, ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు చేసే వైకాపా ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చెప్పాలని టిడిపి నాయోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలోని 33వవార్డు బరంపేటలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా తెలుగుదేశంపార్టీ మినీమేనిఫెస్టో హామీలను ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు ప్రతి వర్గానికి వ్యతిరేకమన్నారు. ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని తెలిపారు. అభివృద్ధి రాష్ట్రంలో పూర్తిగా కుంటుపడిందన్నారు. జగన్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ పార్టీ మాత్రం ప్రజలపక్షాన నిలిచిందన్నారు. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్రంలో చరిత్ర సృష్టించిందన్నారు. 226 రోజుల పాటు విజయవంతంగా సాగిన పాదయాత్ర పార్టీ శ్రేణుల్లోనూ ఉత్సాహం నింపిందని తెలియజేశారు. వైకాపాను ప్రజలే తొలగించే రోజు వస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పేర్కొన్నారు.



## డాక్టర్ యజ్ఞ నారాయణరెడ్డికి అరవింద్‌బాబు నివాళి...

ప్రముఖ వైద్యులు డాక్టర్ యజ్ఞ నారాయణరెడ్డి మృతిచెందడం బాధాకరమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. తనకు ఆప్తమిత్రుడని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆయన కృషి చేసేవారని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.

## జనసేన, టిడిపి నాయకుల కలయిక



నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : జనసేన, టిడిపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జనసేన పార్టీ ఆస్ట్రేలియా కన్వీనర్ మిరియాల రవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనసేన నాయకులు షేక్.అష్రూఫ్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, జయరాం, ఆర్కే యాదవ్ తదితరులు వారి వెంట ఉన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబును జనసేన నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ యజ్ఞ నారాయణరెడ్డి మృతదేహాన్ని సందర్శించి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఫోటో

## వాగ్ధేవి కళాశాలలో మెగా జాబ్ మేళా



నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : వాగ్ధేవి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళాను శనివారం నిర్వహించారు. ఈజాబ్ మేళాలో 251 మంది విద్యార్థులకు వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగాలు లభించాయి. వాగ్ధేవి కళాశాల మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన జాబ్‌మేళాలో టెక్‌మహీంద్ర, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, అరబిందో ఫార్మా, ప్రిసైజ్ గ్లోబల్ టెక్నాలజీస్, టీవీఎస్, రాచంఫార్మా వంటి పది కంపెనీలు ప్రాంగణ ఎంపికలను నిర్వహించాయి. 600 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 251 మందికి ఉద్యోగాలు లభించాయని ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ఐటిఐ, ఇంటర్, డిప్లమో, డిగ్రీ ఫైనల్‌ఇయర్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు శిక్షణకు డిగ్రీ పూర్తి కాగానే హాజరు కావాలన్నారు. ఏడాదికి రూ.1.80 లక్షల నుండి రూ.2.80 లక్షల వరకు వేతనాలు లభిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో డైరెక్టర్లు రామకోటేశ్వరరావు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్, ఒగూరి నాగేశ్వరరావు, సురేష్‌బాబు, కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు, ఛార్జీలు తగ్గించాలని బిజెపి ఆందోళన

నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవిశంకర్, కృష్ణమోహన్, కామినేని హనుమంతరావు, చిరుమామిళ్ళ ఆదినారాయణ, అమ్మ జిలానీ, ఇత్తడి కిరణ్, అంజనారెడ్డి, అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, శ్రీనివాస రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ అధికారులకు ఈ మేరకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ సర్‌ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపడం సరికాదన్నారు. విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రం తక్కువ ధరకే విద్యుత్‌ను అందిస్తుందన్నారు. సర్ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్‌శాఖ వినియోగదారులపై అధిక భారాలు మోపుతుందన్నారు. మీటర్ రీడింగ్‌లు సకాలంలో తీయకపోవడం వలన విద్యుత్ ఛార్జీల స్లాబ్‌లు మారిపోయి అత్యధికంగా ఛార్జీల పేరులో బిల్లులు వస్తున్నాయన్నారు. ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను వారు కోరారు.



## కెరిడ్జి పాఠశాలలో రోబోటిక్ వర్క్‌షాప్

నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : కెరిడ్జి అంతర్జాతీయ పాఠశాలలో శనివారం రోబోటిక్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, అకడమిక్ డైరెక్టర్ వాసిరెడ్డి రవిశంకర్, ప్రిన్సిపాల్ మల్లేశ్వరి, ట్రైనర్స్ సునిత్ ఈ సందర్భంగా మాట్లాడారు. మొదటి రోజులో భాగంగా విద్యార్థులు అనేక ప్రాంతాల నుండి వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన కల్పించామన్నారు. అదే విధంగా వాటి వలన భవిష్యత్తు ఎలా ఉంటుందో ప్రాక్టికల్‌గా తెలియజేశారు. రోబోటిక్స్‌ను తయారు చేసే విధానం గురించి ప్రత్యక్షంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహనతో పాటు రోబోల తయారీపై అవగాహన కల్పించారు.

## ఈశ్వర్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, కార్యదర్శి కరీమ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. క్రైస్తవ మత పెద్దలు జాన్ మిల్టన్ ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు కారణజన్ముడని తెలిపారు. ఆయన జన్మదినాన్ని ప్రజలు అంతర్జాతీయంగా క్రిస్మస్‌గా జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. ప్రపంచానికి ప్రేమ, శాంతి, కరుణ వంటి వాటిని ఏసుక్రీస్తు అందజేశారన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలకు, పేదలకు నూతన వస్త్రాలను అందజేశారు.

## జాతీయ గణిత దినోత్సవం

నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త : జాతీయ గణిత దినోత్సవ వేడుకలను స్థానిక హార్డ్ మహిళా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, ణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గణిత మేళా, వ్రాత పరీక్ష, క్విజ్ పోటీలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కె.వేణుగోపాలరావు, శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొత్తం 26 పాఠశాలల నుండి జట్లు పాల్గొన్నాయి. జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎంఎస్ఆర్‌కె ప్రసాద్, దుర్గాప్రసాద్, పి.వి.ఎస్.ఎస్.ప్రసాద్, శ్రీనివాసరావు, బి.ఎం.సుభాని, గోవిందరాజులు, వెంకటప్రసాద్, జెక్కిరెడ్డి, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారైపై దాష్టీకం దారుణం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,డిసెంబర్23,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కార్యకర్త యష్ పట్ల సిఐడి వ్యవహరించిన వైఖరిని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రంగా ఖండించారు. శనివారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న తల్లి ని పరామర్శించేందుకు అమెరికా నుంచి వచ్చిన టిడిపి కార్యకర్త బొద్దులూరి యష్ పై సిఐడి పోలీసులు దాష్టికం ఏమిటి అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. సిఐడి పోలీసుల తీరు వైకాపా కార్యకర్తలకంటే దారుణంగా ఉందని అన్నారు. వైకాపా ప్రైవేటు సైన్యంలా సిఐడి వ్యవహరిస్తోంది అని ప్రత్తిపాటి విరుచుకుపడ్డారు. వైకాపా ప్రభుత్వాన్ని, జగన్ వైఫల్యాలను ప్రశ్నించడమే నేరమా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడితే వెంటాడి అరెస్ట్ చేస్తారా అంటూ సిఐడి తీరును నిలదీశారు. అరెస్ట్‌కు ముందు తప్పకుండా 41ఎనోటీసులు ఇవ్వాలని కోర్టులు పదేపదే చెబుతున్నా సిఐడికి పట్టదా అని మండిపడ్డారు. ప్రశ్నించేవారి గొంతు నొక్కడమే లక్ష్యంగా సిఐడి పనిచేస్తోందన్నారు. ఎవరు గొంతెత్తినా భయభ్రాంతులకు గురిచేయడమే లక్ష్యంగా సిఐడి పనిచేస్తుందని ప్రత్తిపాటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ సేవలో తరించాలి అనుకుంటే సిఐడి అధికారులు వైకాపా కండువాలు కప్పుకోవాలని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. అక్రమ అరెస్ట్‌ల విషయంలో కోర్టులో సిఐడి పోలీసులకు తలబొప్పి కట్టడం ఖాయమని ప్రత్తిపాటి తెలిపారు.



## 'దళిత క్రైస్తవులను అన్నివిధాలా దగా చేసిన జగన్ ప్రభుత్వం'

చిలకలూరిపేట,డిసెంబర్23,ప్రభాతవార్త: చంద్రన్న క్రిస్మస్‌కానుక సహా అనేక సంక్షేమ పథకాలతో చంద్రబాబు క్రైస్తవుల మేలుకోరితే, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ వారిని అన్నివిధాలుగా వారిని దగా చేశారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం రాత్రి టిడిపి ఆధ్వర్యంలో ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన సెమి క్రిస్మస్ వేడుకలలో ప్రత్తిపాటి పాలొన్నారు. అనంతరం టిడిపి ఎస్‌సి సెల్ నాయకులతో కలసి కేక్ కట్‌చేసి, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయంలో ఏటా క్రైస్తవ సోదరులు ఎంతో ఆనందోత్సాహలతో పండుగ చేసుకునేవారని, ఇప్పుడు జగన్ పాలనలో పథకాలు రద్దు సహా వాళ్లకు మిగిలింది కష్టాలు కన్నీళ్లే నని ప్రత్తిపాటి తెలిపారు. అనంతరం జనసేన నాయకుడు తోట రాజారమేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోనే ప్రజా వ్యతిరేకపాలన త్వరలోనే అంతమవుతందని, నేడు జనసేన తెలుగుదేశం పార్టీల కలయికతో రాష్ట్రం మళ్లి అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు. క్రైస్తవ సోదరులందరికి తోట రాజారమేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాస్టర్లు, ఎస్‌సిసెల్ నాయకులు, క్రిస్టియన్ సెల్ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న టిడిపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన సెమీక్రిస్మస్ వేడుకల్లో ప్రత్తిపాటి

నాదెండ్ల,డిసెంబర్23,ప్రభాతవార్త: జనసేన ఆధ్వర్యంలో మండలంలోని గణపవరం గ్రామంలో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకలలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎర్పాటుచేసిన క్రిస్మస్‌కేక్‌ను ప్రత్తిపాటి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, జనసేన నాయకులు కలసి కట్‌చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని జనసేన నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో నిజంగా తమకు మేలు చేసిన పాలకుడెవరో క్రైస్తవులు గుర్తిస్తున్నారని తెలిపారు. క్రైస్తవుల ఆస్తులను కూడా వదలటంలేదని, వారి హక్కులకు కనీస రక్షణ లేకుండా చేశారని ధ్వజమెత్తారు. టిడిపి, జనసేన ప్రభుత్వం రాగానే వారు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు.

## 4 నెలల్లోనే రాష్ట్రానికి పీడ విరగడ కాబోతుంది



చిలకలూరిపేట,డిసెంబర్23,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలు ఈ ఏప్రిల్‌లోనే రానున్నాయని ఎన్నికల అనంతరం జగన్‌పీడ రాష్ట్రానికి విరగడ కాబోతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆమేరకు ఎన్నికలు సంఘంకూడా కసరత్తు ప్రారంభించింది అని తెలిపారు. అందుకే రానున్న ఈ నాలుగు నెలలు రాష్ట్రం, రాష్ట్ర భవిష్యత్‌రీత్యా చాలా కీలకం అని అన్నారు. పార్టీ విజయం కోసం కార్యకర్తలంతా సమిష్టికృషితో పనిచేయాలని పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తేనే మహిళాభి వృద్ధి సాధ్యమవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. శనివారం మండలంలోని పసుమర్రు గ్రామానికి చెందిన మహిళ వాలంటీర్ షేక్ ఇంతియాబేగం, బీసి నాయకురాలు మురికిపూడి జ్యోతి చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో టిడిపి కండువా కప్పుకున్నారు. వీరికి ప్రత్తిపాటి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు.

## 'త్వరలోనే ప్రజలందరికీ మంచిరోజులు'



చిలకలూరిపేట,డిసెంబర్23,ప్రభాతవార్త: రాష్ట్రానికి తెలుగుదేశం పాలనతో త్వరలోనే మంచిరోజులు రానున్నాయని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. వైకుంఠ ఏకాదశి పండుగ పర్వదినం పురస్కరించుకొని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉన్న శ్రీ పద్మావతిగోధా సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారదర్శనం చేసుకున్నారు. అనంతరం దేవస్థానంలో ప్రత్తిపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణుమూర్తి చల్లని చూపులతో రాష్ట్రంలో జగనాసుర పాలనకు అంతం పలకవలసిన తరుణం ఆసన్నమైందన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్తిపాటికి వేధాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందచేశారు.

## జాతీయ అథ్లెటిక్ పోటీలకు ఏయంజి విద్యార్థి ఎంపిక



చిలకలూరిపేట,డిసెంబర్23,ప్రభాతవార్త: జాతీయ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఏయంజికి చెందిన పి సాంబశివరావు ఎంపికయ్యారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సాంబశివరావు నరసరావుపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో పాల్గొని అండర్19 విభాగంలో పోల్‌వాల్ట్ ఈవెంట్‌లో రజిత పతకాన్ని సాదించారు. ఈ నెల 26నుంచి 30వ తేది వరకు మహరాష్ట్రలోని చంద్రపూర్‌లో జరగనున్న జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలకు సాంబశివరావు ఎంపికయ్యారు. కాగా శనివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సాంబశివరావును ఏయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి, బోర్డు సభ్యులు సాంబయ్య, మోజెస్, పల్నాడుజిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృపాదానం, పిఈటిలు రాజు, రాజేష్‌లు అభినందించారు.

## వైకుంఠ ఏకాదశి సందర్బంగా ప్రత్యేకపూజలు

చిలకలూరిపేట,డిసెంబర్23,ప్రభాతవార్త: ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పట్టణంలో పలు దేవాలయాలలో ఉత్తర ద్వారం





ద్వారా ప్రవేశించి స్వామివారిని దర్శనం చేసుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. శనివారం కొమరవల్లిపాడులో వేంచేసియున్న శ్రీ భూనీల రాజ్యలక్ష్మి సమేత లక్ష్మి నృసింహస్వామి వారిని ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకున్నారు. ఆలయకమిటి సభ్యులు, ఆలయ ఈఓ సాయిబాబు, అర్చకులు పెద్దింటి భావ న్నారాయణాచార్యులు మల్లెల రాజేష్‌నాయుడుకు స్వాగతం పలికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు 25వ వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి, ఇన్‌చార్జి సురేష్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా మెయిన్‌బజార్‌లోని శ్రీ సీతారామస్వామి దేవస్ధానంలో ఉత్తర ద్వారంలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ ఆలపాటి వెంక ట్రావు, పద్మావతి దంపతులు, అర్చకులు రాజేష్‌నాయుడుకి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందచేశారు. అదేవిధంగా అర్యవైశ్య కళ్యాణమండపలో ఉన్న శ్రీ పదా ్మవతిగోదా సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్తర ద్వారంగా సా ్వమిని దర్శించుకున్నారు. రాజేష్‌నాయుడుకు ఆలయకమిటి సభ్యులు పొట్టి శ్రీరాములు, కోట కృష్ణుడు, పెన్నా సాంబశివరావు, చిలకా రామలింగేశ్వరావులు స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందచేశారు

## 900మందికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

అమర్తలూరు, డిసెంబర్ 23, ప్రభాత వార్త : పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం, సిఎం జగన్మోహనరెడ్డి ఆరోగ్యశ్రీ స్మార్టు కార్డులను ఏర్పాటు చేశారని సర్పంచ్ దేవరకొండ రాము తెలిపారు. స్థానిక సచివాలయం 1లో సర్పంచ్ రాము ఆధ్వర్యంలో 900మంది పేదలకు ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ చేతుల మీదుగా ఆరోగ్యశ్రీ స్మార్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏసుబాబు, కార్యదర్శి వెంకట కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భావదేవుని దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

పొన్నూరు, డిసెంబరు 23,ప్రభాతవార్త: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వర్ణపురి పట్టణ, పరిసర ప్రాంతాల భక్తులు శనివారం పెద్ద ఎత్తున స్వామి, అమ్మవార్లను దర్శించుకొనేందుకు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. ముక్కోటి పర్వదినాని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకొంటే



సర్వసుఖాలు కలుగుతాయని, భగవంతుని కరుణా కటాక్షాలు మెండుగా ఉంటాయన్న విశ్వాసంతో వేకువ జాము నుంచే పెద్ద ఎత్తున దేవాలయానికి క్యూ కట్టారు. ముక్కోటి రోజున శ్రీ మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగువచ్చి భక్తులకు దర్శనమిస్తాడని పురాణాల ద్వారా ప్రమాణం. అందువల్లే దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చిందని అర్చకస్వామి చెప్పారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమన్నారు.మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం. అందుకోసమే భక్తులు వేకువ జామునే నిద్రలేని తలంటు స్నానాలు ఆచరించి, నూతన సాంప్రదాయ వస్త్రాలు ధరించి దేవాలయాలకు వచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. దేవాలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమీషనర్ ఆర్.రవణమ్మ నేతృత్వంలో ఏర్పాట్లు చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ యువశక్తితోనే సాధ్యం

పొన్నూరు, డిసెంబరు 23,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే యువశక్తిలో వచ్చే మార్పుతోనే సాధ్యమవుతుందని తెనాలి డివిజన్ ఆర్టీవో కె.ప్రసాద్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం విజ్ఞాన్స్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో రహదారి భద్రత–జీవితానికే రక్ష అనే అంశంపై విద్యార్థులకు అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీవో కె.ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని, అయితే రోడ్డు



ప్రమాదాల బారిన పడి చనిపోయేవారిలో ఎక్కువ మంది యువతే ఉన్నారన్నారు. మరో ముఖ్య అతిథి తెనాలి డివిజన్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.రాఘవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, వర్సిటీ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## సమాన వేతనం ఇవ్వాల్సిందే

పొన్నూరు, డిసెంబరు 23,ప్రభాతవార్త: సమాన పనికి సమానవేతనం ఇవ్వాల్సిందేనని ఎఐటియుసి నాయకులు ఆరేటి రామారావు, పుప్పాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం



ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల శిబిరాన్ని వారు సందర్శించి మద్దతు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. 62సంవత్సరాలకు రిటైర్ సర్వీసుతోపాటు బినిఫిట్స్ కింద రూ.ఐదు లక్షలు ఇచ్చి, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్‌వాడీ బిల్డింగుల అదెద బకాయిలు చెల్లించాలన్నారు. సీఎం జగన్ తెలంగాణా కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పారని, ఇచ్చిన మాటను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు, సిపిఐఎంఎల్ నాయకుడు గోగినేని పరశురామయ్య, గుంటూరు ఏడుకొండలు, సుకన్య, పి.డి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు శంఖుతో తీర్థ గోష్ఠి

పొన్నూరు, డిసెంబరు 23,ప్రభాతవార్త: పట్టణంలోని నేతాజీనగర్ శ్రీ కోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు స్వర్ణ శంఖుతో తీర్థ గోష్ఠి నిర్వహించారు. ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో స్వామివారు, అమ్మవార్లు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముక్కోటి ఏకాదశి రోజున పూర్తిగా ఉపవాసం ఉంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో భక్తులు ఉపవాస దీక్షలు చేశారు. భక్తులకు దేవాలయంలో బంగారు శంఖుతో తులసి



తీర్థాన్ని అందజేశారు. దైవానికి దగ్గరవాలనేది ఉపవాసంలోని ఆశయమని అర్చకస్వామి చెప్పారు. ముక్కోటి ఏకాదశి రోజున నిష్ఠతో పూజా నియమాలు ఆచరించేవారికి పుణ్యఫలముతో పాటు కార్యానుసిద్ధి చేకూరుతుందన్నారు. ముల్లోకాలను నడిపించే విష్ణుమూర్తిని ముక్కోటి ఏకాదశి రోజున స్తుతించేవారికి మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. దేవాలయాన్ని రంగు రంగుల తోరణాలతో, అరటి బోదెలతో, విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం కమిటి కార్యదర్శి పోతన శ్రీనివాసరావు ఏర్పాట్లు చేశారు.

## ఈక్రాప్‌తో సంబంధం లేకుండా నష్టపరిహారం అందించాలి

పొన్నూరు, డిసెంబరు 23,ప్రభాతవార్త: తుఫాను కారణంగా దెబ్బతిన్న రైతులకు ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా నష్టపరిహారాన్ని చెల్లించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని శనివారం సందర్శించారు. రైతు భరోసా



కేంద్రం పరిధిలో ఎంత మందికి ఈ క్రాప్ బుకింగ్ చేశారు. దెబ్బతిన్న పంటలను ఏ విధంగా నమోదు చేశారు. నమోదుకు ఏయే అంశాలను పరిగణలోనికి తీసుకున్నారన్న విషయాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు శివయ్య, మున్నంగి సుబ్బారెడ్డి, మల్లంపాటి శ్రీనివాస్, తాండవకృష్ణ, శివశంకరప్రసాద్, సురేష్,బుల్లి ఆంజనేయులు, పాల్గొన్నారు.

## న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి


కొల్లిపర, డిసెంబరు 23,ప్రభాతవార్త: అంగన్‌వాడీల న్యాయపరమైన కోర్కెలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించే విధంగా ఆలోచన చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివసాంబిరెడ్డి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి సంఘీభావం




తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో ప్రభుత్వం వెనుకడుగు వేయడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే అంగన్‌వాడీలను చర్చలకు పిలిచి, సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు కోటా చంద్రశేఖర్, మండలస్థాయినాయకులు నిర్మలజ్యోతి, సీతమ్మ, డి.శివపార్వతి, ఆదిలక్ష్మి, గుంటూరు స్వర్ణలత, మాధవిలత తదితరులున్నారు.

## ముక్కోటితో పోటెత్తిన దేవాలయాలు

పొన్నూరు, డిసెంబరు 23,ప్రభాతవార్త: మండల పరిధిలోని పలు వైష్ణవాలయాలు ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులతో పోటెత్తాయి. భక్తులు తెల్లవారు జామునే తలంటు స్నానాలు ఆచరించి నూతన సాంప్రదా వస్త్రాలు ధరించి దేవాలయాలకు వచ్చారు. మండలంలోని వల్లభాపురం, మున్నంగి, చివలూరు, అత్తోట, తూములూరు తదితర గ్రామాల్లో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారు





భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోవడం ద్వారా మోక్షం సిద్దిస్తుందని భక్తుల విశ్వాసం. భక్తుల సంఖ్యకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయడంలో అధికారులు ముందుచూపుతో వ్యవహరించారు. కార్యనిర్వహణాధికారి కోటిరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. పర్వదినాన్ని పురస్కరించుకొని భజన కాలక్షేపాలు, కోలాటాలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వివిధ దేవాలయాల ఆధ్వర్యంలో గ్రామోత్సవాలు జరిగాయి.

# బాపట్ల జిల్లా వార్త



## దగ్గుమల్లివారిపాలెంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

బాపట్ల,డిసెంబర్21,ప్రభాతవార్త : నిన్ను వలె నీ పొరుగువారినిప్రేమించాలనే యేసు క్రీస్తు సూక్తిని ప్రతి ఒక్కరు అచరించాలని ఆ ం ధ్రప్రదేశ్ సమాచార హక్కు కమీషనర్ శామ్యూల్ .జోనాతన్ తెలిపారు..పట్టణంలోని దగ్గుమల్లివారిపాలెంలో క్రీస్మస్ పండుగను పురస్కరించుకుని సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో బాగంగా మన పల్లె మన కుటుంబం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సమాచార హక్కు చట్ ్టం కమీషనర్ జోనాతన్ మాట్లాడుతూ యేసు క్రీస్తు అందరివాడన్నారు.యువత కష్టపడి చదువుకుని అభివృద్ధి పధంలో



నడవాలన్నారు.అనంతరం వివిధ రంగాలో ప్రతిభ కనపర్చిన ప్రతిభావంతులకు పూలమాలలు,దుశ్శాలువాలు,మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర సమాచార హక్కుచట ్టం కమీషనర్ శామూ ్యల్ జోనాతన్,విద్యారంగంలో విద్యార్ధులకు వినూత్న పద్దతిలోవిద్యాభోదన చేస్తూ జిల్లా స్ధాయిలో రెండుసారు,రాష్ట్ర స్ధాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సాధించిన యాతం సౌజన ్య,క్రీడారంగంలో శామూ ్యల్‌ట్రైమ్స్,స్విమింగ్‌లో జోగి సుహాస్‌అనంద్,ప్రియాన్ అనంద్,వైద్య రంగంలో బిళ్ళామౌనికలను ఘనంగా సన్మానించారు.అనంతరం దగ్గుమల్లివారి పాలెం పెద్దలు,యూత్ అధ్వర్యంలో ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వాల్టర్,వైసిపి సీనియర్ నాయకులు దగ్గుమల్లి జోసఫ్ కేనడీ,సంఘ పెద్దలు పెరికల జోసఫ్,యాతం బాబూరావు,గుండాల విజయ్‌దేవిడ్‌రాజ్,జోగి ప్రభుదేవ,గుండాల సాల ్మన్‌రాజు,బిళ్లా స్టాన్లీ,జగ్గుబాబు,యాతంరత్నరాజు,పాస్టర్

## ఘనంగా ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలు

పొన్నూరు, డిసెంబరు 23,ప్రభాతవార్త: టౌన్, రూరల్ యునైటెడ్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం అత్యంత ఘనగా జరిగాయి. ప్రపంచ శాంతి స్వరూపుడు యేసుక్రీస్తు అని రాష్ట్ర బిజి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు అన్నారు. యేసు అనగా రక్షకుడని,



పాపులను రక్షించుటకు బాధలు కష్టాలు పడుతున్న వారికి నెమ్మది కలుగజేయుటకు సృష్టికర్తయైన యేసుక్రీస్తు మానవుని రూపంలో ఈ లోకంలో జన్మించారని చెప్పారు. అర్బన్ సిఐ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి వ్యక్తి యేసుక్రీస్తు జీవితం ఆదర్శంగా తీసుకొని ఆయన వాక్యానుసారం నడుచుకొన్నట్లయితే అదే నిజమైన క్రిస్మస్ అని చెప్పారు.తొలుత క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కీర్తి హాస్పటల్ డాక్టర్ శివకుమార్, డాక్టర్ కీర్తి, ప్రముఖ సీనియర్ లాయర్ విఠల్ ప్రసాద్, మండలంలోని 30 గ్రామాల దైవ సేవకులు, ఏపిస్కూల్ డైరెక్టర్ అనీల్, ఎపి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ముస్లీం నాయకులు సఫూర్, జాక్ బ్రదర్ దైవ సందేశం అందించారు. ఫెలోషిప్ ప్రెసిడెంట్ గాబ్రియేలు ఆధ్వర్యంలో ఈ క్రిస్మస్ వేడుకలు జరిగాయి.

## సగర సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణీ

మంగళగిరి,డిసెంబర్ 23,ప్రభాతవార్త : స్థా ్ధనిక శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో వైకుంఠ ముక్కోటీ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం భగీరథ ట్రస్ట్,గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం భక్తులకు ప్రసాదాలుగా పులిహోర,కేసరి,దద్దోజనం పంపిణీచేశారు. ముఖ్యఅతిధులుగా మురుగుడు హనుమంతరావు,వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి హాజరై ప్రసాదాల పంపిణీ ప్రారంభించారు.అనంతరం వారు మాటా ్లడుతూ ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో సగర సంఘం నాయకులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పందేటి సాంబశివరావు,నాయకులు జుత్తు ఏడుకొండలు,కర్నాటి శివ సత్యనారాయణ,కగ్గా శ్రీను,గండికోట అచ్చయ్య,కలవకొల్లు గోపి బాబు,నక్కా మహేష్,గండికోట రాజారావు,కటారి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బిసీ సంక్షేమ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ ప్రసాదం పంపిణీ



మంగళగిరి,డిసెంబర్ 23,ప్రభాతవార్త : ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీలక్ష్మీనర సింహాస్వామి శంఖుతీర్థం,దర ్శనానికి విచ్చేసే భక్తులందరికీ విజయ హెల్త్ కేర్ ట్రస్ట్,బిసీ సంక్షేమ సంఘం సంయుక్తాధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ హెల్త్ కేర్ ట్రస్టు సభ్యులు పారేపల్లి మహేష్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్,మాట్లాడుతూ భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల స్వామివారి దర్శనానికి ఎక్కువ సమయం పడుతుందని మార్గమధ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లో వచే ్చ భక్తులకు మజ్జిగ ప్రసాదాన్ని ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు చెంచురెడ్డి,ఆలా శివాజీ,తిరువీధుల కిరణ్,గొడ్డెలగల జయలక్ష్మి,ప్రసాదు కాటూరి శ్యామ్,పామర్తి ప్రజ్వల్,ట్రస్టు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


## వాలీబాల్ కిట్లు పంపిణీ



కొల్లూరు, డిసెంబర్ 23, ప్రభాత వార్త : నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో వాలీబాల్ క్రీడాకారులకు గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లు, జెర్సీలు గ్రేస్ ఫౌండేషన్ ఛైర్మన్ షాలెంరాజు పంపిణీ చేశారు. శనివారం సాయంత్రం వేమూరు మెయిన్‌రోడ్డులో బాబు జగజ్జీవన్‌రావు యూత్ క్రీడాకారులకు జెర్సీలు, వాలీబాల్ కిట్లను గ్రేస్ ఫౌండేషన్ ఛైర్మన్ కైతేపల్లి షాలెంరాజు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు ప్రోత్సహించే విషయంలో గ్రేస్ ఫౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బాబు జగజ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రీడాకారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు సురేష్, అనిల్, పెద్దలు, బుల్లా కోటేశ్వరరావు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యావనరుల కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

అమర్తలూరు, డిసెంబర్ 22, ప్రభాత వార్త : ఏసుక్రీస్తు బోదించిన శాంతి ప్రేమ తత్వాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక మండల విద్యావనరుల



కేంద్రంలో శనివారం ఇన్‌చార్జి ఎంఈవో ఉయ్యూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపిడివో షేక్ మహబూబ్ సుభాని, తహశీల్దార్ పి.మెహర్‌కుమార్, ఎపిఎం ఎస్‌పి రాంబాబు, ఇఓపిఆర్‌డి జి.నరసింహారావు, ఎంఈవో 2 కనపాల రమేష్‌బాబు, హైస్కూల్ హెచ్‌ఎం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ విద్యా విధానాన్ని ప్రతిష్టాకంగా అమలు చేస్తున్న వెస్ట్‌బెర్రీ

తెనాలి, డిసెంబర్ 23, ప్రభాత వార్త : సీబీఎస్ఈ విద్య విధానాన్ని తెనాలిలో వెస్ట్ బెర్రీ పటిష్టమైన కార్యచరణతో అమలు చేసు ్తందని, సీబీఎస్సీ రీజనల్ ఆఫీసర్ శేఖర్‌చంద్ర అన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని వెస్ట్ బెర్రీ



పాఠశాలలో 13వ ఆరోమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన శేఖరచంద్ర మాట్లాడుతూ నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా సీబీఎస్ఈ విద్యా విధానాన్ని పటిష్టంగా ముందుకు తీసుకువెళుతున్న వెస్ట్ బెర్రీ పాఠశాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రుల కార్యచరణపైపలు సూచనలు చేశారు. జేఎండి ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ పాఠశాల పురోగతి ఏ ఒక్కరిపైన ఆధారపడి లేదని విద్యార్థులు తల్లిదండ్రులు అధ్యాపక బృందం సమన్వయంతో సాధ్యమన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యతను విపులీకరించారు. పోయే కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎటువంటి మార్పులు చేయనుందో వివరించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలు పండుగలు ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వెస్ట్ బెర్రీ ప్రధానోపాధ్యాయులు టివి సుబ్రమణ్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## 6నుండి శ్రీచండీ సహిత హనుమదీశ్వర మహాయజ్ఞం

తెనాలి, డిసెంబర్ 23, ప్రభాత వార్త : ఆధ్యాత్మిక చింతనలో ప్రాధాన్యతను చాటుతూ నూతన సంవత్సరంలో జనవరి ఆరవ తేది నుండి 12వ తేది వరకు శ్రీ చండీ సహిత హనుమదీశ్వర మహా యజ్ఞాన్ని సప్తహ దీక్షగా 12వ తేది వరకు నిర్వహించనున్నట్లు ప్రోగ్రామ్ కన్వీనర్ వుప్పల వరదరాజులు పేర్కొన్నారు. శనివారం



స్థానిక బోస్‌రోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో శ్రీచండి సహిత హనుమదీవ్వర మహాయజ్ఞసప్త కార్యక్రమాలను వివరించారు. తొలుత శ్రీవాసవి అమ్మవారికి, పవన సుత హనుమాన్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార బ్రోచర్లను ఆవిష్కరించారు. వుప్పల వరదరాజులు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం సర్వజనుల హితం కోరుతూ శ్రీచండీ సహిత హనుమదీశ్వర మహాయజ్ఞ ం, శ్రీవాసవి మా సన్నిధానంలో జనవరి 6వ తేదిన విశేషంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మశ్రీ శ్రీరేలంగి ఫణికుమార్‌శర్మ పర్యవేక్షణలో కార్యక్రమాలు సప్తహ దీక్షగా కొనసాగుతాయన్నారు. దేవాదాయ, దర్మదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ ,ఆర్యవైశ్య సంఘాల కన్వీనర్ మద్దాలి శేషాచలం , మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ మాట్లాడుతూ విశేషమైన మహాయజ్ఞం ప్రారంభంలో5న సాయంత్రం మార్కెట్ సెంటర్ నుండి వాసవి మాత ఆలయం వరకు శోభాయాత్ర ఉంటుందన్నారు. భాస్కరుని శ్రీనివాసరావు, సాయి హరేరామ్, కొల్లా గురునాధ గుప్తా, భాస్కరుని లక్ష్మీనారాయణ, చుండూరు సాయి, విజయ్‌కుమార్, శివప్రసాద్, బ్రాహ్మణ పరిషత్ ప్రధాన కార్యదర్శి పోతావఝుల పురుషోత్తమశర్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధితో కూడిన సంక్షేమం ద్వారానే అందరి భవిష్యత్తు బాగుంటుంది : ఆలపాటి రాజా

తెనాలి, డిసెంబర్ 23, ప్రభాత వార్త : అభివృద్ధితో కూడిన సంక్షేమం వల్లనే రాష్ట్రంలో అందరి భవిష్యత్తు బాగుంటుందని అటువంటి పరిపాలనకు మీ అందరి ఆశీస్సులు కావాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా ఫాస్టర్స్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఫాస్టర్ మల్లవరపు విజయ్‌కుమార్



అధ్యక్షతన జరిగిన ఫాస్టర్స్ సెమీ క్రిస్మస్ వేడుకలు ముఖ్య అతిధిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొనగా రాష్ట్ర టిడిపి అదికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ఆత్మీయ అతిధిగా పాల్గొని ఫాస్టర్లకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు కారుమూరి జక్రయ్య, జె.ప్రభుదాస్, ఫాదర్ సెల్వ సబ్బినేని, యబ్బెజు, పాల్‌రాజ్, బాబురావు, పౌలేస్, సుమన్, పార్టీ నేతలు తాడిబోయిన హరిప్రసాద్, కేశన కోటేశ్వరరావు, చిన్ని కోటిరెడ్డి, శాఖమూరి చిన్న, కంచర్ల ఏడుకొండలు, కౌన్సిలర్ బోయపాటి అరుణ, దేవినేని రమాదేవి, పరుచూరి మ్య, కొండా రమాదేవి, జొన్నకూటి సుధ, కొమ్మూరి వెంకటేశ్వర్లు, శ్యామ్, నలుకుర్తి రమేష్, పినపాటి రవి, రాజేంద్రప్రసాద్, మొవ్వా దేవిడ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శన సేవకు పోటెత్తిన భక్తజనం

తెనాలి, డిసెంబర్ 23, ప్రభాత వార్త : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం వివిధ ఆలయాలలో భక్తజనం పోటెత్తారు. శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వైకుంఠపురం నందు ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబు, ఆలయ సహాయ కమీషనర్ ఎం.తిమ్మానాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షణలో ఉత్తర ద్వార దర్శన





సేవకు భారీగా ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో భక్తులు విశేషంగా తెల్లవారు ఝూమున నాలుగు గంటల 30నిమిషాల నుండి స్వామివారిని ఉత్తర ద్వారంలో దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వీలుగా ఆలయ ప్రాంగణంలో పటిష్టమైన ఏర్పాట్లు చేయడం, దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి భోజన సదుపాయం కూడా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని తరించారు. అదే విధంగా అమరావతి ప్లాట్స్‌లోని గోదా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శన సేవలకు భక్తులు విశేషంగా హాజరయ్యారు. గాంధీచౌక్‌లోని గోవర్ధనస్వామి ఆలయం, నాజరుపేటలోని నరసింహాస్వామి ఆలయం, బోసురోడ్డులోని చిట్టి ఆంజనేయస్వామి గుడి, శ్రీరామ మందిరం, బాలాజీరావుపేట అయ్యప్పపురంలో కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఉత్తర ద్వార దర్శన సేవకు భక్తులు అశేష సంఖ్యలో హాజరయ్యారు. వివిధ కూడళ్ళలోని వైష్ణవ మందిరాల్లో ఉత్తర ద్వార దర్శన సేవలకు తగు ప్రాధాన్యం కల్పించారు. అదే విధంగా అంగలకుదురు గ్రామంలో ఉత్తర ద్వార దర్శన సేవ అనంతరం స్వామివారి ఊరేగింపు కార్యక్రమం గ్రామోత్సవం నిర్వహించారు. గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, గ్రామ ఉప సర్పంచ్‌కనగాల నాగభూషణం, గ్రామంలోని భక్తులు ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. ముకో ్కటి పర్వదిన శోభతో ఆలయాలను విశేష విద్యుత్ దీప అలంకారములతో తీర్చిదిద్దారు. శ్రీమన్నారాయణ నామస్మరణతో భక్తులు తరలించారు.

## మెరుగైన సేవలకు సహకారం చేస్తున్నాం

తెనాలి, డిసెంబర్ 23, ప్రభాత వార్త : పటిష్టమైన ప్రణాళిక ద్వారానే 2023వ సంవత్సరంలో మెరుగైన సేవా కార్యక్రమాలను అర్హులైన వారికి చేరవు చేయ గలిగామని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు పావులూరి రాంబాబు అన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని



పురస్కరించుకుని శనివారం సంస్థ కార్యాలయంలో 2024సంవత్సరం పంచాంగంతో కూడిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రానున్న సంవత్సరానికి చేటప్టే కార్యక్రమాలకు సంబంధించి ఒక అజెండా రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. తొలిసారిగా సంస్థ తరపున క్యాలెండర్ ఆవిష్కరించడం ద్వారా సంస్థ బాధ్యత మరింత పెరిగిందన్నారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి కెవెల్ జగదీశ్వరాంబ, ఈదర వెంకట పూర్ణచంద్, కన్నెగంటి మురళీకృష్ణ, డాక్టర్ దూళిపాళ రవీంద్రనాథ్, డాక్టర్ డి.మురళీకృష్ణ, ఈదర శ్రీనివాసరావు, జివి నారాయణ, గుమ్మడి సరోజిబాబు, ఆలపాటి కిరణ్, కల్లూరు వెంకటేశ్వరరావు, అర్జున, నరేష్‌కుమార్‌జైన్, రమేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ప్రజల్లో కాంగ్రెస్‌పై ఆశలు: డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: క్షేత్రస్థాయిలో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై ఆశలు పెరిగాయని ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి, ద్వారకాపురి, రేగులవరం తండా, లచ్చంబావి, అచ్చమ్మకుంట గ్రామాల్లో



ఆయన ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి రాహుల్‌గాంధీ, ఖర్గే సందేశాన్ని ప్రజలకు వివరించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 3 లక్షల రుణమాఫీ, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేస్తామని చెప్పారు. తెలంగాణ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వంగపాటి నాగరాజు, గాదె పుల్లారెడ్డి, చిమటా వెంకటేశ్వర్లు, షకీర్, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులపై దాడిని నిరసిస్తూ ర్యాలీ, ధర్నా

మాచర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలో ఈనెల 21వ తేదీన విలేకరులు ఆదివిష్ణు, పాటిబండ్ల కేశవ్‌పై అధికార పార్టీ మూకలు దాడి చేశారని నిరసిస్తూ శనివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో బైటాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఫ్యాక్షన్ మూకలు ప్రజలు భయభ్రాంతులను చేస్తూ పట్టణంలో అలజడి సృష్టిస్తుంటే విధి నిర్వహణలో ఉన్న విలేకరులు ఆయా సంఘటనలు చిత్రీకరిస్తుండగా దాడి చేయడం హేయమని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు భువన్, కన్వీనర్ మురళి మండిపడ్డారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ సభ్యుడు శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి నరసరాజు, పట్టణ గౌరవాధ్యక్షుడు మాగులూరి రాంబాబు, నియోజకవర్గ సెక్రటరీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



మాచర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి చందనాభిషేకం జరిపి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు బత్తినపాటి ఉమామహేశ్వరశర్మ, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## సత్యసాయి విద్యా విహార్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

మాచర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీసత్యసాయి విద్యా విహార్‌లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్‌కేబీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి,



జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు కేలం ఆదినారాయణలు హాజరయ్యారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ అక్కినేని అనిల్, ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యాన నమూనా పేపర్లు పంపిణీ

మాచర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలలో శనివారం ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యాన యూటీఎఫ్ రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్లను ఉచితంగా అందించారు. బుయ్యన ప్రగడ వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు పార్థసారథి (యూఎస్ఏ), కల్యాణ చక్రవర్తి (యూకే)లు ఆర్థికసాయంతో వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు జేవీకేఎస్ ప్రసాద్, డాక్టర్ రామకోటయ్య, చిన్ని సత్యనారాయణ, పఠాన్ నాగూర్‌వలి, శ్రీనివాసరాజు, కేశవరెడ్డి, సాగి శివనాగరాజు, హెచ్ఎంలు షకీనా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు సందేశం మానవాళికి ఆదర్శం: బ్రహ్మారెడ్డి

మాచర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: ప్రపంచ మానవాళికి క్రీస్తు సందేశం ఆదర్శనీయమని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలోని నరిశెట్టి కల్యాణ



మండపంలో శుక్రవారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ క్రీస్తు సందేశం ఆచరిస్తే కల్మషాలు, విభేదాలు లేని సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ తోటి వారితో ప్రేమ, దయ, జాలి కలిగి ఉండాలన్నారు. అనంతరం పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. పాస్టర్లు దైవ సందేశమందించి బ్రహ్మారెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మేకల దాను, సాతులూరి కుమార్, బొల్లెద్దుల ప్రకాష్‌బాబు, పేరువాల పుల్లారావు, మామిడి రవి, బాబు, వాసు, పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, జనసేన నేతలు నక్షత్రపు ప్రసాద్, పులి హరి, బూసా రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఎస్ఎఫ్ఐ వినతి



మాచర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: పట్టణంలోని ఎస్‌కేబీఆర్ కళాశాల క్రీడా ప్రాంగణం ఆక్రమణకు గురవుతుందని, రక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నేతలు శనివారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్‌కు వినతిపత్రం అందించారు. విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే క్రీడా ప్రాంగణాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజు, మండల కార్యదర్శి రాఘవేంద్ర, పట్టణ కార్యదర్శి చైతన్య జ్యోతిష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

గురజాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: ఈనెల 21వ తేదీన మాచర్ల లో విలేకరి ఆదివిష్ణుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ గురజాల మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు శనివారం ఆర్డీవో రమణకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. డీఎస్పీతో మాట్లాడి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేలా చూస్తానని ఆర్డీవో హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు షేక్ సైదా, అలరాజు, నాగుల్‌మీరా, యేచూరి మణిదీప్, కొత్తపల్లి శ్రీను, బండి రవి, నారాయణబట్ల సుబ్రహ్మణ్యం, దూదేకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కళ్లజోళ్లు పంపిణీ



గురజాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్, పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యాన పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గత నెల 19వ తేదీన కంటి శుక్లాల వైద్య శిబిరంలో ఎంపికై శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మరోమారు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోళ్లను ఉచితంగా అందించారు. డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ రుతుజ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి కల్యాణ్‌కు సన్మానం

మాచర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ఉప్పు సాయి కల్యాణ్ నూతనంగా ఎస్ఐగా ఎంపికయ్యారు. సాయికల్యాణ్ ఇంటర్మీడియట్ విద్యనభ్యసించిన పట్టణంలోని పల్నాడు కళాశాలలో



ఆయన్ను శనివారం దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులంతా లక్ష్యాలను ఏర్పరుచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ పఠాన్ నాగూర్‌వలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నూతలపాటి శివభాస్కర్, చిన్ని సత్యనారాయణ, సయ్యద్ రబ్బాని, అన్నంగి గురవయ్య, కొమెర కాశి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో కన్నా ప్రత్యేక పూజలు



సత్తెనపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని వడ్డవల్లిలో గల శ్రీ రామాలయం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కన్నాకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. రైల్వేస్టేషన్‌రోడ్డులో గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో కన్నా లక్ష్మీనారాయణ ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని సందర్శించుకొని పూజలు చేశారు. ఆలయ పూజారులు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కన్నాను ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, టిడిపి నేతలు ఉన్నారు.

**స్వర్ణ కవచ అలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరుడు...**

సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లిలోని మార్కెట్ సమీపంలోని శ్రీ రామాలయ, కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు స్వామివారు స్వర్ణ కవచ అలంకరణలో దర్శనమిచ్చారు. ఉత్తర ద్వార దర్శనంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నందిగామలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రాత:కాలం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని స్వామివారికి సహస్రనామార్చన అష్టోత్తర శతనామార్చన పురుష సూక్త శ్రీ సూక్తం మన్యుసూక్త సహిత విధానేన విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. గ్రామ ప్రజలు అన్య గ్రామ ప్రజలందరూ ఆనందానికి లోనయ్యారు. ప్రతి శనివారం స్వామివారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు.

## ఆడుదాం ఆంధ్రపై అవగాహన

సత్తెనపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి పట్టణంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గార్లపాడు బస్టాండ్ సెంటర్‌లో సచివాలయ ఉద్యోగులు, పురపాలకశాఖ అధికారులు, స్కూల్ పిల్లలు మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమం గురించి ప్రజలకు కమిషనర షమ్మీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో కనుల పండుగగా సెమీ క్రిస్మస్ వేడుకలు

సత్తెనపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో ఒకటైన ప్రగతి సిబిఎస్ఈ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథులుగా ప్రగతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ మక్కెన అచ్చయ్య, ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ మక్కెన



పద్మజ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మక్కెన అచ్చయ్య మాట్లాడుతూ ప్రతి ప్రాణి పట్ల దయా, కరుణ కలిగి ఉండాలన్నారు. ఇవన్నీ ఉన్నవాళ్లే మానవ జన్మకు పరిపూర్ణత చేకూరుస్తారన్నారు. చదువు ఒక్కటే జీవితాన్ని ఇస్తుందని, శత్రువుల పట్ల కూడా ప్రేమ కలిగి ఉండాలని, తల్లిదండ్రులను పూజించాలన్నారు. కార యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆదంషఫీ, సలీం, శ్రీకాంత్, శ్రీలత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఫోటో

## ఆడుదాం ఆంధ్ర .. సన్నాహక సమావేశం

సత్తెనపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి మండల పరిషత్ అధ్యక్షులు యలవర్తిపాటి షేక్.జైబున్ బీ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఒక పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న ఆలోచనతో క్రీడలు జరగనుండటం ముదావహం అని అన్నారు. ప్రజలందరూ ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఎంపిడిఓ జి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ సచివాలయం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో ఐదు రకాల ఆటల పోటీలు జరుగుతాయని, ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా క్రీడాకారులు పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారని వివరించారను. క్రీడలు శారీరక, మానసిక ఆనందానికి దోహదం చేస్తాయన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు, నోడల్ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీలో పలువురు చేరిక

సత్తెనపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : పట్టణంలోని కన్నా క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో దళిత సంఘాల నేతలు పార్టీలో చేరారు.



నియోజకవర్గంలోని అధికార వైకాపా నుండిజిల్లా మాజీ కార్యదర్శి తాళ్ళూరి రామారావు, ఎమ్మార్పీయస్ నియోజకవర్గ అధ్యక్షులు జంగాల శ్రీనివాస్, వైకాపా నాయకులు బందారు ఏలియా, మన్యం సాగర్, ముట్లూరు సురేష్, నందిగామ రాంబాబు, చాట్ల సాగర్, బందారు రాజు, జొన్నలగడ్డ జ్వాల నరహరి, కట్టమూరు ఏసురత్నం, మాధవ్, వేగా డిజిటల్ నూరుల్లా తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. పార్టీలో చేరిన వారికి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. తెలుగుదేశంపార్టీ గెలుపుకు కృషి చేయాలని కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.

## సెయింట్‌ఆన్స్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



క్రోసూరు, నవంబర్ 23 ప్రభాతవార్త : క్రోసూరు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ రజిత మాట్లాడుతూ పేదలక, అనాధలకు సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ అని తెలిపారు. అంతేకాకుండా ఫాదర్ కిషోర్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా క్రిస్మస్ తాత వేషధారణలో, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## వైకాపా నుంచి తెదేపాలోకి భారీ చేరికలు: జివి

వినుకొండ, డిసెంబర్23, ప్రభాతవార్త: రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్న వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పి బంగాళాఖాతంలో కలిపేందుకు రోజులు దగ్గరపడ్డాయని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. కొప్పుకొండ గ్రామం మాజీ సర్పంచ్ పసుపులేటి నరసింహారావు



ఆధ్వర్యంలో 150 కుటుంబాలు అధికార వైకాపా నుంచి తెదేపాలో చేరాయి. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు పార్టీలో చేరిన వారికి తెదేపా కండువాలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చేరిన వారిలో నీలగంగవరం వైకాపా ఎంపిటిసి శాలిబాయి, మాజీ సర్పంచ్ మద్దసాని నాసరయ్య, గణేశునిపాలెం, నీలగంగవరం, రామలింగాపురం గ్రామాలకు చెందిన పసుపులేని రామారావు, రాంబాబు, ఏడుకొండలు, గోవిందయ్య, కోలా బుజ్జయ్య, నూలీ నరసయ్య, గిరి నాగయ్య, సత్యనారాయణ, వెంకయ్య, చిన్న వెంకటేశ్వర్లు, అంజయ్య, యోమాను, చెంచయ్య, శ్రీను, చిరంజీవి, గోవిందు, ఆంజనేయులు, శ్రీకాంత్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. జీ.వీ మాట్లాడుతూ తెదేపా, జనసేన ఐక్యంగా ఉండి వైకాపా కుయుక్తులను ఎదుర్కోవాలన్నారు. అన్ని వర్గాలను మోసం చేసిన వైకాపాకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మాదినేని ఆంజనేయులు, ముత్తినేని ఏడుకొండలు, రామబ్రహ్మం, కాశిం, మక్కెన కొండలు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాతోనే అభివృద్ధి: ఎమ్మెల్యే బొల్లా

ఈపూరు, డిసెంబర్23, ప్రభాతవార్త: వైకాపాతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ



సచివాలయం భవనం, హెల్త్ సెంటర్, గోదామును ఎమ్మెలే య బొల్లా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున న ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చామని చెప్పారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడల్లో కారంపూడి విద్యార్థినుల ప్రతిభ

కారంపూడి, డిసెంబరు 23 ప్రభాతవార్త: యర్రగొండపాలెం ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలలో ఈ నెల 20వ తేదీ నుండి 22 వరకు జరిగిన 3వ జోన్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో కారంపూడి గిరిజన గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినులు సత్తా చాటారు. ఇందులో భాగంగా ఖోఖో ఆటలో జోనల్ లెవల్‌లో మొదటి స్థానం సాధించారు. అథ్లెటిక్స్ 100, 200 మీటర్లలో మొదటిస్థానం జె.హర్షిణి,



రెండో స్థానం ఆర్.ప్రమీల, 400 మీటర్లలో మొదటి స్థానం ఆర్.పవిత్ర, రెండోస్థానం బి.గంగోత్రి, 800 మీటర్లలో మొదటిస్థానం బి.గంగోత్రి, రెండోస్థానం ఆర్.పవిత్ర ఓవరాల్ ఛాంపియన్‌షిప్, ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వి.రమేష్‌బాబు, తోటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను, (పీఈటీ) వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రమీలని అభినందించారు.

## క్రీస్తు మార్గం ఆచరణీయం: బ్రహ్మారెడ్డి



కారంపూడి, డిసెంబరు 23 ప్రభాతవార్త: యేసుక్రీస్తు బోధించిన సన్మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు నడచిన మార్గం సన్మార్గమని అన్నారు. ప్రపంచానికి శాంతి బోధనలు చేసిన గొప్ప వ్యక్తి యేసుక్రీస్తు అని కొనియాడారు. శాంతి, సహనం, ఓర్పు అంటూ యేసుక్రీస్తు చెప్పిన మార్గంలోనే పూజ్య బాపూజీ స్వాతంత్ర్య పోరాటం చేశారన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దీవెనలు అందించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి పాస్టర్లకు నూతన వస్త్రాలు బహూకరించారు. అనంతరం పాస్టర్లతో ప్రేమవిందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త బూశా రామాంజనేయులు, తెదేపా నాయకులు పంగులూరు అంజయ్య, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్, మాజీ ఉప ఎంపీపీ పంగులూరు పుల్లయ్య, మాజీ పార్టీ అధ్యక్షులు చప్పిడి రాము, బోల్నేది శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధ్యక్షులు కేసానుపల్లి కృష్ణబాబు, పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, తుపాకుల రత్తయ్య, ఎస్సీ సెల్ నాయకులు కాల్వ పేరయ్య, కోట రాంబాబు, గడిపూడి పున్నయ్య, పాలేపోగు ముత్తయ్య, తాళ్లపోగు చంటి, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## కూతురుపై కసాయి తండ్రి అత్యాచారం: గోప్యంగా ఉంచిన పోలీసులు

కారంపూడి, డిసెంబరు 23 ప్రభాతవార్త: అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురుపై ఓ కసాయి తండ్రి అత్యాచారానికి పాల్పడ్డాడు. తల్లి ఆలపాలనా లేకపోవడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. గ్రామానికి దూరంగా ఉన్నామని తమ గోడు ఎవరూ పట్టించుకోలేరనే భావన హరిజనవాసుల్లో నెలకొంది. పల్నాడు జిల్లా కారంపూడి మండలం నరమాలపాడు గ్రామశివారు వైకుంఠపురంలో నివసిస్తున్న పున్నయ్య అనే వ్యక్తి తన సొంత కుమార్తెతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. తన భార్య చనిపోవడంతో కామాంధుడైన పున్నయ్య 14 సంవత్సరాల వయసున్న తన కుమార్తెతో గత కొన్ని రోజులుగా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడ్డాడు. ఆ బాలిక గత మూడు రోజులక్రితం కడుపు నొప్పితో బాధపడుతుంది. సమీప బంధువులు విషయాన్ని పసిగట్టారు. మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు నిర్వహించారు. బాలిక గర్భంతో బాధపడుతున్న విషయాన్ని వైద్యులు నిర్ధరించారని తెలుస్తుంది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు పున్నయ్యను, బాలికను మాచర్ల పోలీసు స్టేషన్‌కు విచారించేందుకు తీసుకువచ్చారు. వారి కళ్లు కప్పి పారిపోవడానికి బాలికను తీసుకొని పారిపోవడానికి ప్రయత్నించాడు. పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన పున్నయ్య ఎట్టకేలకు పోలీసులకు దొరికాడు. మాచర్ల పట్టణంలోని రామాటాకీసు లైనులో పున్నయ్య పట్టుబడ్డాడు. నరసరావుపేట దిశ డీఎస్పీ పోలీసులు శుక్రవారం కారంపూడి పోలీసు స్టేషన్‌కు వచ్చారు. స్థానిక పోలీసుల సహకారంతో వైకుంఠపురం వెళ్లి పున్నయ్య బంధువులను పూర్తిస్థాయిలో విచారించారు. బాలికను కూడా విచారించారు. పున్నయ్యను అదుపులోకి తీసుకొని దిశ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది. పోలీసులు మాత్రం వివరాలు తెలపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

**సీపీఐ, మహిళా సంఘాల డిమాండ్**

కారంపూడి మండలం నరమాలపాడు గ్రామ సమీపంలోని వైకుంఠపురంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తి పున్నయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ, మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. సమాజంలో ఇలాంటి వ్యక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. మానవత్వాన్ని కూడా మరచిపోయి తన కుమార్తెపై అత్యాచారానికి పాల్పడిన పున్నయ్యను బహిరంగంగా శిక్షించాలని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మండల కార్యదర్శి షేక్ సైదా, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఏకె నాగమణి డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి గ్రామానికి అందించాం

కారంపూడి, డిసెంబరు 23 ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి గ్రామానికి అందించాలన్నదే తమ ధ్యేయమని బీజేపీ నియోజకవర్గ కన్వీనరు నాసరయ్య అన్నారు. శనివారం మండలంలోని చింతపల్లి, పేటసన్నెగండ్ల గ్రామాల్లో వికసిత్ భారత సంకల్ప యాత్ర మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్రప్రభుత్వ నిధులు అందించాలన్నదే తమ ధ్యేయమన్నారు. ప్రతి



ఇంటికి వెళ్లి కేంద్రం అందిస్తున్న పథకాలు అభివృద్ధిని వివరిస్తున్నట్లు తెలిపారు. వికసిత్ భారత సంకల్ప యాత్ర నవంబరు 15 నుండి 2024 జనవరి 26 వరకు జరుగుతుందని అన్నారు. జలజీవన్ మిషన్, నిరుద్యోగులకు ఉచిత గ్యాస్, జనధన్ పథకం, చేయూతకు లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణం, కిసాన్, ఆయుష్మాన్ భారత్, ఉపాధిహామీ పథకం, కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు అందిస్తున్న పథకాలని నాసరయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, తహశీల్దారు శ్రీనివాస్‌యాదవ్, ఈఓపీఆర్‌డీ సత్యప్రసాద్, సర్పంచ్ రామకృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు కసిన్యానాయక్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విజయపురిసౌత్, డిసెంబరు 23 ప్రభాతవార్త: స్థానిక గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ చాటారు. యర్రగొండపాలెం గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో నిర్వహించిన జోనల్ క్రీడా పోటీల్లో 47 పాఠశాలల నుండి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. నాగార్జునసాగర్ విజయపురిసౌత్ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల (బాలురు)




విద్యార్థులు వరుసగా షాట్‌పుట్ త్రో, డిస్కస్‌త్రోలలో మొదటి విజేతగా సీహెచ్ మధుకిరణ్, 9వ తరగతి, ట్రిపుల్ జంప్ మొదటి విజేత జె.ఆంజనేయులు, పదో తరగతి, రెండో విజేత జె.ఆజాద్‌నాయక్, పదో తరగతి, షటిల్ బ్యాడ్మింటన్ మొదటి స్థానంలో కె.శ్రీకాంత్, బి.జగదీష్‌లు, హ్యాండ్‌బాల్ విజేతలుగా పీటీజీ బాలురు నిలిచి ప్రిగేమ్స్ ఛాంపియన్స్‌గా విజయం సాధించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన వై.రవి పీడీ, వై.లింగయ్య పీఈటీలను ప్రిన్సిపల్ జాన్సన్, వైస్ ప్రిన్సిపల్ వి.రోహిణి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ నెల 28, 29, 30తేదీల్లో విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు క్రీడాకారులు ఎంపికయ్యారని తెలిపారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు....

వినుకొండ, డిసెంబర్23, ప్రభాతవార్త: స్థానిక కారంపూడి రోడ్డులోని బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా పాల్గొని కేక్ కట్ చేశారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గుజరాత్‌లో మద్యపాన నిషేధం సడలింపు



## 60 యేళ్ల కట్టుబాటును బ్రేక్‌చేసిన ప్రభుత్వం

**గాంధీనగర్, డిసెంబర్ 23:** గుజరాత్ రాష్ట్రం ఆవిర్భావం నుంచి అక్కడ మద్యపాన నిషేధం అమల్లో ఉంది. మహారాష్ట్రలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతా లను వేరేచేసి 1960 మే 1న గుజరాత్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అక్కడ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నారు. అయితే ఆరు దశాబ్దాల తర్వాత ఈ నిబంధనను గుజరాత్ ప్రభుత్వం బ్రేక్ చేసింది. గాంధీనగర్‌లోని మొట్టమొదటి దేశీయ ఆర్థిక సేవల కేంద్రం గుజరాత్ ఇంటర్నే షనల్ ఫైనాన్స్ టెక్,సిటీలో మద్యం సేవించేందుకు బిజెపి సర్కార్ అనుమ తించింది. పన్ను రహిత ఆర్థిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన గిఫ్ట్ సిటీ ఆర్థిక ప్రోత్సాహకాలు, మరింత సౌకర్య వంతమైన నియంత్రణ వాతావరణాన్ని అందించడం ద్వారా సింగపూర్ వంటి అంతర్జాతీయ హబ్‌లతో పోటీ పడేందుకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో మద్యపాన సేవనంపై పరిమితులను సడలించే నిర్ణయం వెనుక ఆధునిక యుగంలో ఆర్థిక సేవలు, సాంకేతిక కేంద్రంగా రూపొందించే వ్యూహంలో భాగం. సంప్రదాయ ఆర్థిక సేవలకు మించిన హబ్‌గా ఇది అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్తు కోసం దానిదృష్టిలో ఆవిష్కరణ, స్థిరత్వాన్ని స్వీకరించింది. ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా వైన్ అండ్ డైన్‌కి నిబంధనలు సడలించినట్లు నార్కోటిక్స్ అండ్ ఎక్సైజ్ విభాగం తెలిపింది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులు, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు ప్రపంచస్థాయి అనుకూల వ్యాపార వ్యవస్థను అందించడానికి గిఫ్ట్ సిటీ ప్రాంతంలో వైన్ అండ్ డైన్ సౌకర్యాలను అనుమతించేలా మద్య నిషేధం నిబంధనలను మార్చడానికి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నాం అని ప్రకటించింది.

గిఫ్ట్‌సిటీలో పనిచేసే వ్యక్తులందరికీ మద్యం యాక్సెస్ పర్మిట్, సేవనానికి అనుమతిస్తాం, ప్రతి కంపెనీ అథరైజ్డ్ విజిటర్స్‌కు తమ శాశ్వత ఉద్యోగుల సమక్షంలో తాత్కాలిక అనుమతులు కలిగిన హోటళ్లు, రెస్టారెంట్లు లేదా క్లబ్‌లలో మద్యం సేవించేందుకు అనుమతించే నిబంధన కూడా రూపొందించాం అని పేర్కొన్నారు. పన్ను తటస్థ స్థితి, నియంత్రణ సౌలభ్యం, ఇప్పుడు వైన్ అండ్ సౌకర్యాలతో గిఫ్ట్ సిటీ అగ్రశ్రేణి ప్రపంచ సంస్థలను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.



## ఉగ్రవాదుల భారీ చొరబాటు కుట్ర భగ్నం

**శ్రీనగర్,డిసెంబరు 23:** భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన నలుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు సమర్థంగా ఎదుర్కొన్నాయి. వారిపై కాల్పులు జరిపి తరిమికొట్టాయి. చీకట్లో చొరబాటుకు యత్నించిన ముష్కరులను తరిమికొట్టారు. ఈ మేరకు అధికారులు శనివారం వెల్లడించారు. అఖ్నూర్‌లోని ఖోర్ సెక్టార్‌లో నలుగురు ఉగ్రవాదులు భారీ ఎత్తున ఆయుధాలతో అంతర్జాతీయ సరిహద్దు దాటేందుకు యత్నించారు నిఘా పరికరాల సాయంతో వీరిని గుర్తించి భద్రతా సిబ్బంది అప్రమత్తమై కౌంటర్ ఆపరేషన్ చేపట్టారు. ముష్కరులపై కాల్పులు చేపట్టారు. ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మృతిచెందినట్లు తెలుస్తోంది. భద్రతా సిబ్బంది కాల్పులతో ఉగ్రవాదులు వెనక్కి పారిపోయారని అధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఓ మృతదేహాన్ని ముష్కరులు తమతోపాటు లాక్కెళ్లినట్లు తెలిపారు. కాగా జమ్ములోని పూంచ్ జిల్లాలో ఇటీవల చేసుకున్న భీకర ఉగ్రదాడి వేళ ఉగ్రవాదుల చొరబాటు ఘటన కలకలం రేపింది. పూంచ్ జిల్లాలో జవాన్లను తరలిస్తున్న సైనిక వాహనాలపై పక్కా ప్రణాళికతోనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన విషయం తెలిసిందే. ఈ దాడికిపాల్పడిన ముష్కరుల కోసం భద్రతా దళాలు ముమ్మర వేట సాగిస్తున్నాయి. మరోవైపు పూంచ్ సెక్టార్‌లో దాదాపు 25 నుంచి 30 మంది పాకిస్తానీ ఉగ్రవాదులు నక్కినట్లు భారత సైన్యం అంచనా వేస్తోంది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి దాదాపు 300 మంది పాకిస్తాన్ ఉగ్రవాదులు నక్కినట్లు భారత్‌సైన్యం అంచనా వేస్తోంది.

## ఫ్రాన్స్ అధీనంలో భారతీయులున్న విమానం..

**పారిస్,డిసెంబర్ 23 :** మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న అనుమానంతో భారత ప్రయాణికులతో వెళ్తోన్న విమానాన్ని ఫ్రాన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఘటనపై భారత దౌత్యకార్యాలయం స్పందించింది. సమాచారంతో 303 మంది భారతీయులు ప్రయాణిస్తోన్న విమానాన్ని ఫ్రాన్స్ విమానాశ్రయంలో స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ప్రయాణికుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఈ మేరకు ఫ్రాన్స్‌అధికారులు మీడియాకు వెల్లడించారు. 303 మంది ప్రయాణికులు, సిబ్బంది గుర్తింపు పత్రాలను తనిఖీ చేస్తున్నాం. అలాగే ప్రయాణానికి కారణాలు పరిశీలిస్తున్నాం అని తెలిపారు. జాతీయ వ్యవస్థీకృత నేర నిరోధక విభాగం నేతృత్వంలో ఈ దర్యాప్తు కొనసాగుతోంది. రొమేనియా సంస్థ లెజెండ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్ నుంచి నికరాగువాకు బయల్దేరింది. ఇంధనం నింపడం కోసం ఫ్రాన్స్ వాత్రీ ఎయిర్‌పోర్టులో దిగింది. అప్పటికే మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం అందుకున్న ఫ్రాన్స్ అధికారులు ఆ విమానాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రయాణికుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రయాణికుల్లో మైనర్లు ఉన్నారని సమాచారం. అమెరికా లేదా కెనడాలో అక్రమంగాప్రవేశించాలనే ప్రణాళికలో భాగంగా వారు నికరాగువాకు వెళ్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.



## ఇకపై ఆధార్‌కు పాస్‌పోర్ట్ తరహా వెరిఫికేషన్ !

**న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** కొత్తగా ఆధార్ కార్డ్ తీసుకునేవారిని పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ మాదిరే ప్రభుత్వ అధికారులు ఇంటికొచ్చి ఫిజికల్‌గా వెరిఫై చేయనున్నారు. 18 యేళ్ల దాటిన వారికి ఈ నిబంధన వర్తిస్తుందని అధికారులు తెలిపారు. కొన్ని మీడియా కథనాలప్రకారం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించిన ఏ అంశాన్నైనా యూఐడిఎఐ నిర్వహిస్తోంది. కానీ ఫిజికల్ వెరిఫికేషన్ ప్రాసెస్‌ను యూఐడిఎఐకి బదులు రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. కొత్తగా ఆధార్‌కార్డు తీసుకోవాలనుకునే వారు తమకు స్థానికంగా కేటాయించిన ఆధార్ కేంద్రాల్లోకి వెళ్లి ఈ సర్వీస్ పొందవచ్చు. ఆన్ లైన్‌లో వెరిఫికేషన్ ప్రాసెస్‌ను పూర్తి చేసే ముందు అన్ని ఆధార్ అప్లికేషన్లలోని డేటాను క్వాలిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తారు. సబ్‌డివిజన్ మెజిస్ట్రేట్ ఈ వెరిఫికేషన్ విధానాన్ని పరిశీలిస్తారు. అన్ని వివరాలు సవ్యంగా ఉన్నాయని భావిస్తే 180 రోజుల్లో ఆధార్ కార్డును ఇష్యూ చేస్తారు. ఒక్కసారి ఆధార్ కార్డు ఇష్యూ అయితే ఆ తర్వాత ఏదైనా మార్పులు చేసుకోవాలనుకుంటే యథావిధిగా పాత పద్ధతినే పాటించాలన్నారు.

# 'ర్యాట్‌హోల్ మైనర్ల'కు లభించని ప్రయోజనం!



## రూ. 50వేల సాయంపై అసంతృప్తి

**డెహ్రాడూన్, డిసెంబరు 23:** సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను బయటకు తీసుకురావడంలో కీలక పాత్రపోషించిన ర్యాట్ హోల్ మైనర్లు 'ఉత్తరాఖండ్ ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటీవల తమకు అందజేసిన 50వేల సాయం సముచితం కాదని పేర్కొన్నారు. ఉత్తర్‌కాశీలోని సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను విజయవంతంగా బయటకు తీసుకురావడంలో 'ర్యాట్ హోల్ మైనర్ల'ది కీలక పాత్ర ఆరు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆపరేషన్ చేపట్టినప్పటికీ.. అత్యంత ప్రమాదకరమైన 'ర్యాట్ హోల్ మైనింగ్' విధానంలోనే సొరంగంలో చిక్కుకున్న కూలీలను రెస్క్యూ బృందాలు చేరుకోగలిగారు. ఈ క్రమంలోనే 'ర్యాట్‌హోల్ మైనర్ల' సేవలకు ప్రతిఫలంగా ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ దామి ఇటీవల 12 మందిని రూ.50వేల చొప్పున చెక్కులతో సత్కరించారు.అయితే, ఈ ఆపరేషన్ తాము పోషించిన పాత్రకు సాయానికి ఏమాత్రం పొంతన లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చెక్కులను తిరిగి ఇచ్చేస్తామని చెప్పారు.'ఆ రోజు చాలా అసాధ్యకరమైన పరిస్థితి యంత్రాలు విఫలమైన వేళ ..మేం సొరంగంలోకి అడుగుపెట్టాం. ఎటువంటి ముందస్తు షరతులు విధించకుండా .. మా ప్రాణాలు పణంగా పెట్టి శిథిలాలు తొలగించాం. ఈ ఆపరేషన్‌లో 'ర్యాట్‌హోల్ మైనర్లది'ఈ క్రమంలో సీఎం చూపిన చొరవకు కృతజ్ఞతలు కానీ,మా సేవలను లెక్కలోకి తీసుకుంటే ..ప్రభుత్వం అందించిన మొత్తంతో సంతృప్తిగా లేం. ఇది మా మనోధైర్యాన్ని తగ్గిస్తుంది.

చెక్కులు అందజేసిన రోజే మా అసంతృప్తి తెలియజేశాం.దీంతో త్వరలోనే ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. వారు తమ మాట నిలబెట్టుకోకుంటే .. చెక్కులను తిరిగి ఇచ్చేస్తాం' అని ర్యాట్ హోల్ మైనర్ల బృందం నాయకత్వం వహించిన వకీల్ హసన్ పిటిఐకి చెప్పారు. శాశ్వత ఉద్యోగం లేదా నివసించడానికి ఇల్లు ఇస్తే మరింత సముచితంగా ఉండేదని.. ఆరోజు సొరంగంలోని కార్మికుల వద్దకు మొదటగా చేరుకున్న మున్నా ఆకాంక్షించారు.

# ప్రధానిమోడీ అయోధ్యపర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు



## అధికారులతో యుపి సిఎం యోగి సమీక్ష

**లక్నో, డిసెంబరు 23:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 30వ తేదీ నిర్వహించే ఉత్తరప్రదేశ్ పర్యటనలో సుమారు 29 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. వీటి విలువ 3284.609 కోట్ల రూపాయలు విలువైనవిగా ఉంటున్నట్లుయుపి ప్రభుత్వంప్రకటించింది. ఈనెల 30వ తేదీ ప్రధాని అయోధ్యకు రావడంతో పాటు అక్కడ శ్రీరామ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా ప్రారంభోత్సవంచేస్తారు. మర్యాదపురుషోత్తమ్ శ్రీరామ్ అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు అయోధ్య రైల్వేస్టేషన్‌ను కూడాప్రారంభిస్తారు. జనవరి 22వ తేదీ అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈకార్యక్రమాలకు మోడీ హాజరుకానున్నారు. అయోధ్యను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగామార్చేందుకు వీలుగా పలు అభివృద్ధిప్రాజెక్టులు కూడా చేపట్టారు. అయోధ్యలో నిర్మాణం పూర్తయిన 23 ప్రాజెక్టులను కూడా రాష్ట్రప్రజలకు అంకితంచేస్తారని బిజెపి ఎమ్మెల్యే వేద్‌ప్రకాష్ గుప్తా వెల్లడించారు. ఈకార్యక్రమాలను సమీక్షించేందుకు సిఎంయోగి ఆదిత్యానాథ్ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. మోడీ పర్యటన ఏర్పాట్లు, మార్గదర్శకాలను జారీచేసారు. డిసెంబరు 30వ తేదీ ప్రధాని అయోధ్యకు వస్తారని, శ్రీరామజన్మభూమి మందిరంలో రామవిగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొంటారని తెలిపారు. రామోత్సవ్‌కోసం రాష్ట్రప్రభుత్వం 100 కోట్లను కేటాయించిందని చెప్పారు. ఈనెల 30వ తేదీనుంచి జనవరి 22వ తేదీవరకూ కూడా అయోధ్యలో వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగిస్తారు. అయోధ్యట్రస్టు నుంచి ఇప్పటికే ఏడువేలమందికి ఆహ్వానాలుపంపించింది. వారిలో మూడువేలమంది వివిఐపిలు కూడా ఉన్నారు. వీరిలో క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లి, బాలివుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్; బిలియనీర్ పారిశ్రామికవేత్త ముకేష్‌అంబాని, గౌతమ్ ఆదానిలు కూడా ఉన్నారు. దేశ వ్యాప్తంగా నాలుగువేలమంది సాధువులను కూడా ఈ పవిత్రోత్సవానికి ట్రస్టు ఆహ్వానాలు పంపించింది.

# భారత్ మూలాలు తెలియనివారిపై చర్యలు తీసుకోవాల్సిందే

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**డెహ్రాడూన్,డిసెంబరు 23:** భారత్‌కున్న ఐదువేల ఏళ్లనాటి చరిత్ర పట్లగౌరవం లేకుండా కొందరుప్రవర్తిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. అలాంటివారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. హరిద్వార్‌లోని గురుకుల్ కంగ్రీ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జగదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో తక్కువ సంఖ్యలో ఉన్న ఒక వర్గం అంటే ప్రతిపక్షాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ వాళ్లు భారత్‌కు ఉన్న ఐదు వేల ఏళ్లనాటి చరిత్ర తెలియకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. దేశప్రతిష్టను దిగజారుస్తున్న ఆటువంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. మన దేశ మూలాలు సంస్కృతి పట్ల గౌరవమున్న ప్రతి ఒకనకరూ దేశ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకునేందుకు అర్హులేనని ధన్‌ఖడ్ అన్నారు. తప్పుదారిపట్టిన కొందరు వ్యక్తులు ఇటీవలి ఏళ్లలో మనదేశం సాధించిన అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్నారని జగదీప్ అన్నారు. భారత్‌లో అన్ని రకాల విద్యలను మాతృభాషలో అందించే రోజు ఎంతో దూరంలోలేరన్నారు.

## మమతాబెనర్జీ.. మోడీపై పోటీ చేయండి

### బెంగాల్ సిఎంకు బిజెపి నేత సవాల్

**కోల్‌కతా, డిసెంబరు 23:** సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్న వేళ అధికార ఎన్డీఎ, ప్రతిపక్ష ఇండియా కూటమిల మధ్య సవాలు ప్రతిసవాళ్లు సాగుతున్నాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తాజాగా ఓ బిజెపి నాయకురాలు సవాల్ విసిరారు. బిజెపి ఎమ్మెల్యే, మహిళా మోర్చా నాయకురాలైన అగ్నిమిత్రాపాల్ మమతా బెనర్జీకి సవాల్ చేశారు. 'దీదీ వారణాసి నుంచి ఎందుకు పోటీ చేయరు. వారణాసిలో ప్రధాని మోడీపై ప్రయాంకగాంధీ బదులు దీదీ పోటీలో నిల్చోవాలి. ప్రధానిపీఠం ఆశిస్తున్నవారిలో మమతా బెనర్జీ కూడా ఉన్నారు. అలాంటప్పుడు ప్రధానిపై పోటీ చేయడంలో ఎందుకు వెనకాడుతున్నారు.' అని సవాల్ విసిరారు. వారణాసిలో ప్రియాంక గాంధీ పోటీ చేయాలని మమతా ప్రతిపాదిం చినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఆమె ఇలా స్పందించారు. ఇటీవల ఇండియా కూటమి సమావేశం జరిగింది. అందులో కూటమి సీట్ల సర్దుబాటు, లోక్‌సభ ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై నేతలు చర్చించారు.

## వివో ఇండియా కేసులో మరో ముగ్గురు అరెస్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చైనా స్మార్ట్‌ఫోన్ తయారీదారు వివో మరికొన్ని సంస్థలపై నమోదుచేసిన కేసులో మరో ముగ్గురిని అరెస్టుచేసింది. అయితే వారు ఎవరన్నవివరాలను మాత్రం బయటికి వెల్లడించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ అంతకుముందు నలుగురిని అరెస్టుచేసింది. మొబైల్ కంపెనీ లావా ఇంటర్నేషనల్ ఎండి హరి ఓంరాయ్, చైనానేషనల్ గువాంగ్వెన్ అలియాస్ ఆండ్రూ కువాంగ్, ఛార్టెడ్ అకౌంటెంట్స్ నితిన్ గార్గ్, రాజన్ మాలిక్‌లను అరెస్టుచేసింది. ప్రస్తుతం వీరంతా జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్నారు. వచ్చే ఫిబ్రవరి 19వ తేదీ వీరిని ప్రత్యేక న్యాయ మూర్తి రన్‌గుప్తా ఎదుట హాజరుపరచాల్సి ఉంది. వీరందరిపైనా ఇడి అధికారులు ఛార్జిషీట్‌కూడా దాఖలు చేసారు.

ఢిల్లీలోని పిఎంఎల్‌ఎ కోర్టులో దాఖలు చేసిన ఈ అభియోగపత్రాన్ని కోర్టు విచారణకు స్వీకరించింది. కొందరు సిబ్బంది, అధికారులు కుమ్మక్కు కావడం వల్ల చైనా కంపెనీకి అనుచిత లబ్దిని చేకూర్చారని ఈడీ తన ఛార్జిషీట్‌లో ఆరోపించింది. గత ఏడాది జులైనెలలోనే ఈడీ అధికారులు వివిఓ ఇండియా సంస్థ, సంబంధిత వ్యక్తులుఇళ్లు ఆఫీసులపై దాడులుచేసి సోదాలు నిర్వహించింది. మరిన్ని భారతీయ మొబైల్‌కంపెనీ లపైనా దాడులుచేసింది. కేంద్ర ఏజెన్సీ తన నివేదికలో వివో ఇండియా అనరకమంగా 62,476 కోట్ల రూపాయలు చైనాకు బదలాయించిందని, భారత్‌లోని పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు అభియోగాలు నమోదుచేసింది.

ఈ చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ మరికొన్ని నగరాల్లో 19 కంపెనీలను ఏర్పాటుచేసిందని, 2014లో భారత్‌లోకి ప్రవేశించినప్పటినుంచీ భారీ ఎత్తున లాభాలు ఆర్జించినట్లు ఈడీ గుర్తించింది. ఈ కంపెనీలన్నింటినీ భారత్‌లోని వివో మొబైల్ సప్లయిచెయిన్ పర్యవేక్షణచేస్తోందని, ఈ కంపెనీలకు చైనా జాతీయులు డైరెక్టర్లుగాను, వాటాదారులుగాకూడా ఉంటున్నారని గుర్తించింది.

## అయోధ్యలో అడుగుపెట్టిన తొలి విమానం



**అయోధ్య,డిసెంబరు 23:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారి ఓ విమానం దిగింది. పౌర విమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ విషయాన్ని వెల్లడించారు. అయోధ్య మందిర ప్రారంభోత్సవం వేళ ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతు న్నాయి. ఈ క్రమంలోనే స్థానికంగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారి ఓ విమానం దిగింది. పౌరవిమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు. శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో తొలిసారి ఓ విమానం ల్యాండ్ అయింది. భార తీయ సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మిక పునరుజ్జీవం పట్ల ప్రభుత్వ నిబద్ధత, అయోధ్యను ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా మలిచే విషయంలో ప్రధాని మోడీ అంకితభావానికి ఇది నిదర్శనం' అని పేర్కొన్నారు. అయోధ్యలో గతంలో 178 ఎకరాల విస్తీర్ణంలో చిన్న ఎయిర్‌స్ట్రిప్‌ను రూ.350 కోట్లతో మర్యాద పురుషోత్తం శ్రీరామ్ అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దిన విషయం తెలిసిందే. ఈ నెల 30న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా దీన్ని ప్రారంభించనున్నట్లు ఇటీవల కేంద్ర మంత్రి సింధియా వెల్లడించారు. తొలి విడతలో 65వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విమానాశ్రయం అందుబాటులోకి రానుందని తెలిపారు. గంటకు రెండు మూడు విమానాలను హ్యాండిల్ చేయగలదన్నారు. 2,200 మీటర్ల రన్‌వే అందుబాటులోకి రానుందని ఇక్కడ ల్యాండ్ చేయొచ్చని చెప్పారు.

## కెనడాలో విష వాయువు పీల్చి భారతీయ విద్యార్థి దుర్మరణం

**ఒట్టువా,డిసెంబరు 23:** కెనడాలోని అంటేరియా ప్రావిన్సు కిచెనా నగరంలో విషవాయువైన కార్బన్ మోనాక్సైడ్(సీవో) పీల్చి భారతీయ విద్యార్థి(28) దుర్మరణం చెందాడు.ఇంట్లోని గ్యారేజీలో కారును రాత్రంతా ఆన్‌లోనే ఉంచి వదిలేయడం వల్ల ఈ వాయువు ప్రబలింది.గ్యాస్ లీకైందన్న సమాచారంతో సత్వరం అక్కడికి చేరుకున్న అత్యవసర సహాయక దళాలు ఇంట్లో ఊపిరాడక ఇబ్బంది పడుతున్న మరో ఏడుగురిని ఆసుపత్రికి తరలించాయి. నాలుగేళ్ల క్రితం ఇక్కడికి వచ్చిన ఆ విద్యార్థి ఇటీవలే పట్టభద్రుడైనట్లు బాధిత కుటుంబానికి సన్నిహితుడైన డాన్ పటేల్ తెలిపారు. ఉదయాన్నే మొదట నిద్రలేచిన విద్యార్థి గ్యారేజీ తలుపు తెరవగానే చుట్టిముట్టిన కార్బన్ మోనాక్సైడ్ పీల్చి కుప్పకూలి పోయాడు.అంటేరియో ప్రావిన్సు నిబంధన మేరకు ప్రతి ఇంట్లో ఫైర్, కార్బన్ మోనాక్సైడ్ అలారంలో తప్పనిసరిగా ఉండాలి ప్రమాదం జరిగిన ఇంట్లో అటువంటి అలారంలు కనిపించలేదని డిప్యూటీ ఫైర్ చీఫ్ డేవిస్‌సన్ తెలిపారు.

# భూములిస్తే ఉద్యోగం కేసు



## బీహార్ డిప్యూటి సిఎం తేజస్వికి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** బీహార్ డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ అధికారులు తాజా సమన్లు జారీచేసారు. రైల్వేల్లో ఉద్యోగాలకు భూములిచ్చిన కుంభకోణంకేసులో ఇడి అధికారులు వచ్చే నెల ఐదవ తేదీ తమవద్ద హాజరుకావాలని నోటీసులు జారీచేసింది. అంతకుముందు ఇడి అధికారులు డిసెంబరు 22వ తేదీ సమన్లుజారీచేసారు. అయితే 34 ఏళ్ల డిప్యూటి సిఎం ఈసమన్లను పట్టించుకోలేదు. ఇడి నోటీసులు ఇదొక రోజువారీ వ్యవహారంగా మారిపోయిందని అన్నారు. అదే కేసులో ఆయన తండ్రి ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్‌ను ఈనెల 27వ తేదీ ఈడీ కేంద్ర కార్యాలయానికి రావాలని నోటీసులు జారీచేసారు. రైల్వేమంత్రిగా యుపిఎ వన్ ప్రభుత్వంలో లాలూప్రసాద్ పనిచేసిన కాలంలో ఈ కుంభకోణం జరిగిందని ఇడి కేసులునమోదుచేసింది. ఆర్జేడీ నాయకుడు ఇడి సమన్లపై మాట్లాడుతూ ఇడి, సిబిఐ, ఐటి శాఖల నోటీసులు కొత్తేమీ కాదని, ఇప్పటికే పలు పర్యాయాలు తమకు వచ్చాయని క్రమం తప్పకుండా ప్రతిసారి హాజరు అయ్యానని ఆర్జేడీ నేత పాట్నాలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. లాలూప్రసాద్‌ను ఇప్పటికే గత ఏప్రిల్ 11వ తేదీ ప్రశ్నించింది. నవంబరులో ఇడి లాలూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడయిన అమిత్ కత్యాల్‌ను అరెస్టుచేసిన తర్వాత మరింత సమాచారం రాబట్టిందని వినికిడి. అందుకోసమే మళ్లీ ఇరువురికీ సమన్లు జారీచేసింది. 2004 నుంచి 2009 వరకూ అనేకమందిని రైల్వేల్లోని వివిధ జోన్లలో గ్రూప్ డి ఉద్యోగాల్లో నియామకాలు చేసారు.

అందుకు బదులుగా లాలూప్రసాద్ కుటుంబసభ్యుల పేరిట భూములు బదలాయించారని అభియోగాలున్నాయి. అంతేకాకుండా ఆయనకు అనుబంధంగా ఉన్న ఎకె ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపైనా కేసులునమోదు చేసారు. కత్యాల్ ఈకంపెనీకే డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయనే లాలూ కుటుంబం తరపున ఉద్యోగాలుపొందిన అభ్యర్థులనుంచి భూములు సేకరించారు. ఈ కంపెనీ అడ్రస్ డి 1088గా ఉంది. న్యూఢిల్లీలోని న్యూఫ్రెండ్స్ కాలనీలో ఉంది. ఈ ఇల్లు లాలూప్రసాద్‌కు టుంబసభ్యులకు చెందినదనే చెప్పాలి. అలాగే అమిత్‌కత్యాల్ అనేక ఇతర భూములు కూడా లాలూ కుటుంబానికి సేకరించారు. భూములు సేకరించిన తర్వాత కంపెనీ షేర్లను లాలూప్రసాద్ కుటుంబసభ్యులకు 2014లో బదలాయించినట్లు ఈడీ గుర్తించింది.

పిఎంఎల్ఎ చట్టంలోని వివిధ సెక్షన్లకింద ఈడీ కేసులు నమోదు చేసింది. అంతకుముందే సిబిఐ దర్యాప్తుచేసింది. లాలూప్రసాద్, ఆయన భార్య రబ్రీదేవి, తేజస్వియాదవ్‌లకు గత అక్టోబరులో దిగువ కోర్టు బెయిల్‌మంజూరుచేసింది. ఇండియా కూటమిలో ఆర్జేడీ కీలక భాగస్వామిగా ఉంది. ఆరోజు జరిగినకుంభకోణంలో ఉద్యోగార్థులను విభిన్న జోనల్ రైల్వేలు ముంబయి, జబల్‌పూర్, కోల్‌కత్తా, జైపూర్; హాజీపూర్ ప్రాంతాల్లో నియామకాలు చేసినట్లుఈడీ గుర్తించింది. రబ్రీదేవి, ఆమె కుమార్తెలు మీసాభారతి, చందా యాదవ్, రాగిణి యాదవ్‌లనుంచి కూడా ఈడీ అధికారులు వాంగ్మూలాలను నమోదుచేసారు. ఇపుడు తాజాగా మళ్లీ లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌లను హాజరుకావాలని నోటీసులు జారీచేసారు.

## ఎయిర్‌లైన్స్ ఉద్యోగులకు క్రిస్మస్ డిన్నర్

### 700 మందికి అస్వస్థత

**ఫ్రాన్స్, డిసెంబరు 23:** క్రిస్మస్ సందర్భంగా ఓ విమానయాన సంస్థ తమ ఉద్యోగులను ఖుషీ చేయాలని నిర్ణయించింది. ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ అట్లాంటిక్ కంపెనీ తమ వద్ద పనిచేసే వారికి పసందైన విందు ఇవ్వాలని ప్లాన్ చేసింది. అనుకున్నట్లుగానే గ్రాండ్‌గా డిన్నర్ పార్టీ ఇచ్చింది. అయితే క్రిస్మస్ డిన్నర్ ప్లాన్ బెడిసి కొట్టింది. భోజనం చేసిన ఉద్యోగుల్లో దాదాపు 700 మంది అస్వస్థతకు లోనయ్యారు. డిన్నర్ చేసిన తర్వాత ఉద్యోగులు.. వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నట్లు వైద్యాధికారులు వెల్లడించారు. అయితే డిన్నర్‌కు ఇచ్చిన మెనూలో ఏయే వంటకాలు ఉన్నాయన్న విషయం తెలియరాలేదు. అంతేగాక భారీ సంఖ్యలో ఉద్యోగులు అనారోగ్యానికి గురవడం వెనక ఉన్న నిర్దిష్ట కారణం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఎయిర్‌బస్ సంస్థ కూడా ఇప్పటి వరకు స్పందించలేదు.

కాగా, ప్రపంచంలోని అతిపెద్ద విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌కు అనుబంధ సంస్థే ఎయిర్‌బస్ అట్లాంటిక్. ఆ సంస్థ కింద అయిదు దేశాల్లో సుమారు 15,000 మంది పనిచేస్తున్నారు. ఎయిర్‌బస్ సంస్థలో సుమారు లక్షా 34వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్, హెలికాప్టర్, డిఫెన్స్, స్పేస్, సెక్యూరిటీ పరిశ్రమలు ఆ కంపెనీ పరిధిలో ఉన్నాయి.



శ్రీదేవి భూదేవి ప్రత్యేక అలంకారాలు

## ఉత్తర ద్వార దర్శనం సర్వశుభాలకు నిలయం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంలో వెలసిన ప్రసన్నవరదరాజస్వామి ఆలయం శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది.శైవ క్షేత్రంలో వెలసిన ఒకే ఒక ఆలయం ప్రసన్న వరదరాస్వామి ఆలయం. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంకు అనుబంధంగా ఉన్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఇఓ కె.యస్ రామారావు సూచనల తో ఏర్పాట్లు చేపట్టారు. కాగా ప్రసన్న వరద రాజస్వామి దర్శనం తరువాత శ్రీదేవి,భూదేవి సమేత వైకుంఠనాథుని భక్తులు మనసారా దర్శించుకున్నారు. పూజారి శ్రీనివాసాచార్యులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల్ని అందించారు. ఇక పలు స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు ప్రసాదాల్ని ఉచితంగా అందించారు.ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు సూచనలతో ఆలయాధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.వచ్చిన భక్తులు సుదర్శనం చేసుకున్నారు. కాగా శ్రీకాళహస్తీశ్వ రుని ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరు గ్రామంలో వెలసిన చెన్న కేశవ స్వామి ఆలయంలో ఉదయం అభిషేకం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల గ్రామోత్స వంనిర్వహించారు.కాగా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవం నిర్వహించారు.



తొండమనాడులో వెలసిన స్వామిఅమ్మవార్లు

## తొండమనాడు వెంకటేశ్వరుని సన్నిధిలో ఉత్తర ద్వార దర్శనం

**శ్రీకాళహస్తిరూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలే కాకుండా శ్రీకాళహస్తి పట్టణం నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.వేకువ జాము నుంచే టిటిడి ప్రత్యేకంగా రూపొందించిన క్యూలలో నిరీక్షించారు. తిరుమలలో దర్శనానికి ఆంక్షలు సమీపంలోని ఆలయాలకు వరంగా మారింది. తిరుమల వెళ్ళి గంటల కొద్ది నిరీక్షించే బ దులు ప్రశాంతంగా మనసార ప్రశాంతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకోవచ్చుననే భావంతో శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల నుంచి వైష్ణవ భక్తులే కాకుండా శివ భక్తులు కూడా భారీ ఎత్తున తరలి వచ్చారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా టిటిడి భక్తులకు సుదర్శనంతో పాటు ఉచిత ప్రసాదాల్ని అందించారు. పలువురు ఇక్కడ ధార్మిక కార్యక్రమాల్ని నిర్వహించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో అన్నదానంలో భోజనం చేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

## భక్తులతో కిట కిట: అతిథులతో కళ కళ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఓ వైపు భక్తులు మరో వైపు అతిథులతో కిట కిట లాడింది. అధికారులు ఊహించని రీతిలో భక్తులు వచ్చారు.అలాగే అతిథులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు విచ్చేశారు. వచ్చిన అతిథులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాల్ని ఏర్పాటు చేయటంలో ఎసి మల్లికార్జున ప్రసాద్, ఎఇఓలు ధనపాల్,సతీష్‌మాలిక్ టెంపుల్ ఇన్స్పెక్టర్లు,సుదర్శనం నాయుడు హరియాదవ్‌లు చక్కగా పర్యవేక్షించారు. విశేష సంఖ్యలో శాసనసభ్యులు, జ్యూడిషియల్ శాఖకు చెందిన జడ్జిలు వచ్చినట్లు సమాచారం. సుప్రీం కోర్టు జడ్జి ఎస్‌విఎన్.భట్,సూర్యకంట కుటుంబసభ్యులతో స్వామి అమ్మవారి దర్శనానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. రాష్ట్ర డెప్యూటీ చీఫ్ మినిస్టర్ మరియు గిరిజనశాఖాభివృద్ధి పి.రాజన్న దొర, మాజీ దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కుటుంబసభ్యులతో విచ్చేయగా వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ కె.యస్. రామారావు,ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం ప లికారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాదంలో ఓ సామాన్యభక్తునిలా భోజనం చేసారు.భక్తులకు అందించే నిత్యాన్న ప్రసాదంలో నాణ్యతను ఇలాగే కొనసాగించి భక్తుల మనోభావాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలని సూచించారు.ఆలయంలోని అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వారు **పూజలు జరిపించుకున్నారు.** **గొబ్బెమ్మ దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పట్టణ భక్తులకు దర్శనం ఇవ్వటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షణలో గ్రామోత్సవం జరిపారు. నాలుగుమాడావీధుల్లో గొబ్బెమ్మ దర్శనమిచ్చి, స్థానికుల నుంచి హారతులందుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ దుర్మరణం

**గండేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం జెడ్.రాగంపేట 16వ నెంబరు జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. రాజమహేంద్రవరం వైపు నుండి విశాఖపట్నం వైపు చేపల లోడుతో వెళ్తున్న లారీ మండలంలోని జెడ్.రాగంపేట వచ్చే సరికి అదుపుతప్పి రహదారి పక్కన కాలువలోకి దూసుకెళ్ళడంతో లారీలో ఉన్న చేపల బాక్సులు అన్ని క్యాబిన్‌పై పడటంతో క్యాబిన్‌లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు గ్రామానికి చెందిన లచ్చిరెడ్డి రాంబాబు (51), పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన రేపల్లె గంగాధర్‌రావు (37) డ్రైవర్, క్లీనర్ ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. రోడ్డు ప్రమాదం సంఘటన తెలిసిన వెంటనే గండేపల్లి ఎస్సై య ర్రంశెట్టి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుని క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ క్లీనర్‌లను ప్రాణాలతో కాపాడేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. డ్రైవర్ క్లీనర్ ఇద్దరు లారీ క్యాబిన్‌లో ఇరుక్కు పోవడంతో క్యాబిన్‌పై చేపలలోడు బాక్స్‌లు పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యి , మృతిచెందారని ఎస్సై యర్రంశెట్టి గణేష్‌కుమార్ తెలిపారు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసు పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పనులు తీసుకొని రోడ్లు వేయని పరిటాల కుటుంబం

### రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో:** ఒక నిర్మాణ సంస్థ పేరుతో మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబం రాప్తాడు నియోజకవర్గంలో వివిధ రహదారుల నిర్మాణ పనుల కాంట్రాక్టులు తీసుకుంది. ప్రజల అభివృద్ధికి ఆటంకం కలిగే విధంగా రోడ్డునిర్మాణం పనులు చేయని పరిటాల కుటుంబాన్ని పల్లెల్లో ప్రజలు ప్రశ్నించాలని రాప్తాడు శాసన సభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబంపై ఎమ్మెల్యే ఆరోపణలు సంధించారు. 25 ఏళ్ళ అధికారంలో వేల కోట్లకు పడగలెత్తిన పరిటాల కుటుంబం వివిధ ప్రాంతాల్లో కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తోంది. ఇన్ని రోజులు తమను అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజలను విస్మరించారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. 2019 ఫిబ్రవరి 16న ఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అనే సంస్థ 52 రోడ్ల నిర్మాణాలకు 57 కోట్ల 49 లక్షల 4వేల అంచనాతో టెండరు దక్కించుకుంది. దీన్ని 62 కోట్ల 54 లక్షల 95వేల అంచనాలు పెంచారు. 18 నెలల్లో ఈ పనులు పూర్తి చేయాల్సి ఉంది అని ఎమ్మెల్యే తెలిపారు. 52 రోడ్లలో 19 రోడ్లు ధర్మవరం, 33 రోడ్లు రాప్తాడు నియోజకవర్గానికి చెందినవి. అగ్రిమెంట్ అయిన తర్వాత పనులు పూర్తి చేయాలి. ఈ పనులను ఇతరులు చేసే అవకాశం ఉండదు. నిబంధనలు అలానే ఉన్నాయని ఎమ్మెల్యే వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలోని 33 రోడ్లలో కేవలం మూడు రోడ్లు అదికూడా మేము బలవంతం చేస్తే చేశారు. తక్కిన రోడ్లు వేయకుండా నరకం చూపిస్తున్నారు అని తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే మండి పడ్డారు. రోడ్లు పెండింగ్ పెట్టిన గ్రామాలకు తాము వెళ్లిన ప్రతి సందర్భంలోనూ గ్రామస్తులను ప్రశ్నిస్తాం. మీ రోడ్డు కాంట్రాక్ట్ తీసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీతను ఎందుకు పెండింగ్‌లో పెట్టిందో నిలదీయాలని కోరతాం అని ఎమ్మెల్యే వెల్లడించారు. పరిటాల సునీతతోపాటు ఆమె భర్త కూడా మంత్రిగా పని చేసే అవకాశం కల్పించిన ప్రజలకు రుణం తీర్చుకోవడం అంటే ఇదేనా అని అడగాలి అని చెబుతాం. రాప్తాడు నియోజకవర్గంలో పూర్తయ్యాయని చెబుతున్న మూడు రోడ్లకు ఇంకా బిల్ చేయలేదు. అదే ధర్మవరం నియోజకవర్గంలో 19 రోడ్లకుగాను 16 రోడ్లు పూర్తి చేశారని, ధర్మవరం మీద పరిటాల కుటుంబానికి ప్రేమ పొంగిపోతోంది. ఎందుకంటే కొడుకు అక్కడికి పంపించి పోటీ చేపించాలని చూస్తున్నారన్నారు. అక్కడ టికెట్ ఇస్తారని పరిటాల శ్రీ రామ్ అక క్కడ ఇల్లు కూడా కట్టించుకున్నాడని, టికెట్ ఇవ్వకపోతే ర ఆజకీయ సన్యాసం చేస్తానని శ్రీరామ్ ప్రకటించారన్నారు. నాలుగున్నరేళ్ల తర్వాత ఇప్పుడు పరిటాల సునీత రాప్తాడులో పర్యటిస్తూ ప్రకాష్‌రెడ్డి అభివృద్ధి చేయలేదని అంటోందన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి దాకా రూ.2500 కోట్లు రాప్తాడు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పథకాల కింద ప్రభుత్వం ఖర్చుచేసింది అని ఆయన వివరించారు.

**26న ఆడుదాం ఆంధ కార్యక్రమం:** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమండిసెంబర్26నుంచి ప్రారంభం కానుంది. నియోజకవర్గాల వారీగా వివిధ క్రీడలు జరగనున్నాయి. ముందుగా సచివాలయ పరిధి స్థాయి తర్వాత మండల స్థాయి ఆ తర్వాత నియో జకవర్గ స్థాయిలో టోర్నమెంట్‌లు నిర్వహిం చనున్నారు. క్రీడాకారులను అన్నివిధాలా వసతులు కల్పించనున్నారు. ముఖ్యమంత్రి ముందు చూపుతో క్రీడాకారుల ఆరోగ్యం, ఫిట్‌నెస్ ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. క్రీడల నైపుణ్యాలను వెలికితీసి ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాశక్తిగా మార్చేందుకు చర్యలు చేపట్టారన్నారు.

# కాంగ్రెస్, టిడిపి నేతల ఉమ్మడి పగటి కలలు

## పశ్చిమ బెంగాల్‌లో జరిగిందే ఆంధ్రాలో రిపీట్ అవుతుంది: ఎంపీ విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం,డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి సాధారణ మెజార్టీ రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో పగటకలలు కనడానికి కాంగ్రెస్ పార్టీ నేతలకు తెలుగుదేశం నేతలు తోడయ్యారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి దుయ్యబట్టారు. తెలంగాణ ఏర్పాటు చేశాక ప్రస్తుత ఏపీలో తాను నామరూపాలు లేకుండా పోయినా ఫరవాలేదని, 2013-14 మధ్యకాలంలో కాంగ్రెస్ భావించిందన్నారు. ఈ జాతీయ పక్షం అంచానలకు అనుగుణంగానే గడచిన పది సంవత్సరాల్లో ఏపీలో జరిగిన రెండు జోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం 3శాతం ఓట్లు రాలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సమయంలో జరిగిన 2014 పార్లమెంట్ ఎన్నికల్లో ఏపీలోని మొత్తం 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో 2.8 శాతం ఓట్లు మాత్రమే దక్కాయని గుర్తు చేశారు. ఒక్క సీటు దక్కలేదన్నారు. తాను ఇచ్చానని చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో నూతన రాష్ట్రవతరణ తర్వాత కాంగ్రెస్ పదేళ్ల ప్రతిపక్ష స్థానానికే పరిమితమైందన్నారు. కిందట నెలలో జరిగిన తెలంగాణ ఎన్నికల్లో 39.40శాతం ఓట్లతో మొత్తం 119 సిట్లకు సాధారణ మెజార్టీకి అవ సరమైన 64 స్థానాలు కాంగ్రెస్ సంపాదించిం దన్నారు. తాము సాధించిన విజయంతో వచ్చే ఏడాది ఏప్రిల్- మే నెలల్లో పార్లమెంట్‌తోపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తమ పరిస్థితి కాస్త మెరుగవుతుందని, నాలుగున్నర సంవత్స రాలకు పైగా ప్రతిపక్ష పార్టీ హోదాలో కునారి ల్లుతున్న టీడీపీకి అది తోడ్పడుతుందని కాంగ్రెస్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రా ఓటర్లు కాంగ్రెస్‌ను కొద్దిగా కరుణించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించి టీడ ీపీకి ప్రయోజనం చేకూర్చవచ్చనే భ్రమల్లో బతు కుతున్నారన్నారు.2019నుంచి సీఎం జగన్మో హన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతగా ప్రజలకు దగ్గరైనదీ ఈ కాంగ్రెస్, టీడీపీపార్టీలకు తెలియనిది కాదన్నారు. అయినా ,తమ కేడర్‌ను చోటా మోటా నాయకుల ను ఎన్నికల్లో దింపి పనిచేయడానికి ఈ రెండు పార్టీల నాయకులు , వారికి అనుకూలంగా వండి వార్చే పత్రికలు, టీవీ ఛానళ్లు వ్యాఖ్యాతలు ఇలాంటి ప్రచారం చేస్తు న్నా రన్నారు. ఒక్కసారి పశ్చిమ బెంగాల్ 12 సంవత్సరాల కిందట రాజ కీయాలను పరిశీలిస్తే, వచ్చే ఏడాది ఏపీలో ఎన్నికల్లో ఏం జరిగేదీ అర్థమవుతుందన్నారు. 2011లో నాటి పాలక సీపీఎం నాయకత్వంలోని వామపక్ష ఫ్రంట్‌ను ఓడించిందని, ఆ తర్వాత వరుసగా 2016, 20121 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం మమతాబెనర్జీ నాయకత్వంలో తృణమూ ల్‌ప్రభుత్వం తిరుగులేని ఘన విజయా లు సాధించిందన్నారు. 1977లో తూర్పు తీర రాష్ట్రంలో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్‌పుట్టిన 23ఏళ్లకు అసెంబ్లీలో అసలు ఉనికనే కోల్పోయిందన్నారు. రేపు ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగేది కూడా ఇదేన్నారు. ఏపీలో కాం గ్రెస్ చీల్చే ఒకట్రెండుశాతం ఓట్ల ఆసరాతో తమకు మెజార్టీ వస్తుందనే పగటికలలు టీడీపీ నేతలు స్వస్తిపలికితే కనీసం పదిపరకా సీట్లైనా దక్కించు కునే వీలుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# అక్రమ అరెస్టులు కాదు..అంగన్‌వాడీల సమస్యలపై దృష్టి పెట్టండి

## పోస్ట్ పెట్టాడని ఎయిర్‌పోర్టులోనే ఎన్నారై యువకుడి అరెస్టు దుర్మార్గం: చంద్రబాబు నాయుడు



**అమరావతి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ సమస్యలను పరిష్కరించాలని 11 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీల నిరసనలను ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో జగన్ ప్రభుత్వ అహంకార ధోరణికి నిదర్శమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదలచేశారు. సేవకు ప్రతిరూపంగా ఉన్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయకపోగా, న్యాయం కోసం రోడ్డెక్కిన వారి నిరసనలను అణిచివేయటం దుర్మార్గమని అన్నారు. నాడు అంగన్‌వాడీల కష్టాన్ని సేవను తెలుగుదేశం ప్రభుత్వం గుర్తించిందన్నారు. 2014 నాటికి రూ.4,200 వేతనం పొందుతున్న అంగన్‌వాడీలకు రూ.6,300 నుంచి రూ.10,500 చేశామని తెలిపారు. ఎలాంటి ఆంక్షలులేకుండా సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. అయితే వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్‌వాడీల కష్టాలు మొదలయ్యాయని తెలిపారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారి జీతాలు పెంచలేదన్నారు. చెల్లింపులు జరపటం లేదని పేర్కొన్నారు. పైగా అర్థంలేని ఆంక్షలుపెట్టి వారి సంక్షేమ పథకాలకు కోతలు పెట్టారన్నారు. దీనిపై నిరసనగా వారు చేపట్టిన సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి పోలీసులు, వైకాపా నేతలు అనుసరిస్తున్న విధానం నివ్వెరపరిచిందన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్లతో 21 రోజులుగా సమ్మె చేస్తుంటే పిలిచి మాట్లాడే ప్రభుత్వం చేయకపోవటం నిరంకుశత్వమే అని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో పోస్టు పెట్టాడని, హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఎన్నారై యువకుడిని అరెస్టుచేయటంపై పెట్టే శ్రద్ధ అంగన్‌వాడీ సమస్యల పరిష్కారంపై ఈ ప్రభుత్వం ఎందుకు పెట్టలేకపోతుందని ప్రశ్నించారు. అనారోగ్యంతో ఉన్న తల్లికోసం స్వదేశానికి వస్తున్న ఎన్నారై యువకుడు యష్ బొద్దులూరి అరెస్టు కోసం పోలీసులను ప్రత్యేకంగా పక్క రాష్ట్రానికి పంపించి అరెస్టు చేశారన్నారు. కానీ ఇంటి పక్కన నిరసనలు చేస్తున్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కరించేందుకు కనీసం సమయం పెట్టలేదన్నారు.. వీటి ద్వారా జగన్ ప్రభుత్వ ప్రాధాన్యాలు ఏంటో ప్రజలకు స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం అక్రమ కేసులు, నోటీసులు, వేధింపుల కోసం వెచ్చిస్తున్న సమయాన్ని సమాజానికి సేవచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారంపై పెట్టాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## స్ప్రింగ్‌ఫెస్ట్‌కు సిద్ధమవుతున్న ఐఐటి ఖరగ్‌పూర్

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఖరగ్‌పూర్ ఐఐటిలో గత 64 సంవత్సరాలుగా ప్రతిఏటా నిర్వహించే స్ప్రింగ్‌ఫెస్ట్ వచ్చే ఏడాది జనవరి 26 నుండి మూడు రోజులపాటు జరుగనుంది. విద్యార్థులే నిర్వహించే ఈఫెస్ట్‌కు ఐఐటి క్యాంపస్‌లో ఇప్పటి నుండే ఏర్పాట్లు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉన్న ఈఫెస్ట్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల్లోని 800 ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుతారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకశక్తిని, కళానైపుణ్యాన్ని చాటిచెప్పేందుకు ఉపయోగపడే ఈవేదిక నుండి పలువురు విద్యార్థులు పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. డాన్స్, డ్రామా, సంగీతం తదితర కళాత్మక పోటీలతోపాటు ఇతరత్రా మొత్తం 138 అంశాల్లో విద్యార్థినీవిద్యార్థులకు పోటీలు నిర్వహించి రూ.35లక్షలకు పైగా నగదు బహుమతులు అందిస్తారు. ఈస్ప్రింగ్‌ఫెస్ట్‌లో స్టార్‌నైట్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనటం అతిశయోక్తి కాదు.

## కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీనే బలపరుస్తాం

### రాష్ట్ర కురుబ సంఘం నేతలు వెల్లడి



నూతనంగా ఎంపికైన ఆరుగురు ఎస్సైలను సన్మానించిన రాష్ట్ర కురువ సంఘం నేతలు

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో కురుబలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన రాజకీయ పార్టీలకే తమ కురుబల మద్దతు ఉంటుందని రాష్ట్ర కురువ సంఘం సమావేశంలో పలువురు నేతలు వెల్లడించారు. అనంతపురం పట్టణంలో శ్రీ భక్తి కనకదాస కళ్యాణమండపంలో శనివారం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కురువ సంఘం కార్యవర్గము ప్రమాణ స్వీకారోత్సవం పెద్దఎత్తున జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం రాష్ట్ర కమిటీ దాదాపు 123 మందితో ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటీవల నూతనంగాఎన్నికైన దాదాపు 6 మంది కురుబ ఆణిముత్యాలు ఎస్ఐలుగా సెలెక్ట్ అయిన వారిని రాష్ట్ర కురువ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో క్రింది తీర్మాణాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కురువలకు అన్ని రాజకీయ పార్టీలు కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో ఒక్కొక్క ఎంపి స్థానము కేటాయించాలని, ప్రతి జిల్లాలోనూ ముగ్గురు ఎమ్మెల్యే స్థానాలను ప్రతి రాజకీయ పార్టీ కురవలకు కేటాయించాలని సమావేశం అభిప్రాయబడింది. అలాగే అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులను కలసి కురుబలకు రాజకీయంగా అవకాశం కల్పించాలని కోరాలని, తిరుపతిలో శ్రీ భక్త కనకదాస పీఠానికి స్థలం కేటాయించాలని, కురుబ కార్పోరేషన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది, అన్ని జిల్లాలో కురుబ మహా గర్జనలు జరిపించాలని, పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ సంఘం ఎన్నికల కమిటీ చైర్మన్ నేములవరం ఈశ్వరయ్య అందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకఆర్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీస్, రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, రాష్ట్ర కురుబ సంఘం మహిళా అధ్యక్షురాలు బుల్లె శివ బాల, రాష్ట్ర కురువ యువజన సంఘం అధ్యక్షులు బుల్లె లింగప్రసాద్, రాష్ట్ర కురువ సంఘం గౌరవ అధ్యక్షులు వీకోట నాగభూషణం, వర్కింగ్‌ప్రెసిడెంట్లు కర్నూలు అడ్వకేట్ మురళీ, మదనపల్లిరెడ్డి ప్రసాద్, రాష్ట్ర అసోషియేషన్ ప్రెసిడెంట్ మేకలపల్లి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి హరినాథ్ సత్యసాయి జిల్లా కురువ సంఘం అధ్యక్షులు మల్లికార్జున, అన్నమయ్య జిల్లా కురువ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ రు.30కోట్ల డిపాజిట్ల సేకరణ

### సంస్థ చైర్మన్ అమ్మా ప్రసాద్



**విజయవాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అనుబంధ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మన కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ రు.30కోట్ల డిపాజిట్లను సభ్యులనుండి సేకరించినట్లు సంస్థ చైర్మన్ అమ్మా ప్రసాద్ తెలిపారు. బ్రాహ్మణుల అవసరాలు తీర్చడంలో తమ సొసైటీ ముందంజలో వుందన్నారు. 75,005 మంది సభ్యులతో, 16 శాఖలతో కొనసాగుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రాథమిక పరపతి సంఘంగా తమ సొసైటీ గుర్తింపు పొందిందన్నారు. 893 బ్రాహ్మణ మహిళా గ్రూపులకు అరుంధతి ద్వారా 7.79 కోట్ల రుణాలు, వశిష్ట ద్వారా 389 గ్రూపుల పురుషులకు రు3.52కోట్లు, ఈ రుణాలు రు.45వేలు మొదటిసారి ఇస్తామని, సరిగా చెల్లిస్తే రు.75వేలు, 3వ మారు రు.లక్ష, నాల్గవసారి రు.1,50,000, 5వ సారి రు.2,50,000 లు మంజూరు చేస్తామన్నారు. పురోహితులకు పురోహిత మిత్ర ద్వారా 209 గ్రూపులకు రు.3.34 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. అర్చకమిత్ర ద్వారా రు.0.82 కోట్లు, సత్యదేవ సేవ మిత్ర ద్వారా అన్నవరం వ్రత పురోహితులకు రు.1.08 కోట్లు రుణాలిచ్చామన్నారు. బ్రాహ్మ ణులను పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి రు.264 మందికి రు.5.23కోట్లు బిజినెస్ లోన్లు ఇచ్చామన్నారు. ఇవే కాక విద్యాభారతి, గృహరు ణాలు, స్థలరుణాలు అందించామని, ఇప్పటివరకు 96శాతం రికవరి సాధించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాల మేరకు రాష్ట్రం లోని బ్రాహ్మణులందరి సంక్షేమమే ధ్యేయంగా తమసంస్థ పనిచేస్తుందన్నారు.

## సిఎం సారూ.. కడప స్టీల్ ప్లాంట్ ఇంకా నిర్మించలేదా?: లోకేష్ ట్వీట్

**అమరావతి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి మాటలకు క్లోజ్‌గా అబ్జర్వ్ చేస్తే మనకు జబదస్త్ బిల్డప్ బాబాయి గుర్తుకొస్తారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు లోకేష్ శనివారం సాయంత్రం ట్వీట్ చేశారు.. జగన్‌రెడినడ మాటలు మాత్రమే కోటలు దాటుతాయని, పనులు గడప దాటవని తెలిపారు. సొంత ఇలాకా కడప జిల్లాలో మూడేళ్లలోస్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తిచేస్తామని చెప్పి తొలిసారి శిలాఫలకం వేసి నేటికి నాలుగేళ్లయిందన్నారు.. రూ.15వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి 25 వేల మదికి ఉద్యోగాలిస్తామంటూ నాడు కోతలు కోశారని, ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్లాంట్ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, కనీసం తుప్పలు తొలగించేందుకు సైతం నిధులు కేటాయించక పోవటంతో తొలుత ఒప్పందం చేసుకున్న లిబర్టీ స్టీల్ ప్లాంట్ పరారైపోయిందన్నారు.. దీంతో జెస్ డబ్ల్యు అనే మరో కంపెనీని బతిమాలుకుని ఏడాది క్రితం మరోమారు శంకుస్థాపన చేశారన్నారు.. మరో మూడునెలల్లో పదవీకాలం పూర్తికావస్తున్నా.. కడప స్టీల్‌ప్లాంట్ పనులు అంగుళం కూడ ముందుకు సాగలేదనానరు. పులివెందులలో రోడ్ల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవటంతో కంకర పరిచి తారు వేయకుండా కాంట్రాక్టర్ పరారయ్యారన్నారు. ఇలాంటి దివాళాకోరు సిఎంను నమ్మి వేలకోట్లు పెట్టుబడి పెట్టటానికి ఎవరైనా ముందుకు వస్తారా? .అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

# అఖండ భగవద్గీత పారాయణంతో మార్మోగిన సప్తగిరులు



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ధర్మక్షేత్రం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై వైకుంఠ ఏకాదశిన శనివారం ఉదయం చేపట్టిన అఖండ భగవద్గీత పారాయణం ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. భగవద్గీతలోని 700 శ్లోకాలు వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. భగవద్గీత విన్న, పారాయణం చేయడం వల్ల బాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు పురాణాల ద్వారా నిరూపితమైందన్నారు.



ప్రమాదానికి కారణమైన ఓల్వో బస్సు, రోడ్డుపై చెల్లా చెదురుగా పడి ఉన్న బియ్యం బస్తాలు, రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలంటూ రాస్తారోకో చేస్తున్న దృశ్యం

# చీకట్లోనే తెల్లారిన అన్నదాతల బతుకులు

### కల్లూరు సమీపాన జాతీయ రహదారిపై ట్రాక్టర్‌ను ఢీ కొన్న బస్సు

### ఘటనా స్థలంలోనే నలుగురు రైతుల మృతి

### చెల్లా చెదురుగా బియ్యం, మృతదేహాలు

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు సమీపాన 44వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పామిడి మండలం మాముడూరు గ్రామానికి చెందిన నలుగురు రైతులు ఘటనా స్థలంలోనే మృతి చెందటం విషాదకరం.. మరో అరగంటలో గ్రామానికి చేరుకోబోతున్న రైతులు అనుకోకుండా జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరం. ఏడాది పాటు పొలంలో కష్టపడి ఒడ్లను పండించారు. వాటిని మిషన్‌కి తీసుకెళ్లి బియ్యం ఆడించి ఇంటికి తీసుకురాక ముందే ఆ బియ్యం మూటలతోపాటు కిందపడి ప్రమాదంలో రైతులు కింద పడిపోవడం, కింద పడిపోయిన రైతులపై మరో వాహనం ఎక్కి పోవడంతో అక్కడికక్కడే చనిపోవటం బాధాకరం. జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సులు ఎంత వేగంగా వెళుతున్నాయి. అనేదానికి ఇదే ఉదాహరణ. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పామిడి మండలం మాముడూరు గ్రామానికి చెందిన కుమ్మర నాగార్జున (36), శ్రీనివాసులు(40), శ్రీరాములు (35), చిన్న తిప్పయ్య (50), హరి తమ సొంత పొలాల్లో పండిన వరి ధాన్యాన్ని సమీపంలోని కల్లూరులో ఉన్న రైస్ మిల్లుకు శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు. ఆ రాత్రికి వరి ధాన్యాన్ని మిల్లులో ఆడించుకుని బియ్యం బస్తాలు ట్రాక్టర్‌లో వేసుకొని శనివారం తెల్లవారుజామున స్వగ్రామానికి బయల్దేరారు. కల్లూరు గ్రామాన్ని దాటుకొని పామిడి పెన్నా నది బ్రిడ్జి సమీపానికి వెళ్లిన సమయంలో వెనుక వైపు నుంచి బెంగుళూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఓల్వా బస్సు ఢీ కొట్టింది. బస్సు అతివేగంగా ఢీ కొట్టడంతో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్నటువంటి బియ్యం బస్తాలతోపాటు రైతులంతా రోడ్డు మీదకి విసిరేసినట్టు పడ్డారు. అదే సమయంలోనే బస్సు వారి మీద నుంచి వెళ్లిపోవడంతో ఆ రైతులంతా అక్కడికక్కడే బస్సు చక్రాల కింద పడి మృతి చెందారు. వారిలో హరి అనే యువకుడు మాత్రం కాస్త దూఐరంలో పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు.

**అంతా చిన్న సన్నకారు రైతులే:** మామూడూరు గ్రామానికి చెందిన ఆ రైతులంతా చిన్న సన్నకారు రైతులే తమకున్న ఎకరా రెండెకరాల పొలంలో పండిన వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చుకుని స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో ఇలా మృతి ఒడికి చేరడంతో ఆ ప్రాంతంలో బాధిత కుటుంబాల వేదన వర్ణనాతీతంగా మారింది. తమ ఇంటి పెద్దలమరణ వార్త విన్నకుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలపై పడి బోరున విలపించారు. ఇక మాకు దిక్కెవరుదేవుడా..?అంటూకన్నీటి పర్యంతమయ్యారు.

**పరిహారం కోసం రాస్తారోకో..** ఒక్కసారిగా నలుగురు రైతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మాముడూరు గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు పామిడి మండల వివిధ గ్రామాలకు చెందిన రైతులు సంఘటనా స్థళంలో జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మృతుల కుటుంబాలకు వెంటనే సంబంధిత బస్సు ఓనర్‌తో పరిహారం ఇప్పించాలని లేదంటే ప్రభుత్వమే కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతవరకు మృతదేహాలు కదిలించకూడదు అంటూ భీష్మించుకు కూర్చున్నారు. రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో దాదాపు 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం చేత పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని రాస్తారోకో విరమించాలంటూ శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అస్సార్ బాషా, పామిడి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, గార్లదిన్నె ఎస్సై సాగర్ బాధితులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రైతులు బాధిత కుటుంబ సభ్యులు ససేమీరా అంటూ రాస్తారోకో కొనసాగించడంతో గార్లదిన్నె తహశీల్దారు ఉషా రాణి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు నచ్చ చెబుతూ వైఎస్ఆర్ భీమాపథకం ద్వారా ఒక్కొ కుటుంబానికి ఐదులక్షల పరిహారం అందజేస్తామని అలాగే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించి తగిన పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోని విరమించారు.

# ప్రశాంతంగా మొదలైన వైకుంఠద్వార దర్శనం

### 45నిమిషాలు ముందే మొదలైన సర్వదర్శనం

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైకుంఠ ద్వార దర్శనాలు మొదలయ్యాయి. శనివారం వేకువజామున 2గంటలకు మొదలైన ప్రోటోకాల్ ప్రముఖుల దర్శనాలు ఏకధాటిగా ఉదయం 5.15గంటల వరకు సాగాయి. ఆ తరువాత ముందుగా నిర్ధేశించిన సమయం కంటే 45నిమిషాలు ముందుగానే సామాన్యభక్తుల టైమ్‌స్లాట్ సర్వదర్శనం, ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులను శనివారం సాయంత్రానికి తిరుమల కొండ సామాన్యభక్తులతో నిండిపోయింది. వైకుంఠద్వాదశి పర్వదినం ఆదివారం కావడంతో టిక్కెట్, టోకెన్లు అందుకున్న భక్తులు పెద్దసంఖ్యలో ఆలయం ముందు చేరుకున్నారు. ఏడుకొండలు గోవిందనామాలతో మారుమోగుతున్నాయి.

-**భక్తులకు సంతృప్తికరంగా వైకుంఠద్వార దర్శనం:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తులకు సంతృప్తికరంగా వైకుంఠ ద్వార దర్శనం టిటిడి అధికారులు చేయిస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా



ఆలయంలోనికి అనుమతించారు. సర్వదర్శనం ప్రారంభించడంతో సామాన్యభక్తులు ఏడుకొండల స్వామితోబాటు వైకుంఠద్వార దర్శనం ప్రశాంతంగా చేసుకుంటున్నారు. శనివారం సాయంత్రం వరకు 45వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం కల్పించారు. తిరుమలలో సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు నిరంతరాయంగా టీ,పాలు, అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ వైకుంఠ ద్వార టోకెన్లు శనివారం సాయంత్రం డిసెంబర్ 30వతేదీకి సంబంధించి కేటాయిస్తున్నారు. చక్కటి ఏర్పాట్లు చేశారు. స్లాట్ల వారీగా ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనం అనుమతినిస్తున్నారు. రోజుకు 70వేలమంది భక్తులకు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేసి టోకెన్లు జారీచేశారు. పదిరోజులకు 8లక్షలమంది భక్తులు వైకుంఠద్వారంలో వేంకటేశ్వరుని దర్శించుకునేలా ఏర్పాట్లు జరిగాయి.

**నేడు చక్రస్నానం:** వైకుంఠ ద్వాదశి పర్వదినాన ఆదివారం ఉదయం స్వామివారి పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం జరిపిస్తారు. ఆగమోక్తంగా అర్చకులు పవిత్ర కార్యక్రమం నిర్వహించిన అనంతరం సామాన్యభక్తులు పుణ్యస్నానాలాచరిస్తారు.

# సజీవంగా నాటకరంగం

>>హిస్తున్నారని తెలిపారు. నంది నాటకోత్సవాలను కళలకు ప్రాముఖ్యత ఉన్న గుంటూరులో నిర్వహించటంతోపాటు వేదికకు స్వాతంత్ర్య సమరయోధుడు, కళాకారుడు బలిజేపల్లి లక్ష్మీకాంతం కళాప్రాంగణంగా నామకరణం చేయటం తోపాటు, నగరంలో సంఘ సంస్కర్త పేరుతో స్వాగత ద్వారాలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. నాటకోత్సవాల్లో సమాజాన్ని ప్రేరణ, ఉత్తేజింపగల, జీవన ప్రమాణాలు అందించే నాటకాలను ప్రదర్శనలో తీసుకురావటం జరిగిందన్నారు. దేశానికి ఆదర్శంగా నంది నాటకోత్సవాల నిర్వహణ జరగుతోందని తెలిపారు. సత్యహరిశ్చంద్ర నాటకంతో మహాత్మా గాంధీజీ ప్రేరణ పొందినట్టే, అసత్యం ద్వారా వచ్చే అధికారం వద్దు అని సిఎం జగన్ రైతును మోసం చేయనని, రైతురుణ మాఫీపై 2014 ఎన్నికల హామీ ఇవ్వలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అంటే సత్యం అని, కరోనాతో ఎంత విపత్తు వచ్చినా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలకు రాష్ట్రంలో డిబిటి ద్వారా రూ.2,60,000 కోట్లు సమాజానికి వెన్నుముకగా ఉన్న బిసిలకు రూ.1,80,000 కోట్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు.. బిసి బంధువైన సిఎం జగన్ దేశంలో ఎవరూ చేయని విధంగా ధైర్యంగా జనవరి నుంచి కులగణన చేయటం జరగుతుందన్నారు. సినీరంగంతో పాటు సామాజిక మాధ్యమాలు ఎన్ని వచ్చినా ప్రాచీన కాలం నుంచి వచ్చిన నాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఉందని, కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**అర్హత ఉన్నవారికే నంది అవార్డులు: పోసాని**

రాష్ట్ర చలన చిత్ర టివి మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ, అర్హత ఉన్న వారికే నంది అవార్డులు ప్రదానోత్సవం చేయాలని సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ప్రపంచంలోనే ఎపుడు లేనివిధంగా కళారంగంలో నిష్ణాతులైన 27 మందిని న్యాయనిర్ణేతలుగా నియమించటం జరిగిందన్నారు. వచ్చే ఏడాది నుంచి వీధి నాటకాలు నంది బహుమతుల ప్రదానానికి పోటీలు నిర్వహించటం జరగుతుందన్నారు. రూ.2లక్షల పారితోషికంబహుమతులుకూడ అందిస్తామన్నారు.

**కళారంగానికి తల్లిలాంటిదైన నాటకరంగానికి సిఎం జగన్ ప్రోత్సాహం : విజయ్‌కుమార్‌రెడ్డి**

ఎపి ఫిల్మ్ టివి, థియేటర్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఎక్స్‌అఫీషియో సెక్రటరీ, సమాచార పౌరసంబంధాల శాఖ టి.విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, కళారంగానికి తల్లిలాంటి నాటకరంగాన్ని ప్రోత్సహించాలని, కళారంగంపై ఆధారపడిఉన్న పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నంది నాటకోత్సవాలను నిర్వహించి కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. నంది నాటకోత్సవాలకు వచ్చిన 115 ఎంట్రీలను ప్రాథమికంగా సెప్టెంబర్‌లో వారి ప్రదేశాలకు వెళ్లి న్యాయనిర్ణేతలు పరిశీలించి 38 నాటికలను తుది ప్రదర్శనలకు ఎంపికచేయటం జరిగిందన్నారు.. కళలకు కాణాచి అయిన గుంటూరులో తుది ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆదేశించటంతో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాటకోత్సవాలను 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐదు విభాగాల్లో జరిగే ప్రదర్శనల్లో వివిధ కేటగిరీల కింద మొత్తం 70కి పైగా బహుమతులు అందించే అతిపెద్ద భగీరథ ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నాటకోత్సవాల నిర్వహణకు ఎఫ్‌డిసితో పాటు జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి, జిల్లా అధికారలు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.. కళాకారులకు, న్యాయ నిర్ణేతలకు, రవాణా, వసతి, భోజనం తదతర అన్ని అంశాలను సక్రమంగా అందించేలా ఎఫ్‌డిసి చైర్మన్ పోసాని వారం రోజుల నుంచి స్వయంగా పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్, వైఎస్సార్ రంగస్థల పురస్కారాలకు 27మంది న్యాయనిర్ణేతలు సుదీర్ఘంగా చర్చించి ఎంపిక చేయటం జరిగిందన్నారు. కళాకారులకు అవార్డులకు మించి ప్రేక్షకుల కరతాళ ధ్వనులంటే మక్కువని, నాటకోత్సవాలను ప్రతిఒక్కరూ వీక్షించి కళాకారులను ప్రోత్సహించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జెసి జి.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్రకుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, ఆర్డీఒ శ్రీకర్, ఎఫ్‌డిసి మేనేజర్ శేషసాయి, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ ఆర్జేడీ కిరణ్, రిటైర్డ్ ఆర్జేడీ జాన్సన్ తదితరులున్నారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** దుర్గమ్మను శనివారం కేంద్ర డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం



కేంద్ర డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మకు శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ పి సంపత్‌కుమార్, పశ్చిమ ఏసిపి డా హనుమంతరావు పాల్గొన్నారు.

**దుర్గమ్మకు రు.5లక్షల హారం విరాళం:** దుర్గమ్మకు రు.5లక్షల విలువైన 70 గ్రాముల బంగారు లక్ష్మీహారాన్ని శనివారం కర్నాటకు చెందిన మంజునాథ్ ఆయన కుటుంబ సభ్యులు కలిసి అందజేశారు. అలాగే నిత్యాన్నదానపథకానికి రు.5లక్షల విరాళాన్ని విజయవాడకు చెందిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రై లిమిటెడ్‌కు చెందిన అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం అందజేశారు. దాతలకు పలికారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మను శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బి ముత్యాలనాయుడు, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసరావులు దుర్గమ్మ ను దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం,శేషవస్త్రం,మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**అలరించిన ధర్మపథం:** దుర్గమ్మఆలయంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా ప్రముఖ పండితులు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చేశారు. ఇక పలువురు కళాకారులు నృత్యరూపకాలను ప్రదర్శించి భక్తులను భక్తితన్మయత్వంలో ఓలలాడించారు.

# సాహసోపేత నిర్ణయాల ధీశాలి మాజీ ప్రధాని పివి

### టిఎస్ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పివి వర్ధంతి



శనివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మాజీప్రధాని పివి వర్ధంతిని కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో గొప్ప సాహస నిర్ణయాలు తీసుకున్నారని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం న్యూఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాని పివి 19వ వర్ధంతిని నిర్వహిం చారు. తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పివి నరసింహ రావు దేశ ప్రధానిగా, దేశ ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టారన్నారు. అలాంటి గొప్ప నాయకుడు పివి తెలంగాణలో పుట్టడం గర్వంగా ఉందన్నారు. చిన్ననాటి నుంచే పివికి దేశం అంటే చాలాప్రేమ అన్నారు. పివి నర్సింహా రావు ఉమ్మడి ఎపికి సిఎంగా ఉన్న ప్పుడు ఎన్నో సాహసోపేతమైన నిర్ణ యాలు తీసుకున్నా రన్నారు. పివి పాలనా దక్షత ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా నిలిచిందన్నారు. ఆయన పాలనా అనుభవం అందరికి స్ఫూర్తిదాయమన్నారు. దేశం ఆర్థికంగా, రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా పివి కీలక భూమిక పోషించారన్నారు. అదేవిధంగా పివి పాలనా దక్షత అనితర సాధ్యం అన్నారు. పివి ఆలోచనలను, మార్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు భవిష్యత్తు తరాలు నడుం బిగించడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు.

**గాంధీభవన్‌లో నివాళులు అర్పించిన టిపిసిసి మహేష్‌కుమార్‌గౌడ్**

భూసంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు చేపట్టి వాటిని పకడ్బందీగా అమలు చేసిన మేధావి పివి నర్సింహారావు అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని పివి నర్సింహారావు 19వ వర్ధంతి సందర్భం గా గాంధీభవన్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పివి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచ మేధావి ఆర్థిక నిపుణులు, బహుభాషా కోవిదులు పివి అని, అందులో మన తెలంగాణ వారు కావడం గమనార్హం అన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అనిల్‌యాదవ్, ఆదిలాబాద్ కంది శ్రీనివాస్‌రెడ్డి, అల్లం భాస్కర్‌లు పాల్గొన్నారు.

### బదలీలు, పదోన్నతులతో నిమిత్తం లేకుండా

# మెగా డీఎస్సీ ప్రకటించాలి

### డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధం లేకుండా వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గత ప్రభుత్వంలో విడుదల చేసిన 5089 టీచర్ పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్ ద్వారా మెగా డీఎస్సీ ప్రకటించి ఖాళీగా ఉన్న 15వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీచర్లకు టెట్, బదలీలు, ప్రమోషన్స్, కోర్టు కేసులు, లోక్‌సభ ఎన్నికల కోడ్, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అంటూ ఈ ప్రక్రియ చాలా కాలయాపన అయ్యే అవకాశం ఉందని.. కావున వీటికి సంబంధం లేకుండా రాబోయే 6 నెలల వరకు పదవి విరమణ అయ్యే ఖాళీలు కూడా అనుబంధ నోటిఫికేషన్‌లో జత చేయాలని ప్రమోషన్ ద్వారా ఎలాగూ మరో 9 వేల టీచర్ పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉందన్నారు. కాబట్టి డీఎస్సీ నియామకాలు పూర్తయ్యేలోపు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆ ఖాళీలు కూడా ఇప్పుడే జత చేస్తే మెగా డీఎస్సీ ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కావున అసెంబ్లీలో గవర్నర్, సీఎం చెప్పినట్టుగా మెగా డీఎస్సీకి నోటిషికేషన్‌ను జారీ చేయాలని రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని.. మెగా డీఎస్సీ అనుబంధ ప్రకటన ఇచ్చి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి మరొక అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో వెంటిలేటర్ల పనితీరును పరిశీలించండి

### పిఎస్‌ఎ ప్లాంట్స్ త్వరితగతిన పునరుద్ధరించాలి

### అధికారులకు టిఎస్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం



శనివారం సచివాలయంలో కొవిడ్ పరిస్థితిపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొవిడ్ నియంత్రణపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. వివిధ ఆసుపత్రుల్లో ఉన్న వెంటిలేటర్ల పనితీరును పరిశీలిం చాలని, కరోనా బాధితుల చికిత్సకు అవసరమయ్యే ఆక్సిజన్ కన్సన్ట్రేటర్స్‌లను తక్షణమే ఉపయోగంలోకి తేవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాడుకలో లేని వివిధ ఆసుపత్రుల్లో ఉన్న పీఎస్ఏ ప్లాంట్స్ త్వరితగతిన పునరుద్దరించాలని అధికా రులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని కొవిడ్ పరిస్థితిపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్‌చోంగ్తు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కర్నన్‌తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ ఆసుపత్రుల్లో ఉన్న కరోనా వార్డుల్లో అవసరమైన యంత్రాలను, డ్రగ్స్‌ను, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్‌లను సమకూర్చుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఆర్‌టీపీసీఆర్ ల్యాబ్స్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో 34, ప్రైవేటు ఆసుపత్రుల్లో 84 అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు 16500 మందికి ఆర్‌టీపీసీఆర్ ద్వారా టెస్ట్ శాంపిల్స్ సేకరించే సామర్థ్యం కలిగి ఉన్నట్టు మంత్రి తెలిపారు. గత రెండు వారాలుగా వివిధ హాస్పిటల్స్ ద్వారా ఏర్పాటు చేసిన వార్డుల్లో 6344 శాంపిల్స్‌ను కలెక్ట్ చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. డిసెంబర్ నెలా ముగిసేనాటికి 4000 మందికి టెస్టులు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొవిడ్-19పై ప్రతిరోజు మీడియాకు బులెటిన్ విడుదల చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

## ఆర్టీసి సిబ్బందికి సహకరించండి

### మహిళా ప్రయాణికులకు టిఎస్ ఎండి సజ్జనార్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలోని మహిళా ప్రయాణికులకు ఆర్‌టిసి ఎండి సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. మహిళా ప్రయా ణికులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కలిస్తున్న టిఎస్ఎస్ ఆర్‌టిసి కీలక విజ్ఞప్తి చేసింది. తక్కువ దూరం ప్రయాణించే మహిళలు పల్లె బస్సులు ఎక్కాలని కోరారు. తక్కువ దూరం ప్రయాణించే వారు, ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎక్కుతు న్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని తెలిపింది. తద్వారా ఎక్కువ దూరం వెళ్లే ప్రయాణికులు, ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఎండి సజ్జనార్ వేదికగా వెల్లడించారు.

# ర్యాగింగ్‌కు పాల్పడిన 83 మంది విద్యార్థుల సస్పెన్షన్

**ఎడ్యుకేషన్ కెయు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉమెన్స్ హాస్టల్‌లో ర్యాగింగ్ జరిగిందంటూ వార్తాపత్రికల్లో వార్తలు వచ్చాయి. విశ్వవిద్యాలయంలోని కామర్స్, జంతుశాస్త్రం విభాగాల్లోని సీనియర్ విద్యార్థినిలు మొదటగా కాలేజీలో పరిచయ కార్యక్రమం జరిగింది. హాస్టల్‌కు వచ్చిన తరువాత మళ్లీ జూనియర్ విద్యార్థినిలను పరిచయ కార్యక్రమం పేరుతో ర్యాగింగ్ చేయడానికి ప్రయత్నం చేసినట్లు కొంతమంది విద్యార్థినిలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వెంటనే యూనివర్శిటీ కాలేజీ ప్రిన్సిపాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్, అకాడమిక్ ఆడిట్ డీన్, హాస్టల్ డైరెక్టర్ అడిషనల్ హాస్టల్ డైరెక్టర్‌లతో కూడిన యాంటీ ర్యాగింగ్ మానిటరింగ్ కమిటీ ప్రాథమిక విచారణ జరిపి రిజిస్ట్రార్‌కు నివేదిక అందచేసింది. నివారణచర్యల్లో భాగంగా 83మంది విద్యార్థినిలను వారంరోజులపాటు మొదటి హెచ్చరికగా హాస్టల్‌నుంచి సస్పెండ్ చేశారు. భవిష్యత్‌లో ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు వెల్లడించారు.




## పునియాకు మద్దతుగా పహిల్వాన్ పద్మశ్రీ అప్పగింత

**న్యూఢిల్లీ:** లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ రెజ్లింగ్ సమాఖ్యకు అధ్యక్షుడిగా ఎన్నికవడంతోమరోసారి వివాదం రేగింది. ఇప్పటికే ఒలింపియన్ సాక్షిమాలిక్ రెజ్లింగ్‌వదిలేస్తున్నట్లు ప్రకటించింది. బజరంగ్‌పూనియా పద్మశ్రీని వెనక్కి ఇచ్చేసారు. ప్రముఖ పారా రెజ్లర్ వీరేందర్‌సింగ్ సైతం వీరికి మద్దతు పలికారు. తన పద్మశ్రీని వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ దేశ పుత్రిక నాసోదరికోసం నేను కూడా నా పద్మశ్రీని తిరిగి ఇచ్చేస్తాను. ప్రధానమంత్రి నరేంద్రమోడీజీ నా సోదరి సాక్షిమాలిక్‌నుచూసి నేను గర్వపడుతున్నాను. దేశంలోని ఇతర అగ్రశ్రేణి క్రీడాకారులు కూడా దీనిపై తమ నిర్ణయాన్ని ప్రకటించాలని కోరుతున్నానని చెప్పాడు. గూంగా పహల్వాన్‌గా గుర్తింపు పొందిన పారా రెజ్లర్ వీరేందర్‌కు 2021లో పద్మశ్రీ పురసానకరం లభించింది. అదే ఏడాది నవంబరులో అవార్డు అందుకున్న మర్నాడే పారా అథ్లెట్లకు న్యాయంచేయాలంటూ హరియాణా సిఎం ఇంటిముందు అవార్డులతో ఆందోళనకు దిగారు. అయితే ఈపరిణామాలపై తొలిసారి హర్యానాప్రభుత్వం స్పందించింది. ఉపముఖ్యమంత్రి దుశ్యంత్ చౌతాలా మాట్లాడుతూ ఉద్వేఘభరిత నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన క్రీడాకరులను కోరారు. మననిర్ణయాలు భావోద్వేగాలపై ఆధారపడకూడదని అన్నాడు. రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వచ్చాయి కానీ క్రీడాకారులు ఇలాంటి సంచలన ప్రకటనలుచేయడం సరికాదని చౌతాలా అన్నారు.

## ఆర్సీబీకి ఆడాలన్నది నాకల.. అది నెరవేరింది

### ఎల్ఎస్జీ కెప్టెన్ కెఎల్ రాహుల్



**లక్నో:** టీమిండియా స్టార్ బానయటర్, ఎల్ఎస్జీ కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఐపిఎల్ మొదలైననాటినుంచి తాను ఆర్సీబీ జట్టుకు ఆడాలని కలగన్నట్లు తెలిపాడు. అందుకు తగినట్లుగానే ఆర్సీబీ తనకు ఛాన్సలిచ్చిందని గుర్తుచేసుకున్నాడు. 2013లో ఆదర్సీబీ తరపున ఐపిఎల్‌లోకివచ్చిన కర్ణాటక బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఆమరుసటి ఏడాది టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టుసిరీస్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఓపెనర్‌గా, వికెట్‌కీపర్‌గా సేవలందిస్తూ వైస్ కెప్టెన్‌స్థాయికి ఎదిగాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా వన్డే జట్టుకెప్టెన్‌గాకొనసాగి సిరీస్ గెలిపించాడు. తదుపరి టెస్టుసిరీస్‌కోసం సిద్ధం అవుతున్నాడు. ఐపిఎల్‌లో చాలాకాలంపాటు పంజాబ్‌కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. ఒక్కసారికూడా టైటిల్‌గెలవలేకపోయాడు. క్యాష్‌రిచ్‌లీగ్‌లోకిఎంట్రీ ఇచ్చిన లక్నో సూపర్‌జెయింట్స్‌కు నాయకుడిగా వచ్చాడు. గత రెండుసీజన్లలో లక్నో ప్లే ఆఫ్స్ చేరింది కానీ ఫైనల్‌వరకూ రాలేదు. తాజాగా ఆతడు చేసిన వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. యువకుడిగా ఉన్న సమయంలో నా ట్యాలెంట్ రుజువుకోసం ఆర్సీబీ నాకు ఎన్నో ఛాన్సలిచినచందన్నాడు. ఐపిఎల్ మొదలైననాటినుంచే ఆర్సీబీకి ఆడాలన్న కోరిక ఉండేది. ఆర్సీబీ ఎప్పుడూ నా హృదయానికి దగ్గరగా ఉంటుందని అన్నాడు. ఆర్సీబీ కూడా ఐపిఎల్‌లో ఇంతవరకూ ఒక్కసారి కూడా విజేతగా రాలేదన్న సంగతి తెలియందికాదు. ఆర్సీబీకి 19 మ్యాచ్‌లు ఆడిన రాహుల్ 417 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు అర్ధసెంచరీలున్నాయి. ఐపిఎల్ 2016 సపీజన్‌లో 397 పరుగులతోరాణించిన రాహుల్ జట్టును ఫైనల్‌కు చేర్చడంలో తనవంతుపాత్రపోషించాడు. ఈ ఏడాది ఐపిఎల్ ఎడిషన్‌లో గాయం కారణంగా రాహుల్‌మధ్యలోనే లక్నోను వీడితే కృనాల్‌పాండ్యా కెప్టెన్‌గా కొనసాగాడు.

## భారీ వర్షాలతో పెరిగిన పప్పుల ధరలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలో అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలు, వరదలతో అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. కూరగాయల నుంచి పప్పు ధాన్యాల వర కు అన్ని రేట్లు పెరిగి పోయాయి. దీనికి తోడు ఇప్పటికే బియ్యం ధరలు ఆకాశానికి చేరడంతో ఆందో ళన కలిగిస్తోంది. వర్షాభావ పరిస్థితులు ఉత్పత్తిపై ప్రభా వం చూపితే సరఫరాలో కొరతఏర్పడుతుంది. దీంతో అన్ని రకాల రోజువారీ వినియోగ వస్తువుల ధరలు పెరగనున్నాయి. రవాణా ఖర్చుతో పాటు హోటల్ భోజనం కూడా పెరుగుతుంది. చివరికి ఇదంతా వినియోగ దారుడి జేబులపై భారాన్ని మోప నుంది. రిటైల్ మార్కెట్లో పప్పులు ఒక ధర అయితే, జియో మార్ట్, డీమార్ట్, రిలయన్స్ మార్ట్, విశాల్ మార్ట్‌లలో ఈ ధర మళ్లీ మారడాన్ని చూడవచ్చు. మసాలా దినుసుల రేట్లు కూడా భారీగానే పెరుగుతున్నాయి.

జీలకర్ర, పసుపు, మిర్చి, మిరియాలు, ఇతర మసాలా దినుసుల ధరలు పెరుగుతున్నాయి. సుగంధ ద్రవ్యాల ద్రవ్యోల్బణం జులై 20 నుంచి 22శాతంపైన ఉంది. ఇది డిసెంబర్, మార్చి మధ్య రిటైల్ ద్రవ్యోల్బణానికి మరో 0.6శాతం పాయింట్లను జోడించవచ్చని ఆర్థిక నిపుణులు చెప్పారు. ఎందుకంటే తదుపరి పంట వరకు ధరలు తగ్గే అవకాశం లేదు. అయితే అధిక ధరలు సాస్‌లు, ప్యాక్ చేసిన ఆహార ఉత్ప త్తులు, మసాలాలు, జామ్‌ల, మిఠాయిలు మొదలైన ఇతర ఆహార ఉత్పత్తుల ధరల పై ప్రభావం చూపుతాయి. వర్షాలు కురవకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన కొద్దిపాటి పంట లకు గిట్టుబాటు ధర లభించక రైతు లు అవస్థలు పడుతున్నారు. వ్యవ సాయోత్పత్తులు ఇప్పటికీ మార్కె ట్‌కు సక్రమంగా సరఫరా కాక పోవడంతో కూరగాయలు, కిరాణా ఉత్పత్తులు, ఎండుమిర్చి, ఇతర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలు బతకలేని వాతావరణం ఏర్పడింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా వెల్లుల్లి దిగుబడి తగ్గి ఇటీవల కేజీ రేటు రూ.300 మార్కుకు చేరిన విషయం విదితమే.

## ప్రభుత్వం చేసే వ్యయంపై నియంత్రణ అవసరం..



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రతి రాష్ట్రం తమ పరిధిలో ప్రజల శ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌కు కేటాయిస్తుంది. ముఖ్యంగా రాష్ట్ర బడ్జెట్‌లు సామాజిక, ఆర్థిక ప్రాధా న్యత లను ప్రతిబింబించే విధంగా తయారు చేస్తుంది. అయితే రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ వ్యయం వినియోగం, పెట్టుబడి, బదలీ చెల్లింపుల ఆధారంగా ఉండాలి అనిగ్రహించాలి. ఎందుకంటే ప్రభుత్వ బడ్జెట్ ఆర్థిక వనరుల కేటాయింపు, వినియోగం ఒక ప్రాంతం శ్రేయస్సు, అభివృద్ధి పథాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవస్థాపక, సామాజిక వృద్ధికి వాస్తవికంగా దోహదపడే రంగాల్లోకి ప్రజా నిధులు న్యాయబద్ధంగా మళ్లించబడుతున్నాయని నిర్ధారిం చడానికి రాష్ట్రస్థాయి వ్యయాలను పర్యవేక్షించడం అత్యవసరం. వృధా ఖర్చులు, ఆర్థిక దుర్వినియోగం, అవినీతిని నిరోధించడానికి, తద్వారా పౌరుల ప్రయో జనాలను కాపాడడానికి కఠినమైన ఆలోచనాత్మకతమైన నియంత్రణ అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ఖర్చులకు వారినే జవాబుదారీగా ఉంచడం వల్ల బడ్జెట్ కేటాయింపు లో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. అంతే కాకుండా బాధ్యతాయుతమైన పాలనను ప్రోత్సహిస్తుంది.

స్వల్పకాలిక రాజకీయ లాభాలను అందించగల కేటాయింపులు దీర్ఘకాలంలో రాష్ట్ర ఆర్థిక ప్రయోజనా లను ప్రమాదంలో పడేసే ప్రజాకర్షక చర్యలను నిరోధించడంలో ప్రభుత్వం వ్యూహాత్మక దృష్టి కీలక సాధనంగా మారుతుంది. వ్యయం రెండు గ్రూపులుగా విభజించబడింది. అభి వృద్ధి చెందినవి, అభివృద్ధి చెంద నివిగా డివైడ్ చేశారు. అభివృద్ధి వ్యయం ప్రధానంగా గ్రామీణ, పట్టణ అభివృద్ధి కోసం అంటే మౌలిక సదుపాయాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక సేవలపై దృష్టిపెడుతుంది. పంజాబ్, కేరళ మినహా చాలా పెద్ద రాష్ట్రాలలో అభివృద్ధి వ్యయం వాటా 50శాతానికి మించి ఉందని అధ్యయనం పేర్కొంది. అదే సమయంలో వ్యయం అతి తక్కువ స్థాయిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లు ఉన్నాయి. ఈ రాష్ట్రాలు 1990 నుంచి 2020 వరకు అభివృద్ధి వ్యయంలో క్షీణతను చవిచూశాయని అధ్యయనం వెల్లడించింది. రాష్ట్ర ఆర్థికవ్యవస్థల ఆర్థికకోణాన్ని, ముఖ్యంగా అభివృద్ధికి మూలధన వ్యయం, దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి, మెరుగైన ఉత్పాదకతలో కీలకమైన అంశాలని రవి కపూర్ తలసరి మొత్తం మూలధన వ్యయం చేసే అధ్యయన సమయంలో గమనించినట్లు పేర్కొన్నారు. 1990-91లో 475 ఉండగా, 2008- 09లో 1553కి పెరగ్గా, 2010-11లో 1332కి తగ్గింది. ఆపై 2020-21లో 1926కి పెరిగింది.

## మూడుఫార్మాట్లలో టెస్టులంటేనే ఇష్టం: కోహ్లీ

**ముంబయి:** క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో తనకు టెస్టులంటేనే అమితమైన ఇష్టమని, టీమిండియా తరపున వందకంటే ఎక్కువ టెస్టులు ఆడటం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని రన్‌మెషిన్ కింగ్ విరాట్‌కోహ్లీ వానయఖానయనించాడు. టెస్టుక్రికెటర్ కావాలన్న నాకల నెరవేడమే కాకుండా ఇక్కడివరకూ వచ్చినందుకు గర్వంగా ఉందని వెల్లడించాడు. సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్‌లో విరాట్‌కోహ్లీ సత్తా చాటాడు. దిగ్గజ బానయటర్ సచిన్ టెండూల్కర్ వనేనడ సెంచరీల రికార్డును బద్దలుకొట్టి సరికొతనత చరిత్ర సృష్టించిన ఈరన్‌మెషీన్ ఐసిసి ఈవెంట్‌లో టాప్‌రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఫైనల్‌లో టీమిండియా ఆసీస్‌చేతిలో ఓటమిని జీర్ణించుకోలేక కన్నీటిపర్యంతం అయ్యాడు. సఫారీగడ్డపై ఒక్కసారికూడా భారత్ జట్టు గెలవలేదు. ఈ అపవాదు చెరిపేసేందుకే మళ్లీ రోహిత్‌తో కలిసి కోహ్లీ సఫారీ గడ్డపై అడుగుపెడుతున్నాడు. కోహ్లీ ఇంటికి వెళ్లడంపై స్పష్టమైన కారణం ఎమిటో తెలియకపోయినా ఈ విషయంపై ఆతడు ముందే బిసిసిఐ అనుమతి తీసుకున్నట్లు తేలింది. ఈనెల 26 నుంచి జరిగే తొలిటెస్టు సమయానికి మళ్లీ దక్షిణాఫ్రికాకు వస్తాడని, మ్యాచ్‌కూడా ఆడతాడని బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. మరోవైపు ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌చేతివేలి గాయం కారణంగా టెస్టుసిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఆతడి స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు పిలుపునిచ్చారు సెలక్టర్లు.

## ఐపిఎల్ 2024కు పాండ్యా దూరం!




**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఏరికోరి గుజరాత్ టైటాన్స్ నుంచి తెచ్చుకుని కెప్టెన్సీ అప్పగించిన హార్థిక్ పాండ్యా ఐపిఎల్ 2024 సీజన్ ఆడటం కష్టమేనని తెలుస్తోంది. గాయంతో ఆతడు లీగ్‌మొత్తానికి దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. వన్డేప్రపంచకప్ తర్వాత ఐపిఎల్ 2024కు సంబంధించిన అంశాలుక్రికెట్‌ఫ్యాన్స్‌కు చర్చనీయాంశం అవుతున్నాయి వన్డే ప్రపంచకప్ 2023 సందర్భంగా గాయపడిన హార్థిక్ పాండ్యా తర్వాత ఆస్ట్రేఇయాతో సిరీస్‌కు దక్షిణాఫ్రికా పర్యటనలు దూరమైన అంశం తెలిసిందే.ఈస్టార్ ఆల్‌రౌండర్‌కనీసం ఆఫ్ఘన్‌తోపరన యటననాటికైనా అందుబాటులోకి వస్తా డని భావించారు. గాయం తీవ్రత ఎకునకవగా ఉన్న కారణంగా ఆఫ్ఘన్‌తో సిరీస్‌తోపాటు ఐపిఎల్ 2024 సీజన్‌లోనూ ఆఇడటం కష్టమేనని తెలుస్తోంది. ఐపిఎల్ ముగిసిన వెంటనే టి20 ప్రపంచకప్ ఉన్న నేపథ్యంలో పాండ్యా పరంగా రిస్క్ తీసుకునేందుకు బిసిసిఐ ఇష్టపడటంలేదు. ఒకవేళ టీమిండియా టి20 జట్టు కెప్టెన్సీకి రోహిత్ ఆసకినతచూపించక పోతే ఆబాధనయతలను హార్థిక్ పాండ్యాచేపట్టాల్సి ఉంటుంది. అందుకే బిసిసిఐ ఆచితూచి వ్యవహరిస్తోంది. హార్థిక్ ఐపిఎల్‌కనఉ దైరం అయితే ముంబయి కెప్టెన్‌గా మళ్లీ రోహిత్ శర్మనే నియమిస్తారన్నది ఖాయం అయింది. అయితే తిరిగి రోహిత్ కెప్టెన్సీ చేపట్టడం కష్టమేనని కూడాచెపుతు న్నారు. అదే జరిగితే జట్టులో సీనియర్ అజయిన జస్‌ప్రీత్‌బుమ్రా, సూర్యకుమార్‌లలో ఒకరికిముంబయి జట్టు కెప్టెన్సీ బాధ్యతలు వస్తాయి. అయితే బిసిసిఐనుంచి కానీ ముంబయి ఇండియన్స్‌నుంచి కానీ అధికారికప్రకటన మాత్రం రాలేదు.



## సిరీస్ సాధించినా మూడో వన్డేలో కివీస్‌కు షాక్

### 98 పరుగులకే ఆలౌట్ చేసిన బంగ్లాజట్టు.. 9 వికెట్ల తేడాతో బంగ్లా గెలుపు

**బెనోని:** న్యూజిలాండ్‌క్రికెట్ జట్టుకు బంగ్లాదేశ్ గట్టిషాకిచ్చింది. మూడో వన్డేలో అనూహ్యంగా విజేతగా నిలిచింది. పటిష్టమైన కివీస్‌జట్టును సొంతగడ్డపై 98 పరుగులకే ఆలౌట్‌చేసి సతానతచూపించింది. ఏకంగా తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొంది క్లీన్‌స్వీప్‌నుంచి తప్పించుకుంది. కాగామూడువన్డే,మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్ న్యూజిలాండ్ పరనయటనకువెళ్లింది. ఇరుజట్లమధ్య ఈనెల 17నుంచి వన్డేసిరీస్ ఆరంభం అయింది. తొలిమ్యాచ్‌కు వర్షం ఆటంకం జరిగితేడక్‌వర్త్ లూయిస్ పద్ధతిప్రకారం కివీస్ బంగ్లాను 44 పరుగులతో ఓడించింది. ఇక రెండో విన్డేలోకూడా ఏడు వికెట్లతేడాతో ఓడించి సిరీస్ కైవసంచేసుకుంది. మూడో వన్డేలో కూడా జోరు కొనసాగించినా న్యూజిలాండ్‌కు బంగ్లాజట్టు గట్టిషాక్ ఇచ్చింది. నేపియర్ వేదికగాజరిగిన మ్యాచ్‌లో బంగ్లాజట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఆరంభంనుంచే దూకుడు పెంచిన బంగ్లా బౌలర్లు న్యూజిలాండ్ బ్యాటర్లను తిప్పలు పెట్టారు. పేసర్లు షోరిపుల్ ఇస్లాతం మూడు, తాంజిం హసన్‌సకీబ్‌మూడు, సౌమ్యాసర్కార్ మూడు వికెట్లతో చెలరేగితే ముస్తాఫిజుర్ ఒక వికెట్‌తీసాడు. బంగ్లా ఫాస్ట్‌బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటింగ్ ఆర్డర్ కుదేలయింది. ఓపెనర్ విల్‌యంగ్ 26 పరుగులతో కివీస్ ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మరో ఓపెనర్ రచిన్ రవీంద్ర ఎనిమిదిపరుగులకే పరిమితం అయ్యాడు. కెప్టెన్ టామ్ లాథమ్ 21పరుగులచేసాడు. మిగిలినవారంతా విఫలం అయానయరు. దీనితో 31.4 ఓవర్లలో 98 పరుగు లుమాత్రమే చేసిన కివీస్ ఆలౌట్ అయింది. లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్‌కు ఆరంభంలోనే షాక్ తగిలిం ది. బౌలింగ్‌తో చెలరేగిన బ్యాటర్ సౌమ్యా సర్కార్ 167 బంతులతో నాలుగు పరుగులేచేసి రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు.మరో ఓపెనర్ అనముల్‌హక్ 37 పరుగులుచేసాడు. వన్‌డైన్ బ్యాటర్‌కెప్టెన్ నజ్ముల్ షాంటో అజేయఅర్థసెంచరీచేసాడు. మొత్తంగా 42 బంతుల్లో ఎనిమిది ఫోర్లసాయంతో 51పరుగులుచేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. కాగా బంగ్లాదేశ్‌కు న్యూజిలాండ్ గడ్డమీద ఇదే తొలివన్డే విజయం అవుతోంది. ఈ చారిత్రక విజయంతో బంగ్లా ఆటగాళ్ల సంబరాలు అంబరాన్ని తాకాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14